సాహితీ
గతి నారంటేయాలు పై బౌరెట్స్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
29-10-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 269, పేజీలు : 10+4 వెల : 8.00

## యుపిలో 50 దాటిన పోలీసులకు రిటైర్‌మెంట్

## ఒకే కుటుంబంలోని ఏడుగురు ఆత్మహత్య

5లో

# షెడ్యూలు మేరకే అసెంబ్లీ ఎన్నికలు



ఎన్నికల సంఘం ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా

## మార్చిలో నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం: ముఖేష్ కుమార్ మీనా

**విజయవాడ,అక్టోబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా స్పష్టం చేసారు. ప్రాథమిక అంచనాలను అనుసరించి మార్చిలో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉందన్నారు. ఎపి ఎన్నికల సంఘం ఇప్పటికే ఓటర్ల ముసాయిదా జాబితాను విడుదల చేసింది. ఇందుకు సంబంధించి తాజాగా మరి కొన్ని వివరాలు ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్న ఓటర్ల ముసాయిదా జాబితాను పరిశీలించాలన్నారు. ఓటర్ల జాబితా సవరణల విషయంలో ఎవరైనా అక్రమాలకు ప్రయత్నించినట్లు తమ దృష్టికి వస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. పర్చూరు నియోజకవర్గం పరిధిలో ఓటర్ల జాబితా తయారీలో పోలీసు సిబ్బంది జోక్యం చేసుకున్నట్లు ఆరోపణలు రావడంతో తగిన చర్యలకు ఆదేశించామన్నారు. ఎన్నికల సంఘానికి ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు అందినా స్పందిస్తామన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితాను అనుసరించి రాష్ట్రంలో మొత్తం 4,02,21,450 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో మహిళా ఓటర్లు 2,03,85,851

≫2

# పేద విద్యార్థికి ధనిక విద్య

## గత నాలుగేళ్లలో విద్యా రంగాన్ని పరుగులు పెట్టించాం

## డిజిటల్ విద్యావిధానంలో తెలుగుకు ప్రాధాన్యం

## అంతర్జాలం, యుట్యూబ్‌సహా అన్ని ఆధునిక విధానాల్లో బోధన: సిఎం జగన్



**విజయవాడ,అక్టోబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యారంగంలో ప్రభుత్వం తీసుకుని వస్తున్న ప్రతి మార్పు పేద విద్యార్థులకు అత్యంత ప్రయోజనకరంగా ఉంటుందని సిఎం జగన్ స్పష్టం చేసారు. పెట్టుబడిదారి యాజమాన్య పాఠశాలల్లోలేని సదుపాయాలు మన ప్రభుత్వ బడుల్లో ఉంటాయన్నారు. నాలుగు విద్యా సంవత్సరాల నుంచి ప్రభుత్వం తీసుకుని వచ్చిన వరుస మార్పులు ఒక సామాన్య విద్యార్థి ఓ ధనిక విద్యార్థితో దీటుగా నిలిచి ఏ విషయాన్నయిన వివరించే దిశకు తీసుకుని వచ్చాయన్నారు. పేద విద్యార్థులు చక్కటి ఉచ్చరణతో ఆంగ్లంతో పాటు తెలుగులో మాట్లాడటాన్ని స్వయంగా చూస్తున్నప్పుడు ఎంతో సంతృప్తికరంగా ఉందన్నారు.

ప్రభుత్వం సిఎం జగన్ సారధ్యంలో విద్యావ్యవస్థలో తీసుకుని వస్తున్న సంస్కరణల ప్రభావం పేద విద్యార్థులను ప్రభావితం చేసే దిశలో ముందుకు సాగుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో కచ్చితంగా పూర్వ ప్రాధమిక విద్యాస్థాయి నుంచి ఆంగ్లమాధ్యమాన్ని అమలు చేస్తున్నది ప్రభుత్వం. సమాంతరంగా తెలుగుకు ప్రాధాన్యతను ఇస్తూ బైలింగువల్ పాఠ్యంశాలు అందుబాటులో ఉంచి. ఒక పాఠం ఒక పేజీలో ఆంగ్లంలో ఉంటే, అదే పాఠం మరో పేజీలో తెలుగులో ఉండే విధంగా చర్యలు తీసుకుంది. దీని వలన విద్యార్థులకు పాఠ్యంశాల అధ్యయనం సులభతరంగా ఉంటుందని సిఎం జగన్ స్పష్టం చేస్తున్నారు. ప్రభుత్వం విద్యాసంస్కరణలో భాగంగా ప్రాథమిక విద్యాస్థాయి, ఆపై స్థాయి నుంచి ప్రభుత్వ పాఠశాలలను డిజిటలైజేషన్ చేస్తోంది. ఈ విధానంలో తెలుగులోను సులభగ్రాహ్యమైన బోధన పద్దతులు అనుసరిస్తారు. విద్యార్థులకు బోధించే భాషా పాఠాలు డిజిటల్ రూపం సంతరించుకున్నాయి. 3వ తరగతి నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులకు అనువుగా ఈ-పాఠాలను ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎస్సీ ఈఆర్టీ) రూపొందించింది. ఇప్పటికే సబ్జెక్టు పాఠ్యాంశాలను ఈకంటెంట్‌లో బోధిస్తుండగా ఇప్పుడు తెలుగు, ఇంగ్లీష్, హిందీ డిజిటల్ పాఠ్యాంశాలను సైతం సిద్దం చేసింది. ఆయా సబ్జెక్టుల్లో నిపుణులైన ప్రభుత్వ

≫2

# తప్పు లేకుండా 50 రోజులు శిక్షా?

- చంద్రబాబుపై జగన్ వ్యక్తిగత కక్ష సాధింపు
- అవినీతికి పాల్పడ్డారని ఒక్క రుజువైనా చూపారా?
- కంటి డాక్టర్‌పై ఒత్తిడితెచ్చి రిపోర్టు మార్పించారు..
- బాబాయిని చంపిన వారు బయట తిరుగుతుంటే, ఏ తప్పు చేయని చంద్రబాబును జైల్లో పెట్టారు..
- ములాఖత్ అనంతరం మీడియాతో లోకేష్



శనివారం రాజమండ్రిలో మీడియాతో మాట్లాడుతున్న నారా లోకేష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 28, ప్రభాతవార్త:** చంద్రబాబు నాయుడును జైలులో బంధించి 50రోజులైంది. ఏతప్పు చేయక పోయినా వ్యవస్థలను మేనేజ్ చేసి ఆయనను ప్రజల మధ్యకు రాకుండా చేశారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. రాజమండ్రి సెంట్రల్ జైలులో చంద్రబాబు నాయుడుతో ములాఖత్ అనంతరం యువనేత లోకేష్ విలేకరులతో మాట్లాడారు. గతంలో రాజకీయ కక్ష సాధింపు చూశాం, ఇప్పుడు వ్యక్తిగత కక్షసాధింపులు ఇప్పుడు చూస్తున్నాం. వ్యక్తిగత కక్షతో జగన్‌తో పాటు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు చంద్రబాబును చంపేస్తామని చెప్పడం ఎపి ప్రజలు చూస్తున్నారు. అనంతపురంలో ఎంపి స్టేట్మెంట్ చూశాం, జైలులోనే చనిపోతారని చెబుతున్నారు. కేసుకు ఎలాంటి సంబంధం లేని మా తల్లిని జైలుకు పంపుతామని మహిళా మంత్రి స్టేట్‌మెంట్ ఇచ్చారు. వారి స్టేట్‌మెంట్లను చూశాక చంద్రబాబు భద్రతపై మాకు సందేహాలు ఉన్నాయని లోకేష్ అన్నారు.

గత 50 రోజులుగా ఒక్క ఆధారమైన ప్రభుత్వం బయట పెట్టిందా ఇదంతా వ్యవస్థల మేనేజ్‌మెంట్‌గాక మరే మిటి ప్రభుత్వం చంద్రబాబును జైలులో ఉంచడా నికి పదేసి కోట్లు లాయర్లకు ఖర్చు పెడుతోంది. ముకుల్ రోహత్గీతో వారం వారం వాయిదాలు అడుగుతూ బెయిల్ రాకుండా జాప్యం చేస్తున్నారు. ప్రభుత్వంలో పిపిలు, ఎజిలుగా పనిచేసిన వారు జగన్ కేసులు వింటున్నారు, మాకు సందేహాలు ఉన్నాయి. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో గరిష్టంగా ఒకవ్యక్తి 38రోజులు రిమాండ్‌లో ఉన్నారు. ఏ ఆధారం లేకుండా చంద్రబాబు నాయుడును 50 రోజులుగా రిమాండ్‌లో ఉంచడం వ్యవస్థల మేనేజ్‌మెంట్ కాదా

≫2



## బిసిల కులగణనతోనే అసలైన సాధికారత

### పిసిసి చీఫ్ గిడుగు రుద్రరాజు

**విజయవాడ, అక్టోబరు 28, ప్రభాతవార్త :** కులగణనతో అన్ని వర్గాలకు లబ్ధి చేకూరుతుందని పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు స్పష్టం చేశారు. విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల వారికి కులగణనతోనే సాధికారత లభిస్తుందని, ఓబిసిలకు లభించే ప్రయోజనాలను ప్రజల్లో తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ మద్దతునిస్తూ ఆదివారం 29న గుంటూరులో ఓబిసిలతో భారీ సమావేశం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ఆలిండియా కాంగ్రెస్ కమిటీ, ఓబిసి డిపార్ట్‌మెంట్ చైర్మన్, మాజీ మంత్రి కెప్టెన్ అజయ్ సింగ్ యాదవ్‌తో పాటు సిడబ్ల్యుసి సభ్యులు, మాజీమంత్రి డా.ఎన్.రఘు

≫2

## గరీబీ హటావో ప్రభుత్వ లక్ష్యం

### ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీలకు సముచిత స్థానం: బస్సుయాత్ర సభలో మంత్రి జోగి రమేష్



సామాజిక సాధికారకత బస్సు యాత్ర సభలో మాట్లాడుతున్న గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్

**బాపట్ల,అక్టోబరు 28,ప్రభాతవార్త :** రాష్ట్రంలో సమాజిక న్యాయమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ పాలన సాగిస్తున్నారని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్‌అన్నారు. స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో శనివారం ఏర్పాటు చేసిన సామాజిక సాధికారత బస్సు యాత్రసభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గంలో సంగుపాలెం కోడూరు నుంచి బాపట్ల సెంటర్‌వరకు సుమారు 20 కిలో మీటర్ల మేర సామాజిక సాధికారత బస్సు యాత్ర విజయవంతంగా నడిచిందన్నారు. అభిమానంతో వచ్చిన ప్రజలందరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 75 సంవత్సరాల స్వాతంత్ర భారతదేశ చరిత్రలో ఏముఖ్యమంత్రి చేయని అనేక సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించిన ఘనత వైఎస్‌జగన్‌కే దక్కుతుందన్నారు. జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలుదేశానికే అదర్శంగా నిలుస్తున్నాయన్నారు. కాని రాష్ట్రంలో కొంతమందికి కడుపు మంటగా ఉందన్నారు. దేశ చరిత్రలో నాలుగున్నర సంవత్సర కాలంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు సామాజిక సాధికారత కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్

≫2

# రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ అపహాస్యం

## రిజిస్ట్రార్లు చేసే పనిని గ్రామ కార్యదర్శులకు అప్పగించటం సబబేనా?

## గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లకు చట్టబద్ధత ఉంటుందా?

## మీడియా సమావేశంలో టిడిపి ఎమ్మెల్సీ అశోక్‌బాబు ధ్వజం



**అమరావతి, అక్టోబరు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవస్థల్లో జగన్‌రెడ్డి జోక్యం పరాకాష్టకు చేరిందని, మైనింగ్, రిజిస్ట్రేషన్, ఎక్సైజ్‌శాఖల వంటి ఆదాయార్జన శాఖలను కూడా వైఎస్సార్సీ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని, 1.4.2022 నుంచి రిజిస్ట్రేషన్‌శాఖలో ఎందుకూ పనికిరాని మార్పులు చేసిన ప్రభుత్వం, క్రమక్రమంగా ఆశాఖను చివరకు పేరుగొప్ప ఊరు దిబ్బ అన్నతీరుగా మార్చిందని టిడిపి ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు అన్నారు. శనివారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్‌రెడ్డి ఎప్పుడైతే ప్రజారాజధాని అమరావతిపై తన రాజకీయ కుట్రల పడగ విప్పారో అప్పటి నుంచే రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ల ద్వారా వచ్చే ఆదాయానికి గండిపడిందన్నారు.

**పారదర్శకంగా, పకడ్బందీగా జరగాల్సిన రిజిస్ట్రేషన్లను ప్రభుత్వం అపహాస్యం చేసింది:**

వైఎస్సారీ ప్రభుత్వం 1.4.2022 నుంచి దేశంలో వ్యవహారాలను గ్రామ సచివాలయాలకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్రంలోని 4,200 పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేసే అధికారం కట్టబెట్టిందని, గతంలో రిజిస్ట్రార్ కార్యాలయాల్లో జరిగే రిజిస్ట్రేషన్లు అన్నీ ఎంతో పారదర్శకంగా పకడ్బందీగా జరిగేవని అన్నారు. కానీ జగన్ సర్కార్ తీసుకొచ్చిన కొత్త విదానంతో రిజిస్ట్రేషన్ల వ్యవహారమంతా చిల్లర వ్యాపారంగా మారిపోయిందన్నారు. రిజిస్ట్రేషన్ల తంతుని సచివాలయ వ్యవస్థకు అప్పగించిన ప్రభుత్వం అసలు గ్రామ పంచాయతీ కార్యలయంలో ఉండే సిబ్బంది, అక్కడ పరికరాలు, ఇతర పరిజ్ఞానం ఎంతవరకు రిజిస్ట్రేషన్ల ప్రక్రియను సమర్ధవంతగా నిర్వహిస్తుందని ఆలోచించిందా అని ప్రశ్నించారు. రిజిస్ట్రేషన్ అనంతరం డాక్యుమెంట్లుకూడా తమవద్దే ఉంచుకుంటామని, క్రయ, విక్రయదారులకు కేవలం జిరాక్స్ పత్రాలు మాత్రమే ఇస్తామని అధికారులు చెబుతున్నారని అన్నారు. ఒరిజినల్ డాక్యుమెంట్లు తమకు ఇవ్వకుండా, తూతూ మంత్రంగా జరిగే రిజిస్ట్రేషన్లకు ఎంతవరకు చట్టబద్ధత

≫2

# రాష్ట్ర ఆర్థికం ఆందోళనకరం



యనమల రామకృష్ణుడు

## 'కాగ్' 2021-22 నివేదిక ప్రకారం మూడేళ్లలోనే రూ.3.25 లక్షల కోట్లు అప్పు చేసిన వైఎస్సార్సీ ప్రభుత్వం!

## అప్పు, స్థూల ఉత్పత్తి నిష్పత్తి 40 నుంచి 45 శాతం వరకు ఉందని ఆశ్చర్యపోయా!

## ఆర్థికశాఖ మంత్రి 'బుగ్గన'కు 'యనమల' లేఖ



బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

**అమరావతి, అక్టోబరు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉందని రాష్ట్ర ప్రజలందరూ నమ్ముతున్నారని ఎపి లెజిస్లేటివ్ కౌన్సిల్ ప్రధాన ప్రతిపక్షనేత, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు రాష్ట్ర అర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికి లేఖ రాశారు.. కాగ్ సంస్థ 2021-22 ఆడిట్ నివేదికలో ఇచ్చిన గణాంకాలను చూసిన తర్వాత గత ఆగస్టు 23, 2023న తాను ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి రావత్‌కు ఒక లేఖరాసి కొంత సమాచారాన్ని కోరానని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లెజిస్టేటివ్ కౌన్సిల్ ప్రధాన ప్రతిపక్షనేతగా ఉన్న తనకు ఆర్థిక శాఖ కార్యదర్శి నుంచి ఏ విధమైన సమాచారం రాకపోవటం శోచనీయమని మీ దృష్టికి తెస్తున్నానని యనమల లేఖలోపేర్కొన్నారు.

కాగ్ 2021-22 నివేదిక ప్రకారం మీరు ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత మూడేళ్లలోనే రూ.3.25 లక్షల కోట్లు అప్పుచేశారని మరియు అప్పు, స్థూల ఉత్పత్తి నిష్పత్తి 40 నుంచి 45 శాతం వరకు ఉందని చూసి ఆశ్చర్యపోయానని పేర్కొన్నారు. ఐదు సంవత్సరాల పాలనలో టిడిపి ప్రభుత్వం రూ.1.39 లక్షల కోట్లు అప్పు చేస్తే ప్రతిపక్షంలో ఉన్న మీరు రాష్ట్ర పరిస్థితి గురించి అసెంబ్లీ సాక్షిగా ఆందోళన చెందారో నాకు ఇప్పటికి గుర్తుందని పేర్కొన్నారు.. అటువంటిది మూడు సంవత్సరాల్లో రెండున్నరరెట్లు అప్పు చేయటమే కాకుండా ఎంత అప్పు చేశారనేది కాగ్ కూడా తన నివేదికలో మార్చుకునే పరిస్థితి వచ్చిందంటే గణాంకాలను తప్పుగా చూపిస్తున్నారని ఆర్థమవుతోందన్నారు. 2021 - 22 ఆడిట్ తర్వాత

≫2

## ఇజ్రాయెల్ దాడిలో హమాస్ వైమానిక దళాధిపతి హతం

5లో

# కనువిందు చేసిన చంద్ర గ్రహణం

## దేవాలయాల మూసివేత

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** ఈ ఏడాది చివరి చంద్ర గ్రహణం శనివారం అర్ధరాత్రి కనువిందు చేసింది. భారత్ సహా ఆసియా దేశాల్లో పాక్షికంగా కనిపించిన ఈ చంద్ర గ్రహణం అర్ధరాత్రి 1.05 గంటలకు మొదలుకాగా ఔత్సాహికులు నల్ల కళ్లద్దాలతో వీక్షించారు. కాగా పాక్షిక చంద్ర గ్రహణం నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాలన్నీ శనివారం మధ్యాహ్నం నుంచే మూతపడ్డాయి. ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు తిరుపతి, శ్రీశైలం, యాదగిరి గుట్ట సహా అన్ని ముఖ్య దేవాలయాలు ఆగమన శా స్త్రం ప్రకారం శనివారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో పూజలునిర్వహించి తలుపులు మూసివేయగా తిరిగి ఆదివారం ఉదయం సంప్రోక్షణ తరువాత తెరు చుకోనున్నాయి.

కాగా ఈ చంద్ర గ్రహణం పశ్చిమ పసిఫిక్ మహాసముద్రం, అట్లాంటిక్ సముద్రం, ఆస్ట్రేలియా, యూరప్, ఆఫ్రికా, అమెరికా, ఆసియా దేశాల సహా భా రత్‌లోని తూర్పు, ఉత్తరాది రాష్ట్రాలలో సంపూర్ణంగా కనిపించగా భారత్‌లోని దక్షిణాది రాష్ట్రాలు, శ్రీలంకసహా మరికొన్ని దేశాల్లో పాక్షికంగా కనిపించింది. కాగా ఈ చంద్ర గ్రహణం కుమార పౌర్ణమి రోజున ఏర్పడుతున్నందున ప్రసిద్ద పుణ్యక్షేత్రం పూరి ఆలయంతోపాటు రాహువు, కేతువులు పూజలందుకునే చిత్తూరులోని శ్రీకాళహస్తి భక్తుల సందర్శనార్ధం తెరిచి వుంచారు. ఈ రెండుచోట్ల శనివారం రాత్రి నుంచి ప్రత్యేక పూజలు మొలయ్యాయి. భారత్‌లో కనువిందు చేసిన చంద్ర గ్రహణం ఔత్సాహికులతో పాటు శాస్త్రవేత్తలను అలరించింది. ఆకాశంలో శనివారం రాత్రి మరో ఖగోళ అద్భుతం ఆవిష్కృతమయ్యింది. ఈ ఏడాది చివరి చంద్ర గ్రహణం ఔత్సాహికులతో పాటు శాస్త్రవేత్తలను గంటన్నర పాటు కనువిందు చేసింది.



మధ్యప్రదేశ్‌లోని ధూల్‌కోట్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గిరిజనులతో కలిసి డాన్స్ చేస్తున్న ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్

# ప్రక్రియ అపహాస్యం

ఉంటుందనే సందేహం ప్రజల్లో ఉందని అన్నారు. సచివాలయాల్లో జరిగే రిజిస్ట్రేషన్లకు సంబంధించిన డాక్యుమెంట్లను బ్యాంకులు పరిగణలోకి తీసుకోవటం లేదన్నారు. గ్రామ సచివాలయాల్లో జరిగే రిజిస్ట్రేషన్లకు ఎంత వరకు చట్టబద్ధత ఉంటుందో ప్రజలకు తెలియజేయాలన్నారు. కొత్త రిజిస్ట్రేషన్ విధానం పాలకులకే మేలు చేస్తుందని, ప్రజల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను తనఖాపెట్టి ప్రభుత్వమే రుణాలు పొందుతుందనే ప్రచారం ఎక్కువైందన్నారు.. ఇలా జరిగే ప్రచారాన్ని ప్రజలు కూడ నమ్ముతున్నారని అన్నారు. ఎందుకంటే జగన్ సరకార్ ఇప్పటికే ప్రభుత్వ భూములు, కార్యాలయాలు, ప్రభుత్వ ఆధీనంలోని సంస్థల ఆస్తుల్ని తాకట్టుపెట్టి ఇష్టానుసారంగా అప్పులుచేసిందని అన్నారు.

**రిజిస్ట్రార్లు చేసే పనిని గ్రామ కార్యదర్శులకు అప్పగించిన ప్రభుత్వం:**

రాష్ట్రంలోని 294 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉంటే, ఏడాదికి 20లక్షల వరకు రిజిస్ట్రేషన్లు జరిగుతమే గొప్ప అయ్యిందన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వంలో 22 లక్షల నుంచి 24 లక్షల రిజిస్ట్రేషన్లు జరిగాయని తెలిపారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు తోడు ప్రభుత్వం గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలుపెట్టటంతో, మొత్తంగా 4,500 రిజిస్ట్రార్ కార్యాలయాలు తయారయ్యాయని అన్నారు. వీటన్నింటిలో ఎన్ని రిజిస్ట్రేషన్లు జరగుతున్నాయంటే ప్రభుత్వం వద్ద సమాధానం లేదన్నారు.. తమ ఆస్తులు, భూములు అత్యవసరంగా అమ్ముకోదల్చిన పరిస్థితి వచ్చినపుడు, గ్రామ సచివాలయాల్లో చేసే చట్టబద్ధం కాని రిజిస్ట్రేషన్ల వల్ల అమ్ముకునే వారికి ఎంతవరకు ఉపయోగం అని ప్రశ్నించారు.

# పేద విద్యార్థికి ధనిక విద్య

ఉపాధ్యాయులను ఎంపిక చేసి, వారి ద్వారా 3 నుంచి 10వ తరగతి వరకు ఆయా భాషల పాఠ్యాంశాలను తయారు చేసింది. పదో తరగతి మినహా మిగిలిన తరగతుల కంటెంట్‌ను ప్రభుత్వ పాఠశాలలకు అందించేందుకు విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ఈ ఏడాది నుంచి ఉన్నత పాఠశాలల్లో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ (ఐఎఫ్‌పి) ద్వారా డిజిటల్ బోధనను అందుబాటులోకి తెచ్చిన ప్రభుత్వం.. సబ్జెక్టు పాఠాలను డిజిటల్ రూపంలోకి మార్చి విద్యా సంవత్సరం ప్రారంభంలోనే అందించింది. ఇప్పటివరకు ఒకటి నుంచి 9వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం పాఠాలను ఎస్సీఈఆర్టీ రూపొందించింది. వచ్చే ఏడాది పదో తరగతి ఇంగ్లీష్ మీడియం పూర్తిస్థాయిలో అమల్లోకి రానున్న నేపధ్యంలో ఆ తరగతి పాఠాలను సైతం డిజిటల్ రూపంలో సిద్ధం చేశారు. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి కలిగించేందుకు డిజిటల్ పాఠాలను డైరెక్ట్ టు హోమ్ (డిటిహెచ్) విధానంలో 'ఈ-విద్య' చానల్ ద్వారా టీవీల్లో కూడా ప్రసారం చేస్తోంది. ఒకటి నుండి ఐదు తరగతులకు ఒక చానెల్ ద్వారాను, ఆరు నుంచి 9వ తరగతి వరకు మరో చానెల్ ద్వారాను పాఠ్యాంశాలను టెలికాస్ట్ చేస్తున్నారు. అలాగే యూట్యూబ్‌లోని ఈ-పాఠశాల చానెల్ ద్వారా ఎప్పుడు కావాలన్నా పాఠాలు వినేందుకు అవకాశం కల్పిస్తూ అన్ని పాఠాలను అప్‌లోడ్ చేశారు. ఆన్‌లైన్‌లో కూడా విద్యార్థులు పాఠాలు చదువుకునేందుకు ఉపాధ్యాయులు చెప్పిన వీడియోలను అనువుగా ఈ-పాఠశాల మొబైల్ యాప్‌ను సైతం అందుబాటులోకి తెచ్చారు. ఐఎఫ్‌పి, ట్యాబ్, డిటిహెచ్, యూట్యూబ్, మొబైల్ యాప్.. అన్ని మాధ్యమాల్లోను ఒకే తరహా కంటెంట్, బోధన ఉండేలా వీడియోలను ఉంచారు. పాఠశాల విద్యార్థులకు అవసరమైన సబ్జెక్టులోని పాఠాల కంటెంట్‌ను ఇప్పటికే బైజూజ్ రూపొందించి విద్యాశాఖకు అందించింది. వీటిని విద్యార్థులకు ఐఎఫ్‌పిల్లో బోధించడంతో పాటు ట్యాబ్‌లోను అప్‌లోడ్ చేశారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు లాంగ్వేజెస్ కొన్ని సబ్జెక్టుల వీడియో పాఠాలను ఎస్సీఈఆర్టీ రూపొందించింది. ఇందులో ప్రధానంగా మూడో తరగతి విద్యార్థులకు తెలుగు ఇంగ్లీష్ మాథ్స్ - ఈవిఎస్, నాలుగు ఐదవ తరగతులకు తెలుగు, ఇంగ్లీష్ ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకు తెలుగు ఇంగ్లీష్ హిందీ సబ్జెక్టుల్లో వీడియో పాఠాల కంటెంట్‌ను పాఠశాల విద్యాశాఖ అందుబాటులోకి తీసుకుని వచ్చింది. ఆయా సందర్భాల్లో నాడు, నేడు కింద పనులు పూర్తి చేసుకున్న స్కూళ్లలో అదే సమయానికి ట్యాబులు పంపిణీతో పాటు, ఐఎఫ్‌పి ప్యానెల్స్ ఏర్పాటు కావాలని సిఎం జగన్ ఆదేశించారు. నాడు,నేడు కింద నిర్దేశించిన ప్రతి పని ఈ డిసెంబరు మాసాంతానికి పూర్తి చేయాలన్న సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా విద్యాశాఖ చర్యలు చేపట్టింది.

పలు పర్యాయాలు సిఎం జగన్ విద్యార్థులపై అంతర్జాతీయ స్థాయిలో దృష్టి ఉందన్నారు. అందుకు తగిన రీతిలో రాష్ట్రంలో విద్యాబోధన అమలు చేయాల్సివుంద న్నారు. మన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు జీవిత ఆమెరికాలో వ్యక్త పరిచిన ప్రతిభ ప్రపంచాన్ని ఆశ్చర్యచకితులను చేసింది.మనం ఈ సందర్భంలో పాఠశాలల స్థాయి నుంచే ప్రపంచస్థాయిలో విద్యను అందిస్తున్నామన్న విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. అంతర్జాతీయ పరీక్షా విధానం లోకే అనుగుణంగా మార్కులు ఉంటాయన్నారు. అంతర్జాతీయ స్థాయి పరీక్షా విధానాలను మనం మన విద్యావ్యవస్థలో తీసుకుని రావాలన్నారు. ఇప్పుడు ప్రపంచ విద్యారంగంలో పోటీని సృష్టించే దిశలో మన విద్యావిధానంలో మార్పు రావాల న్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు కారణంగా ఈ విద్యాసంవత్సరం సుమారు 6వేల ప్రభుత్వ పాఠశాలలు డిజిటలైజేషన్ పరిధిలోకి రానున్నాయి.



శనివారం చంద్రగ్రహణం సందర్భంగా వారణాసిలో అర్చకులు 'గంగాహారతి' ఇస్తున్న దృశ్యం

# గరీబీ హఠావో ప్రభుత్వ లక్ష్యం

అని అన్నారు. కేబినెట్‌లో 25 మంది మంత్రులు ఉండగా వారిలో 15 మంది బిసిలకే స్థానం కల్పించారన్నారు. ఆటువంటి వ్యక్తి మరలా 20 సంవత్సరాలు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉంటే రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు. .అదే విధంగా బాపట్లను అభివృద్ధి చేసిన కోన రఘుపతిని వచ్చేఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.2024 ఎన్నికల్లో వైఎస్సార్సీపీ 175 స్థానాల్లో విజయం సాధిస్తుందన్నారు.రాజ్యసభ సభ్యులు,జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు మోపిదేవి వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎస్సీ,ఎస్టీ బిసిలకు రాజకీయంగా,ఆర్థికంగా, సామాజిక పరంగా సమన్యాయం చేకూర్చాలనే ఉద్దేశ్యంతో సామాజిక సాధికారత యాత్రను ప్రారంభించారన్నారు. గరీబీహఠావో అనే నినాదం పేరుతో జగన్ పాలనసాగిస్తున్నారన్నారు. పేద వారి జీవితాల్లో వెలుగులు నింపాలని అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నారన్నారు. లబ్ధి పొందిన ప్రతిలబ్దిదారుడు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎంపి నందిగామ సురేష్ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బిసి మైనార్టీలకే కాకుండా అన్ని వర్గాల వారికి సముచిత స్థానం కల్పించి అనేక సంక్షేమ పథకాలను పేదవారికి అందిస్తున్నాయకుడు జగన్ అని అన్నారు. అమలు అవుతున్న అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలంటే రానున్న ఎన్నికల్లో జగన్‌ను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు.

# అసలైన సాధికారత

వీరా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై బిసి సాధికారత, కులగణన తరువాత వారికి లబించే మరింత మెరుగైన సంక్షేమ అంశాలు వివరిస్తారన్నారు. నవంబర్ 9, 10, 11 తేదీల్లో శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నాలలో ఓబిసి సమావేశాలను నిర్వహిస్తామని, ఉత్తరాంధ్ర జిల్లాలో బిసి జనాభా ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఈ సమావేశాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ నెల 30న విజయవాడ ఆంధ్రరత్నభవన్‌లో నూతన కార్యవర్గం భేటీ అవుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి ఏఐసిసి ఏపి అధ్యక్షులు క్రిష్టోఫర్ తిలక్, మయప్పన్‌లు హాజరవుతారని, ప్రజల తరపున పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీకి మీడియా కూడా సహకరించాలని పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు విజ్ఞప్తి చేశారు.

# ఆందోళనకరం

సంవత్సరన్నర కాలంలో సుమారు రూ.1.25లక్షల కోట్లు అప్పుచేశారని, అంటే నాలుగున్నర సంవత్సరాల్లో 4.5 లక్షల కోట్లు అప్పుతో ఈ ప్రభుత్వం నడుస్తోందన్నారు.. ఇంతేకాకుండా 97 పబ్లిక్ సెక్టార్ సంస్థలకుగాను కేవలం కేవలం 30 సంస్థలు మాత్రమే ఆడిట్‌కు లెక్కలు సమర్పించాయని కాగ్ ఆక్షేపించిందన్నారు. లక్ష కోట్ల రూపాయల అప్పును ప్రతి ఏటా చేస్తూ వచ్చే సంవత్సరం నుంచి (2024-25) సంవత్సరానికి రూ.50వేల కోట్లకు మించిన చెల్లింపుల భారాన్ని ప్రజల మీద పెట్టారని కాగ్ చెబుతోందని అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వివరాలను తెలియజేయాలని కనీసం కాగ్ లెక్కలను నిర్ధారించాలని తాను ఆర్థికశాఖ కార్యదర్శికి కోరానని తెలిపారు.

ఆయన నిర్లిప్తత నా అనుమానాలను మరింత బలపరుస్తోందన్నారు.

1. 30.9.2023 నాటికి రాష్ట్ర అప్పుల వాస్తవ పరిస్థితిని ప్రజల ముందు ఉంచాలి.
2. ఉద్యోగస్తులకు, కాంట్రాక్టర్లకు, విద్యుత్ సంస్థలకు మరియు మిగిలినవారికి పెండింగ్ ఉన్న బకాయిలను ప్రజల ముందు ఉంచండి.
3. ఎస్సీ,ఎస్టీ, బిసి సబ్‌ప్లాన్స్‌లో కేటాయించి మొత్తాన్ని ఆ వర్గాలకు మాత్రమే సంబంధించి పథకాల్లో ఎంత ఖర్చుచేశారో ఈ నాలుగుసంవత్సరాల గణాంకాలను ప్రజలు ముందు ఉంచండి.

మీరు అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్థిక పరిస్థితులపై శ్వేతపత్రాన్ని ప్రచురించి గత ప్రభుత్వం కంటే ఎంతో మిన్నగా పరిపాలన కొనసాగిస్తున్నామని మీరు చెప్పిన మాటలు నాకు ఇంకా గుర్తున్నాయని పేర్కొన్నారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:28/10/23

DAY - SINGAM SERIES Dr No:210
1st Prize Rs.100000/- 573546
2nd Prize Rs.7000/- 31513
3rd Prize Rs.3500/-
04452 22289 56426 59757 61518
69376 72587 74998 75043 83576
4th Prize Rs.200/-
1703 2357 2390 3744 4505 5173 6450
7706 9364 9714
5th Prize Rs.100/-
0117 3843 4209 4859 5386 5832 6326
7304 8566 9476
6th Prize Rs.50/-
0188 1341 2280 4749 6471 7457 9395
0467 1425 2312 4779 6571 7569 9505
0478 1593 2539 4996 6718 7635 9599
0645 1665 2677 5049 6823 7661 9679
0697 1706 3003 5177 7035 7684 9785
0747 1716 3023 5248 7037 7745 9826
0793 1723 3044 5573 7047 7856 9832
0818 1758 3160 5641 7106 7962 9844
0876 2045 3235 5699 7114 8277 9859
0891 2090 3514 5822 7134 8406 9867
0925 2091 3575 5917 7183 8561
1122 2144 3994 5950 7254 8673
1137 2184 4254 6057 7301 8860
1168 2185 4596 6398 7316 8876
1202 2267 4693 6442 7414 9195

DAY - KUIL SERIES Dr No:210
1st Prize Rs.100000/- 786279
2nd Prize Rs.7000/- 35418
3rd Prize Rs.3500/-
16629 23003 31619 59340 60902
61731 72212 75192 94519 96968
4th Prize Rs.200/-
1356 1642 1753 2361 3782 4789 5036
5269 7260 9052
5th Prize Rs.100/-
0795 1058 2358 4178 5158 6526 8315
8842 9068 9446
6th Prize Rs.50/-
0002 1552 2591 4041 4931 7297 9061
0327 1667 2732 4146 5509 7367 9146
0343 1813 2931 4147 5590 7389 9339
0514 1829 3000 4270 5659 7426 9565
0520 1909 3126 4288 5736 7477 9622
0642 1967 3203 4309 5847 7715 9751
0856 1968 3256 4337 5963 8078 9755
0997 2054 3287 4395 6177 8101 9804
1011 2122 3423 4513 6337 8335 9897
1048 2223 3531 4549 6441 8529 9934
1203 2229 3596 4577 6575 8547
1235 2365 3809 4629 6617 8707
1286 2379 3997 4645 6682 8724
1360 2409 3999 4680 6701 8873
1409 2417 4017 4829 6970 8964

**ROSA DEAR DIAMOND SATURDAY**
DrawDate on:28/10/23

DAY - ROSA SERIES Dr No:210
1st Prize Rs.100000/- 539892
2nd Prize Rs.7000/- 99278
3rd Prize Rs.3500/-
05995 12692 14845 19305 23260
43765 50135 50936 70041 75208
4th Prize Rs.200/-
0138 1161 3247 4525 4526 5221 6594
7757 9093 9715
5th Prize Rs.100/-
1532 1777 1967 2737 3582 4667 4789
6255 6517 9833
6th Prize Rs.50/-
0012 1265 2382 4130 6310 7664 8789
0120 1308 2414 4354 6312 7789 8976
0346 1362 2459 4651 6457 7864 9098
0422 1407 2549 5173 6519 7911 9193
0459 1549 2664 5190 6662 7951 9308
0486 1556 2749 5275 6732 8151 9367
0516 1574 2750 5500 6836 8184 9435
0701 1621 2995 5522 6960 8260 9670
0755 1901 3268 6027 7037 8264 9841
0852 1931 3327 6126 7061 8403 9957
0962 1952 3411 6137 7205 8434
0969 1972 3604 6171 7210 8436
1063 2084 3834 6198 7367 8558
1081 2108 3842 6231 7378 8646
1221 2206 3934 6275 7394 8731

DAY - DEAR SERIES Dr No:210
1st Prize Rs.100000/- 726263
2nd Prize Rs.7000/- 94005
3rd Prize Rs.3500/-
06869 11038 18713 33360 35998
37145 46140 53934 81751 88799
4th Prize Rs.200/-
1212 2867 3840 4351 5340 5423 5576
8400 9484 9645
5th Prize Rs.100/-
2580 2984 3598 3618 4616 5398 5833
6559 7916 9667
6th Prize Rs.50/-
0013 1332 2693 4094 5713 7099 8315
0270 1546 3008 4164 5730 7155 8421
0284 1556 3010 4234 5770 7181 8697
0302 1589 3267 4431 5859 7229 8709
0309 1665 3424 4497 5907 7254 9071
0537 1979 3464 4652 6029 7291 9620
0618 2179 3559 4708 6222 7317 9627
0745 2215 3564 4739 6353 7328 9692
0847 2334 3608 4815 6443 7403 9823
0856 2422 3617 5107 6456 7801 9984
0931 2448 3645 5117 6810 7824
1096 2498 3682 5373 6814 8027
1186 2520 3690 5416 6845 8074
1256 2611 3913 5537 6851 8191
1263 2659 4089 5569 6917 8282

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:28/10/23

DAY - THANGAM SERIES Dr No:210
1st Prize Rs.100000/- 425500
2nd Prize Rs.7000/- 35397
3rd Prize Rs.3500/-
20293 24046 42042 59321 71339
72182 93591 94203 94830 99079
4th Prize Rs.200/-
1476 2337 2500 3393 5078 7766 7774
8477 8603 9171
5th Prize Rs.100/-
2755 3231 3326 3598 6095 6161 6576
8883 8985 9722
6th Prize Rs.50/-
0051 1199 2442 4542 6003 7699 9115
0128 1257 2572 4634 6011 7709 9254
0208 1302 2797 4766 6030 7784 9258
0400 1424 3112 4770 6607 7808 9559
0715 1574 3183 4807 6647 7960 9614
0822 1677 3190 4832 6719 8055 9794
0837 1689 3401 4848 6779 8090 9833
0869 1725 3409 4937 6793 8401 9843
0966 1860 3433 5462 6896 8647 9981
0992 1892 3475 5490 7190 8657 9992
1000 1894 3579 5540 7354 8658
1012 2044 3587 5560 7394 8822
1034 2197 3679 5563 7438 8882
1120 2223 3781 5639 7519 8983
1125 2254 4146 5702 7620 9013

DAY - VAIRAM SERIES Dr No:69
1st Prize Rs.50000/- 859181
2nd Prize Rs.7000/- 24337
3rd Prize Rs.3500/-
04394 12126 16433 29912 42640
67467 67741 73169 76440 97385
4th Prize Rs.200/-
3749 3991 4506 4987 5410 6649 7022
7074 9443 9733
5th Prize Rs.100/-
0455 2290 2665 2825 2911 3938 4228
4734 7284 8525
6th Prize Rs.50/-
0002 1451 2722 4320 5564 7047 8595
0191 1533 2864 4366 5827 7058 8651
0279 1746 3006 4378 5834 7064 8750
0465 1781 3185 4577 5887 7085 8872
0491 1912 3260 4633 5930 7140 9154
0577 2067 3425 4655 6036 7358 9427
0648 2079 3545 4894 6039 7434 9719
0788 2204 3686 4970 6201 7686 9791
0994 2228 3744 4989 6236 7694 9806
1030 2393 3950 5027 6349 7816 9926
1053 2471 3970 5048 6491 7857
1086 2491 4170 5064 6637 7892
1174 2498 4294 5121 6698 8094
1411 2574 4316 5356 6926 8305
1420 2610 4318 5470 7036 8415

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:28/10/23

DAY - NALLANERAM SERIES Dr No:210
1st Prize Rs.50000/- 454790
2nd Prize Rs.7000/- 95962
3rd Prize Rs.3500/-
06213 36210 45579 52293 54726
55198 71622 74992 80714 87282
4th Prize Rs.200/-
0526 0702 3142 3852 4614 5870 6544
7921 8151 9828
5th Prize Rs.100/-
0645 2458 3764 4908 7755 8466 9183
9272 9574 9755
6th Prize Rs.50/-
0198 1223 2522 3889 5006 7414 9058
0288 1371 2644 3922 5029 7445 9082
0348 1697 2713 3998 5041 7826 9350
0429 1823 2992 4092 5444 7871 9391
0447 1852 3041 4459 5702 7992 9481
0593 1881 3263 4468 5946 8029 9803
0606 1894 3269 4585 6129 8084 9931
0627 1951 3357 4650 6246 8177 9943
0677 2039 3407 4653 6345 8204 9988
1089 2067 3445 4688 6407 8212 9996
1102 2266 3488 4719 6676 8241
1120 2304 3513 4733 6832 8707
1163 2331 3635 4788 6926 8880
1195 2386 3771 4792 7194 9011
1206 2484 3828 4841 7406 9037

DAY - MANI SERIES Dr No:69
1st Prize Rs.50000/- 494946
2nd Prize Rs.7000/- 32818
3rd Prize Rs.3500/-
01887 03690 05474 18436 43351
44487 64587 73590 78556 85881
4th Prize Rs.200/-
0381 0855 2103 2803 5410 6039 7211
8282 8883 9556
5th Prize Rs.100/-
0191 1226 1799 6072 7601 8309 8319
8459 9291 9796
6th Prize Rs.50/-
0050 1463 3064 4818 6041 7843 9323
0082 1513 3093 4934 6203 7899 9473
0198 1797 3175 4977 6513 7917 9504
0229 1847 3255 5235 6556 8092 9583
0412 1935 3391 5333 6620 8103 9656
0613 1975 3480 5388 6709 8191 9734
0669 2033 4096 5390 6786 8226 9825
0849 2040 4128 5431 6874 8267 9852
0938 2163 4262 5432 6986 8268 9909
0957 2196 4346 5448 7005 8635 9954
1017 2480 4395 5521 7071 8681
1027 2528 4468 5544 7165 8718
1222 2780 4506 5623 7179 8815
1250 2789 4520 5751 7245 8953
1300 3057 4625 5797 7390 9219

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:28/10/23

DAY - KUMARAN SERIES Dr No:210
1st Prize Rs.50000/- 827185
2nd Prize Rs.7000/- 76220
3rd Prize Rs.3500/-
13163 25564 32169 39851 43583
56981 72751 81374 83868 97659
4th Prize Rs.200/-
2257 2822 4376 4599 4740 4837 5247
6891 7473 8514
5th Prize Rs.100/-
1312 2391 2392 3291 6003 6526 6769
7641 8045 9252
6th Prize Rs.50/-
0096 1816 2744 3907 6110 7353 8716
0310 1853 2818 4469 6199 7406 8851
0353 1914 3015 4502 6345 7411 9027
0374 1956 3053 4535 6467 7501 9112
0612 1992 3251 5039 6610 7547 9382
0632 2053 3361 5113 6712 7606 9570
0716 2054 3389 5200 6728 7720 9631
0774 2165 3598 5209 6815 7766 9679
0962 2208 3606 5277 6842 7891 9881
1048 2298 3708 5323 6917 7904 9992
1075 2322 3752 5356 6980 7955
1126 2587 3758 5819 7062 8239
1395 2608 3770 5893 7130 8280
1414 2618 3875 5931 7140 8436
1460 2699 3889 6099 7298 8592

DAY - VISHNU SERIES Dr No:210
1st Prize Rs.50000/- 156800
2nd Prize Rs.7000/- 36661
3rd Prize Rs.3500/-
02121 09870 11975 20344 36901
45229 72398 87405 93169 93575
4th Prize Rs.200/-
0659 1081 1756 2187 4573 6078 6091
6416 9182 9303
5th Prize Rs.100/-
0696 0711 1326 1458 1512 3014 3945
5846 7210 9976
6th Prize Rs.50/-
0343 2097 3610 5236 6893 8311 9414
0485 2105 3822 5409 7011 8365 9546
0598 2154 3893 5412 7164 8565 9612
0864 2155 3966 5468 7208 8570 9684
0898 2265 4206 5486 7269 8632 9701
0972 2387 4239 5513 7347 8802 9814
1132 2635 4355 5669 7375 9015 9826
1138 2708 4492 5713 7452 9036 9962
1180 2759 4701 5898 7767 9079 9968
1314 2813 4761 5929 7815 9128 9974
1504 2836 4763 6391 7849 9214
1535 2874 4853 6414 7860 9299
1747 2892 4912 6592 7998 9318
1785 2978 5027 6723 8109 9379
1937 3464 5113 6812 8267 9380

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:28/10/23

SWARNALAXMI SERIES Dr No:210
1st Prize Rs.50000/- 262839
2nd Prize Rs.7000/- 95997
3rd Prize Rs.3500/-
16129 16514 27826 38230 49946
51756 73988 84302 84649 95153
4th Prize Rs.200/-
0034 1619 3143 3437 3875 5774 5915
6183 9467 9793
5th Prize Rs.100/-
1086 5490 6613 8033 8040 8228 8547
8596 9607 9861
6th Prize Rs.50/-
0022 0855 2324 3619 5144 6851 7981
0024 0918 2551 3642 5194 6857 8185
0060 0957 2574 3708 5439 6887 8218
0073 1045 2616 4080 5498 6967 8466
0167 1222 2728 4108 5540 7187 8648
0208 1341 2793 4118 5562 7461 8888
0214 1346 2917 4128 5592 7462 9089
0275 1501 3100 4281 5701 7481 9227
0456 1913 3163 4292 5890 7544 9393
0462 1920 3216 4324 5984 7623 9522
0468 1962 3232 4516 6016 7696
0510 1964 3308 4523 6297 7701
0621 1979 3315 4667 6388 7723
0683 2123 3417 4847 6725 7833
0771 2183 3581 5043 6759 7979

DAY - LION SERIES Dr No:69
1st Prize Rs.50000/- 494440
2nd Prize Rs.7000/- 59136
3rd Prize Rs.3500/-
15588 15776 26540 37115 37941
48749 59573 61388 72614 83252
4th Prize Rs.200/-
0314 1817 1891 1973 3317 4548 4865
5689 7229 9950
5th Prize Rs.100/-
0586 1489 1610 2608 2887 3532 4705
6665 7147 7441
6th Prize Rs.50/-
0134 1381 3309 4883 6825 8153 9111
0151 1472 3380 5282 6864 8167 9400
0247 1608 3523 5316 6883 8285 9513
0251 1633 3697 5351 7156 8324 9526
0316 1755 3761 5452 7199 8368 9625
0322 1813 3939 5470 7207 8370 9631
0596 1832 4005 5527 7311 8465 9744
0645 2142 4008 5730 7528 8490 9814
0723 2342 4102 6136 7545 8563 9915
0812 2413 4272 6166 7602 8669 9925
0992 2438 4441 6239 7640 8720
1023 2449 4469 6479 7895 8801
1197 2853 4660 6735 7901 8816
1270 3022 4665 6771 8055 8861
1303 3306 4868 6813 8144 8927

# అసెంబ్లీ ఎన్నికలు

మంది ఉన్నారు. పురుష ఓటర్లు 1,98,31,791మంది ఉన్నారు. సర్వీసు ఓటర్లు 68,158 మంది ఉన్నారు. ముసాయిదా జాబితాలోని అభ్యంతరాల స్వీకరణకు ఆఖరి తేది డిసెంబరు 9గా నిర్ణయించారు. 2024 జనవరి 5న ఓటర్ల తుది జాబితాను విడుదల చేస్తారు. 2023 జనవరి 5వ తేది తరువాత ఓటర్లుగా నమోదైన వారి సంఖ్య 15,84,789 మంది, వారిలో 18-19 సంవత్సరాల నడుమ కొత్త ఓటర్ల సంఖ్య 2,88,155 మంది. ముసాయిదా జాబితా ప్రకటించే నాటికి తొలిగించిన ఓట్లు 13,48, 203గా ఉన్నాయి. ఇందులో మృతి చెందిన ఓటర్ల సంఖ్య 7,10,000, ఇతర ప్రాంతాలకు బదిలీ అయిన ఓటర్లు 5,78,625, పునారావృతమైన ఓటర్ల సంఖ్య 81,185, రాష్ట్రంలో మొత్తం పోలింగ్ కేంద్రాల సంఖ్య 46,165. అనంతపురం జిల్లాలో అత్యధికంగా 19,79,775 మంది ఓటర్లు, అత్యల్పంగా అల్లూరి జిల్లాలో 7,40,857 మంది ఓటర్లు ఉన్నారు. 2022 జనవరి 6 నుంచి 2023 ఆగస్టు 30 వరకు అన్ని స్థాయిల్లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ చేపట్టినట్లు ఇసి వెల్లడిం చింది. 21,18,940 ఓట్ల తొలిగింపు ప్రక్రియను పునః సమీక్షించారు. ఆగస్టులో చేపట్టిన ఇంటింటి సర్వేలో జీరో డోర్ నెంబర్లతో 2,51,767 ఓట్లు గుర్తించినట్లు ఇసి స్పష్టం చేసింది. 1,57,939 ఇళ్లలో 10 మంది కంటే ఎక్కు ఓటర్లు నమోదైనట్లు గుర్తించారు. ప్రత్యేక డ్రైవ్‌చూట్టి జీరో డోర్ నెంబర్లలో నమోదైన ఓటర్లను 66,740కి కుదించామని ఇసి ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. 10మంది ఓటర్లు కంటే ఎక్కువ ఉన్న ఇళ్లను కుడా తనిఖీ చేసి, దానిని 71,581కి తగ్గించినట్లు వెల్లడి చేసారు. 2023 సెప్టెంబరు 18వ తేది నుంచి ఓటర్ల జాబితా ప్రక్రియను ఫ్రీజింగ్ పెట్టడం వల్ల తనిఖీ ప్రక్రియ ముందుకు సాగలేదన్నారు. ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు సరిదిద్దుకునేందుకు డిసెంబరు 9 వరకు అవకాశం ఉందన్నారు. ప్రతి శాసనసభా నియోజకవర్గంలోని ప్రతి పోలింగ్‌బూత్ వద్ద ఇందుకు రెండు సార్లు ప్రత్యేక కార్యక్రమం ఉంటుందన్నారు.

నవంబరు 4,5 డిసెంబరు 2,3 తేదిల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అక్కడకు వెళ్లి అభ్యంతరాలు, సవరణలకు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు.

# తప్పు లేకుండా 50 రోజులు శిక్షా?

అని ప్రశ్నించారు.

**'దమ్ముంటే ఆధారాలు బయటపెట్టండి'**

ఈ ప్రభుత్వానికి ఛాలెంజ్ చేస్తున్నాం, దమ్ముంటే ఆధారాలు బయట పెట్టండి. అన్నింటికీ సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాం. 50 రోజులుగా మీరు పీకింది ఏమిటి స్కిల్ డెవలప్‌మెంట్, ఫైబర్ గ్రిడ్, ఇన్నర్ రింగ్ రోడ్డులో ఒక కొత్త ఆధారమైనా బయటపెట్టరా స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ అజయ్ రెడ్డి అన్ని సెంటర్లు నడుస్తున్నాయని చెప్పారు. మొదటి నుంచి మేం చంద్రబాబు ఏ తప్పు చేయలేదనే చెబుతున్నాం. మా అకౌంట్లు కూడా ప్రజల మధ్య పెట్టాం. వ్యవస్థలను మేనేజ్ చేసి 15 ఏళ్లు సిఎంగా, 15 ఏళ్లు ప్రతిపక్షనేతగా పనిచేసిన వ్యక్తిని జైలులో బంధించడం అన్యాయమన్నారు. మా తల్లి నిజం గెలవాలని ప్రజల్లోకి వెళితే మా తల్లిని కూడా జైలుకు పంపుతామని అనడం వ్యక్తిగత కక్ష సాధింపు కాకపోతే మరేమిటి మాకుగానీ, కుటుంబ సభ్యులకు స్కిల్ డెవలప్ మెంట్‌లో ఎలాంటి పాత్ర లేదు. చంద్రబాబు ఎలాంటి అవినీతి చేయలేదు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో 2.13 లక్షల మందికి శిక్షణ ఇచ్చింది నిజం, 85వేల మందికి ఉద్యోగాలు ఫైబర్‌గ్రిడ్‌లో 10లక్షల కనెక్షన్లు ఇచ్చింది నిజం, ఏటా వందకోట్ల టర్నోవర్ చేసి ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్టు ఏర్పాటు నిజం. నాలుగేళ్లలో ఒక్కసారి ఐటిరిటర్న్స్ స్క్రూటినీ జరగలేదు, మేం నిజాయితీగా ఉన్నామని లోకేష్ ముక్త కంఠంతో చెప్పారు.

**'న్యాయ పోరాటం కొనసాగిస్తాం'**

వ్యవస్థలను మేనేజ్ చేసి మా నాయకుడ్ని బంధిస్తే ఊరుకోం, న్యాయ పోరాటం చేస్తాం. 17ఎపై జడ్జిమెంట్ రిజర్వ్ అయ్యింది. రాబోయే రెండు వారాల్లో 17 ఏపై జడ్జిమెంట్ వస్తుంది. అందు కోసం వేచి చూస్తున్నాం. వ్యవస్థలను మేనేజ్ చేశారు కనుకే చంద్రబాబు జైలులో ఉన్నారు. నేను సూటిగా అడుగుతున్నా. మేనేజ్ చేయకపోతే పదేళ్లుగా లక్ష కోట్ల అవినీతి చేసిన జగన్ పదేళ్లుగా బెయిల్‌పై ఎలా బయట ఉన్నారు. బాబాయి హత్య కేసులో అవినాష్ ఎలా బయట తిరుగుతున్నారు. సిబిఐ అరెస్టు చేయడానికి వస్తే ఎందుకు అడ్డుకున్నారు. తప్పులుచేసిన, అవినీతిని చేసిన వ్యక్తి రోడ్లపై హాయిగా తిరుగుతాడు. బాబాయిని గొడ్డలితో చంపినవ్యక్తి రోడ్లపై తిరుగుతాడు. మైనింగ్ దోచేసిన పాపాల పెద్దిరెడ్డి బయట ధైర్యంగా తిరుగుతారు. ఇదంతా వ్యవస్థలను మేనేజ్ చేయడం గాక మరేమిటని ప్రశ్నించారు.

**'కంటి డాక్టర్ రిపోర్టు ఎలా మారిపోయింది'**

బాబు గారికి నెలలోగా ఆపరేషన్ చేయాలని ఒక రిపోర్టులో ఉంది. అదే అప్తాల్మాజిస్ట్ తొందరేం లేదని మరో రిపోర్టులో ఉంది. 24 గంటల్లో అప్తాల్మాలజిస్ట్ ఎలా మనసు మార్చుకున్నారు. వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారనడానికి ఇంకా ఎన్ని ఆధారాలుకావాలి. ఈప్రభుత్వంపై నమ్మకంకోల్పోయాం. పరీక్షల పేరుతో ఏం చేస్తుందోనన్న భయం మాలో ఉంది. దక్షిణ భారతదేశంలో ఎన్ఎస్‌జి రక్షణలో ఉన్న ఒకేఒకవ్యక్తి చంద్రబాబు, ప్రతిపక్షంలో ఉన్నా ఆయనకు కేంద్రం రక్షణ కల్పించింది. చంద్రబాబును చంపుతామని మావోయిస్టులు లేఖ రాశారు. జైలులో డ్రోన్లు ఎగురుతున్నాయి, గంజాయి సరఫరా జరుగుతోంది, ఇంత జరుగుతుంటే భద్రతపై సందేహం ఉండదా డిఐజి, డిజి, హోంమంత్రిని సూటిగా ప్రశ్నిస్తున్నా, బాబు విజువల్స్ ఎలా బయటకు వచ్చాయి. దానికి సమాధానం చెప్పమనండి. సీల్డ్ కవర్ ప్రజల్లో పెట్టమనండి అని లోకేష్ సవాల్ విసిరారు.

**'అంతా ప్యాలెస్ బ్రోకర్ సజ్జల నేతృత్వంలోనే'**

ప్యాలెస్ బ్రోకర్ నాయకత్వంలోనే అంతా జరుగుతోంది. ఆయన డిజి, డిఐజిలకు ఎలా సమీక్ష చేస్తారు. అందుకే మేం కాల్ డేటా అడుగుతున్నాం. తప్పు చేయకపోతే కాల్ డేటా ఇవ్వడానికి ఎందుకు భయం. ఎవరు ఎవరితో మాట్లాడుతున్నారో తెలిసిపోతుందని భయమా చంద్రబాబు 6 కిలోలు బరువు తగ్గిన మాట వాస్తవం. 72 ఉండేవారు. 66 కిలోలకు తగ్గారు. ఆయన రెగ్యులర్‌గా ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటారు. ఆయనకు గుండె సంబంధిత సమస్య ఉన్నమాట వాస్తవం. చంద్రబాబు నాయుడు నంద్యాలలో ప్రజల మధ్య భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ఉంటే ఈ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసింది. జైలు అధికారులకు స్వేచ్ఛ ఉన్నట్లుగా కన్పించడం లేదు. మేం ములాఖత్‌కు వెళ్లాక అధికారికి పదిసార్లు ఫోన్లు వచ్చాయి. ఈ ప్రభుత్వ పర్యవేక్షణలో మేం వైద్య పరీక్షలకు సిద్ధంగా లేము. మాకు నమ్మకం లేదు. సొంత బాబాయిని చంపినోడు, చెల్లిని మెడబట్టి బయటకు గెంటేసిన వాడు మా ముఖ్య మంత్రి, ఆయనను ఎలా నమ్ముతామని లోకేష్ అన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 29-10-2023, ఆదివారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
బ.పాడ్యమి రా.11.53, అశ్విని ఉ.8.02,
వ.మ.3.01-4.32,
దు.సా.4.05-4.51
శుభసమయం ఉ.6.00-7.00, స్వాతి కార్తె
రాహుకాలం సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** బంధుమిత్రులపై మీ అభిప్రాయం మార్చుకోవడం మంచిది. దైవదర్శనం చేసుకుంటారు.

**వృషభం:** చేపట్టిన పనులలో విజయం కలుగుతుంది. నూతన వ్యాపారం ప్రారంభిస్తారు.

**మిథునం:** ఆరోగ్యం విషయంలో శ్రద్ధ వహించాలి. ఉద్యోగ ప్రయత్నాలు ముమ్మరం చేస్తారు.

**కర్కాటకం:** ఆదాయనికి మించిన ఖర్చులు ఉంటాయి. చేపట్టిన పనులలో అవరోధాలు పోతాయి.

**సింహం:** ఉద్యోగంలో అధికారుల సహాయంతో వివాదాలు పరిష్కరించుకుంటారు.

**కన్య:** వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. రాని బాకీలు వసూలవుతాయి.

**తుల:** వృత్తి, వ్యాపారాలు అంతంతమాత్రంగా వుంటాయి. నిరాశ, నిస్పృహ ఉంటుంది.

**వృశ్చికం:** గతంలో వ్యాపారపరంగా తీసుకున్న నిర్ణయాలు ఇప్పుడు ఉపయోగపడతాయి.

**ధనుస్సు:** చేపట్టిన పనులలో అవాంతరాలు కలుగుతాయి. దైవచింతన కలిగి ఉంటారు.

**మకరం:** వృత్తి వ్యాపారాలు లాభాల బాటలో ఉంటాయి. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**కుంభం:** ఆకస్మిక ధనప్రాప్తి కలుగుతుంది. మానసిక ప్రశాంతతను కలిగి ఉంటారు.

**మీనం:** చేపట్టిన పనులలో కష్టానికి తగిన ప్రతిఫలం కనిపించదు. వస్తు లాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## ఆర్టీసీ డ్రైవర్‌పై హత్యాయత్నం చేసిన జగన్ ఫ్యాన్స్

### -లోకేష్ ఆరోపణ

**అమరావతి, అక్టోబరు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ అధినేత తన అవినీతి దందాలకు అడ్డొస్తున్నారని సొంత బాబాయ్‌ని వేసేస్తే, ఆయన సైకో ఫ్యాన్స్ హారన్ కొట్టారని ఆర్టీసీ డ్రైవర్‌పై హత్యాయత్నం చేశారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ప్రకటన విడుదల చేశారు.. కావలిలో రోడ్డుకి అడ్డంగా ఉన్న బైక్ తీయాలని ఆర్టీసీ బస్సు డ్రైవర్ బిఆర్‌సింగ్ హారన్ కొట్టటమే నేరమైందన్నారు.. నడిరోడ్డుపై పట్టపగలు వైఎస్సార్సీ నేతలు గూండాల కంటే ఘోరంగా దాడిచేశారని పేర్కొన్నారు.. ఆంధ్రప్రదేశ్ సైకో జగన్ ఫ్యాక్షన్ ప్రదేశ్‌గా మారిపోయిందన్నారు.

## కపిలేశ్వరునికి శాస్త్రోక్తంగా అన్నాభిషేకం

**తిరుమల,అక్టోబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలోని ప్రసిద్ధ శైవాలయం తిరుపతి కపిలేశ్వరస్వామి ఆలయంలో శనివారం అన్నాభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో ఏకాంతంగా స్వామివారికి శుద్ధోధక అభిషేకం, ఏకాంతంగా అన్నాభిషేకం, దీపారాధన చేపట్టారు. మధ్యాహ్నం భక్తులకు అన్నలింగ దర్శనం కల్పించారు. భక్తులకు పంపిణీ చేశారు. సాయంత్రం సుగంధద్రవ్య అభిషేకం ఏకాంతంగా జరిపించారు. పాక్షిక చంద్రగ్రహణం కారణంగా సాయంత్రం 6.45గంటలకు ఆలయ తలుపులు మూసివేసి ఆదివారం ఉదయం 4గంటలకు ఆలయ తలుపులు తెరిచారు. ఆలయ శుద్ధి అనంతరం భక్తులకు కపిలేశ్వరుని దర్శనం కల్పించారు.

## శ్రీవారి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలి

### తిరుమలేశుని సేవలో హైకోర్టు సిజెఐ జస్టిస్ ఠాకూర్



**తిరుమల,అక్టోబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై కలగాలని వేడుకున్నట్లు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్‌ఠాకూర్ తెలిపారు. వేంకటేశ్వరస్వామి దర్శనంతో మంచిజరుగుతుందని ఆకాంక్షించారు. కుటుంబసమేతంగా శనివారం ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఠాకూర్‌కు టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని తొలుత ధ్వజస్తంభం మొక్కారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి డ్రైప్లవర్ చిత్రపటం అందించారు. అలాగే తిరుచానూరుకు చేరుకుని కుటుంబ సమేతంగా పద్మావతిఅమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద జెఇఒ వీరబ్రహ్మం స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించారు. తీర్థప్రసాదాలు అందజేశారు.

## వెంకన్న ఆశీస్సులందుకున్న హైకోర్టు జడ్జి జస్టిస్ శ్యామ్‌సుందర్



**తిరుమల, అక్టోబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రహైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్యామ్‌సుందర్ కుటుంబంతో కలసి శనివారం ఉదయం తిరుమలేశుని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని తొలుత ధ్వజస్తంభం మొక్కారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

### చంద్రగ్రహణం ఎఫెక్ట్!

# తిరుమల ఆలయం మూసివేత

### తెల్లవారుజామున 4గంటలకు తెరచుకున్న ఆలయం



**తిరుమల,అక్టోబరు 28ప్రభాత వార్త ప్రతినిధి:** పాక్షిక చంద్రగ్రహణంతో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయ తలుపులు శనివారం రాత్రి 7.05 గంటలకు మూత బడ్డాయి. గ్రహణసమాయానికి ఆరుగంటలు ముందు ఆలయ తలుపులు మూసివేసి దర్శనాలు నిలుపుదల చేయడం ఆనవాయితీ. ఇదే విధానంలో శనివారం రాత్రి 7.05గంటలకు ఆలయ తలుపులు టిటిడి అధికారులు, అర్చకులు మూసివేశారు. శనివారం అర్ధరాత్రి 1.05గంటలకు గ్రహణం ప్రారంభమవుతుంది. తెల్లవారూజామున 2.23గంటలకు విడుపుసమయం కావడంతో 1.19గంట సమయం భారత్‌లో ఈ చంద్రగ్రహణం కనిపించింది. గ్రహణం వీడిన తరువాత ఆదివారం తెల్లవారుజామున 3గంటలకు యధావిధిగా ఆలయ తలుపులు తెరిచిన అర్చకులు, పరిచారకులు ఆలయాన్ని శుద్ధిచేసి ఏకాంతంగా సుప్రభాతం, తోమాల,అర్చన నిర్వహించారు. ఉదయం 5గంటలనుండి భక్తులను తిరిగి స్వామివారి దర్శనానికి అనుమతించారు.

ఇదిలా ఉండగా పాక్షికచంద్రగ్రహణంతో తిరుమలలో మాతృశ్రీ వెంగమాంబ అన్నప్రసాద భవనాన్ని మూసివేశారు. అన్నప్రసాదాలు తయారీని నిలుపుదలచేశారు. భక్తులను వైకుంఠం 1,2, క్యూకాంప్లెక్స్‌లలో ఖాళీచేయించారు. సాయంత్రం నుండి అన్ని దర్శనాలు రద్దయ్యాయి. తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం కూడా గ్రహణం కారణంగా మూతబడింది. ఆలయ అధికారులు, అర్చకులు దగ్గరుండి రాత్రి ఆలయ తలుపులు మూసివేశారు. భక్తులను సాయంత్రం నుండి ఆలయంలోనికి అనుమతించలేదు.

## మండపల్లి పంచాయతీలో పెద్దపులి సంచారం

### పాదముద్రలు గుర్తించిన అటవీశాఖ అధికారులు

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన



**కంచిలి (శ్రీకాకుళం), అక్టోబరు 28 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా కంచిలి మండలంలోని మండపల్లి పంచాయతీ పరిధిలోని బంజరి నారాయణపురం, అమ్మవారిపుట్టుగ, మండపల్లి గ్రామాల పరిసరాల్లో పెద్దపులి సంచరించినట్లు జిల్లా అటవీశాఖ అధికారులు అడుగుజాడలను గుర్తించడంతో స్థానిక ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించింది. మండల పరిసర గ్రామాల్లో పెద్దపులి సంచరిస్తున్నట్లు స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తూ ఇచ్చిన సమాచారంపై శనివారం ఉదయం జిల్లా ఫారెస్ట్ అధికారి నిషాకుమారి ఆధ్వర్యంలో డివిజన్‌స్థాయి అధికారులు పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆమెతోపాటు కాశీబుగ్గ రేంజ్ అధికారి మురళీ కృష్ణనాయుడు, డిప్యూటీ రేంజ్ అధికారి రాము, బారువ సెక్షన్ ఆఫీసర్ రాజేంద్ర తదితరులు పంటపొలాల్లో పులి అడుగుజాడలను పరిశీలించారు. గ్రామానికి చెందిన మాదిన చౌదరి నాయుడు పంట పొలం వద్ద పులి అడుగుజాడలను పరిశీలించి కొలతలు సేకరించారు. ఈ సందర్భంగా నిషాకుమారిమాట్లాడుతూ ఇటీవల ఒడిశాసరిహద్దుల్లోనూ, పలాస మండల పరిధిలో పులి సంచరించినట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ఇక్కడ సైతం పెద్దపులి సంచారంపై ప్రజలు ఎవరు ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదన్నారు. ఎవరికైనా పులిసంచారంపై సమాచారం తెలిస్తే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం తెలియజేసి సహకరించాలన్నారు. అటవీ వన్య ప్రాణిపై ఎటువంటి చర్యలకు పాల్పడకూడదన్నారు. దురదృష్టవశాత్తు పెద్దపులి దాడిలో ఏమైనా పశు సంపదకు నష్టం జరిగినట్లయితే ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తుందని తెలిపారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు. సాయంత్రం వేళల్లో ఒంటరిగా బయటకు వెళ్లవద్దని సూచించారు. అయితే గ్రామ పరిసరాల్లో పులి సంచరిస్తుందన్న సమాచారం తప్ప పులిని కంట పడకపోవడం కొంత ఊరట విషయమని అన్నారు.

**భయాందోళనలో మండల ప్రజలు:**

పెద్దపులి సంచార విషయం తెలియడంతో కంచిలి మండల ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈప్రాంతంలో ఎప్పుడూ లేనటువంటి పెద్దపుల్లి సంచరిస్తున్నట్లు సమాచారం అందడంతో ప్రతి ఒక్కరు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కువగా ఈ ప్రాంతంలో కొబ్బరి తోటలు, జీడితోటలు ఉండడం వలన పశువులు తోటల్లో కట్టడమే కాకుండా తాము కూడా తోటలో ఉంటున్నామని ఎప్పుడు ఏమి జరుగుతుందోనని భయంతో గడుపుతున్నారు అధికారులు పెద్దపులి ఈ ప్రాంతంలో లేదు అని సమాధానం ఇచ్చేంత వరకు తాము భయంతో గడపాల్సి వస్తుందని పలువురు పేర్కొంటున్నారు.

## అతి త్వరలో ఫార్మసీ కౌన్సెలింగ్

### సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ



**విజయవాడ,అక్టోబరు28, ప్రభాతవార్తప్రతినిధి:** ఫార్మసీ కళాశాలల అనుమతి పొడిగింపుకు ప్రభుత్వం అంగీకరించిందని సాంకేతిక విద్యాశాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఫార్మసీ విద్యా కోర్సుల కన్వీనరుగాను బాధ్యతలు నిర్వహిస్తున్న చదలవాడ నాగరాణి శనివారం మీడియాతో మాట్లాడుతూ కళాశాలల అనుమతిని పొడిగించిన నేప థ్యంలో బీఫార్మసీ,ఫార్మ్-డీ కోర్సుల అడ్మిషన్ షెడ్యూల్‌ను అతి త్వరలో విడుదల చేయనున్నామన్నారు. ఎంపిసి అభ్యర్థులకు తొలుత 5 రోజుల అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. బీ-ఫార్మసీ, ఫార్మ్-డీ కోర్సుల్లో ప్రవేశం పొందాలకునే అభ్యర్ధులు ఆన్‌లైన్లలో దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన ధృవీకరణ పత్రాలతో సిద్దంగా ఉండాలన్నారు. ఒకసారి కౌన్సిలింగ్ షేడ్యూల్ విడుదల అయిన తరువాత ఈ ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతుందన్నారు. ఈ విద్యా సంవత్సరం కొన్ని ఫార్మసీ కళాశాల అనుమతి పొడిగింపు విషయంలో ప్రభుత్వం నిర్ణయం ప్రకటించే విషయంలో కొన్ని సాంకేతికంశాలను పరిగణనలోకి తీసుకొంది. దీంతో ఫార్మశీ కళాశాలల పొడిగింపు అంశంపై పలు అను మానాలు వ్యక్తమయ్యాయి. ఈ క్రమంలో ప్రభుత్వం ఫార్మసీ కళాశాలల అనుమతి పొడిగింపుకు అంగీకరించింది. దీంతో ఫార్మసీ విద్యాకోర్సుల్లో ప్రవేశానికి సంబంధించిన కౌన్సిలింగ్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు సాంకేతిక విద్యాశాఖ సన్నద్ధమవుతుంది.

## టెన్త్ పబ్లిక్ పరీక్షల ఫీజు షెడ్యూల్‌ను ప్రకటించిన ప్రభుత్వం

### అపరాధ రుసుం లేకుండా నవంబరు 10వ తేదీలోపు చెల్లించాలి

### రూ.500 అపరాధ రుసుముతో నవంబరు 30వరకు చెల్లింపునకు అవకాశం

**విజయవాడ,అక్టోబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో 2023-24 టెన్త్ పబ్లిక్ పరీక్షలకు ప్రభుత్వం పూర్వరంగం సిద్ధం చేస్తోంది. టెన్త్ పబ్లిక్ పరీక్షలకు ఫీజు షెడ్యూల్‌ను ప్రకటించింది.టెన్త్ తుది పరీక్షలకు ఈ నెల 28 నుంచి నవంబరు 10వరకు పరీక్ష ఫీజు చెల్లించేందుకు అవికాశం కల్పించింది. ఎపి ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకుడు దేవానంద రెడ్డి ఈ విషయాన్ని ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు.అపరాధ రుసుముతో రూ.50తో నవంబరు 16 వరకు, నవంబరు 22 వరకు రూ.200 అపరాధ రుసుం చెల్లింపుపై అవకాశం కల్పించింది.నవంబరు 30వరకు రూ.500 అపరాద రుసుం చెల్లింపుపై పదవ పబ్లిక్ పరీక్షలకు అవకాశం కల్పించింది. ప్రభుత్వ పాఠశాలలు,ఎయిడెడ్ స్కూల్స్,గుర్తింపు పొందిన హైస్కూళ్ల నుంచి విద్యార్ధుల వివరాలను నవంబరు 10లోపు పంపాలని ప్రధానోపాధ్యాయులు నవంబరు 10లోపు పంపించాలని దేవానందరెడ్డి ఉత్తర్వుల్లో స్పష్టం చేసారు.టెన్త్‌లో ఎన్‌రోలైన విద్యార్ధి డ్రాపవుట్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలల టెన్త్‌లో నూటికి శాతం ఫలితాలు సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## సిఎం జగన్‌పై ఉద్దేశ పూర్వకంగా టిడిపి, జనసేన నాయకులు

## విషం కక్కుతున్నారు: మాజీమంత్రి కొడాలి నాని



**విజయవాడ,అక్టోబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్‌పై ఉద్దేశ పూర్వకంగా టిడిపి,జనసేన నాయకులు,వారి అనుకూల సామాజిక మాధ్య మాలు కావాలనే విషంగక్కుతున్నాయని మాజీ మంత్రి కొడాలి వెంకట్రామయ్య ఆరోపించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ కర్నాటక రాష్ట్రంలో ఘోరరోడ్డు ప్రమాదం జరిగి 12మంది మరణించారన్నారు. సిఎం జగన్ వెంటనే స్పందించి మన రాష్ట్రానికి చెందిన మృతుల కుటుంబానికి అండగా నిలిచారన్నారు. ఆర్ధికంగా పరిహారం అందిస్తామన్నారు.అయితే వారు కర్నాటక వెళ్ళడం,అక్కడ కారు యాక్సిడెంట్‌లో మృతి చెందడం దురదృష్టకరమన్నారు. పవన్, చంద్రబాబు తాబేదారులు దీనికి మన ప్రభుత్వాన్ని బాధ్యులను చేస్తూ మాట్లాడటం, మృతుల కుటుంబాలను అవహేళన చేసేరీతిలో వ్యాఖ్యానించడం, ప్రచారం చేయడం దారుణమన్నారు.సిఎం జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో అన్ని వర్గాలకు పనులు కల్పించారన్నారు. అయితే కొన్ని పనుల్లో నిపుణులు పనుల కోసం బయటకు వెళ్లడం సహజామన్నారు. ఇందుకు ఎవ్వరు బాధ్యులన్నారు.చంద్రబాబు కాలంలో వేల సంఖ్యలో కార్మికులు ఊళ్లు విడిచిపోయారన్నారు.వారి పనులేక వెళ్లారంటే నమ్మాలన్నారు.సాధారణంగా వ్యవసాయ పనుల్లో నిపుణులు ఆయా రాష్ట్రాలకు వెళ్తారన్నారు.ఖమ్మం జిల్లా నుంచి ప్రతి రోజు విజయవాడకు వస్తారన్నారు. ఒడిశా నుంచి ఉత్తరాంధ్రకు,కర్ణాటక నుంచి ఆంధ్రప్రదేశ్‌కు, రాజస్తాన్, ఉత్తరప్రదేశ్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు కూడా వలస వస్తారన్నారు. కర్ణాటకకు వెళ్లిన కార్మికుల మరణం నిజంగా దురదృష్ట కరమన్నారు. దీనికి సిఎం జగన్ ఎలా బాధ్యులవుతారన్నారు. టిడిపి, జనసేన పిచ్చి కూతలు వేయడం,రాతలు రాయించడం మానుకోవాలన్నారు. టిడిపి ఎంతగా దిగజారుతుందంటే శుభకార్యాలసందర్భంలో నాయకుల పలకరింపులు, సంస్కారానికి చిహ్నామనే విషయాన్ని విస్మరిస్తున్నారన్నారు.



శనివారం విశాఖలో ఎఎంసి పైలాన్ ఆవిష్కరిస్తున్న ఉపరాష్ట్రపతి ధన్కడ్

## ఎఎంసి పైలాన్ ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి

### ఘనంగా ఎఎంసి శతాబ్ది ఉత్సవాలు

**విశాఖపట్నం,అక్టోబరు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** భారత ఉపరాష్ట్రపతి జగదీష్ ధన్కడ్ ఆంధ్రా వైద్య కళాశాలకు చేరుకొని ముందుగా మొక్కలునాటారు. అనంతరం కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పైలాన్ ఆవిష్కరించారు. శనివారం నిర్వహించిన ఆంధ్ర వైద్య కళాశాల శత వసంతాల వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనతోపాటు రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు. వైద్యుల విరాళాలతో 20 కోట్ల రూపాయలతో నిర్మించనున్న క్లినికల్ అండ్ బయోమెడికల్ రీసెర్చ్ సెంటర్ భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఆంధ్ర వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన నాటి నుంచి నేటివరకు ఉన్న పరిస్థితుల ఛాయా చిత్ర ప్రదర్శనను ఆయన తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన సెషన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ, విదేశాల్లో స్థిరపడిన మూడు వేల మంది వరకు ప్రతినిధులు హాజరయ్యారు. కెజిహెచ్‌తో సహా పలు భవనాలను ఆధునీకరించారు. భారీగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ పర్యటనలో భాగంగా ఉపరాష్ట్రపతి ధన్కడ్‌కి ఐఎన్ఎస్ డేగాలో ప్రభుత్వం తరపున పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య వైద్య శాఖ మంత్రి విడదల రజని, నగర మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి, జిల్లా పరిషత్ అధ్యక్షులు సుభద్ర, రాజ్యసభ సభ్యులు జీవిఎల్ నరసింహారావు, సీఎం రమేష్, పార్లమెంట్ సభ్యులు బివీ సత్యవతి, ఎంవివి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున, వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ జె.నివాస్, జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ, డాక్టర్ టి.రవిరాజు, కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్ తదితర్లు పాల్గొన్నారు.

## విజయవాడ కేంద్రంగా మరో ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయం

**విజయవాడ, అక్టోబరు28, ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ కేంద్రంగా త్వరలో మరో ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయం ప్రారంభం కానుంది. విజయవాడలో ఇప్పటికే ఒక ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయం ఉన్న నేపథ్యంలో అదనంగా మరో కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు.ఈ విషయాన్ని విజయవాడ రీజినల్ పాస్ పోర్టు అధికారి శివహర్ష శనివారం తెలిపారు.ఈ కార్యాలయం రెండు,మూడు నెలల్లో ప్రారంభమవుతుందన్నారు. ప్రస్తుతం విజయవాడ బందరు రోడ్డులో విజయవాడ ప్రాంతీయ కార్యాలయం ఉంది.ఈ కార్యాలయానికి రోజుకు 2వేల అప్లికేషన్స్ వస్తున్నాయి.కోవిడ్ తరువాత పాస్‌పోర్టు అప్లికేషనుల సంఖ్య గణనీయంగా పెరిగింది. అక్టోబరు నెలవరకు ఈ ఏడాది మూడు లక్షల పాస్‌పోర్టులు జారీ చేసారు. పోస్టల్,పోలీసు శాఖల బాగస్వామ్యంతో పాస్‌పోర్టులు త్వరితగతిన అందజేస్తున్నామన్నారు. విజయవాడ రీజనల్ ఆఫీసు కేంద్రంగానే ఒకపై పాస్‌పోర్టు ప్రింటింగ్ ప్రారంభమవుతుందన్నారు.విజయవాడలో మరో కార్యాలయం ప్రారంభంకావడంవల్ల త్వరగా సేవలు అందుతాయన్నారు. విజయవాడ ప్రాంతీయ కార్యాలయంలో పాస్‌పోర్టులజారీలో జరుగుతున్నజాప్యం నివారణకు కేంద్ర ప్రభుత్వం అదనంగా మరో పాస్‌పోర్టు కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ కార్యాలయం ఏర్పాటుకు బందర్‌రోడ్డులోనే మరో భవనంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తుంది.

## నేడు 'కళ్లు తెరిపిద్దాం' : టిడిపి పిలుపు

**అమరావతి, అక్టోబరు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న జనగనాసురుడికి 'కళ్ల తెరిపిద్దాం' అంటూ తెలుగుదేశం పార్టీ పిలుపునిచ్చింది.. ఆదివారం రాత్రి 7 గంటల నుంచి 7.05 గంటల మధ్యలో కళ్లకు గంతలు కట్టుకుని ఇళ్ల వద్దే బాల్కనీ, వీధులు, వాకిళ్లలోకి వచ్చి టిడిపి అధినేత చంద్రబాబుకు మద్దతుగా 'నిజం గెలివాలి' అని నినదించాలని పార్టీ శ్రేణులు పేర్కొన్నారు.దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్‌మీడియాలో షేర్ చేయాలని పార్టీ వర్గాలు కోరారు.

## నేడు బీదర్-యశ్వంత్‌పూర్ రైలు ప్రారంభం

**గుంతకల్లు, రైల్వే, అక్టోబరు 28 ప్రభాతవార్త:** రాయలసీమ జిల్లాల మీదుగా బీదర్-యశ్వంతపూర్-బీదర్‌ల మధ్య కొత్తగా మంజూరు చేసిన వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును ఆదివారం బీదర్ నుంచి ప్రారంభించనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బీదర్‌నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 07020 ప్రారంభోత్సవ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు ఈ నెల 29న ఆదివారం సాయంత్రం 4:00 గంటలకు బీదర్ నుంచి బయల్దేరి హమ్నాబాద్ 5:00/01, కమలాపూర్ 5:30/31, గుల్బర్గా 07:10/11, షహాబాద్ 07:30/31, వాడి రాత్రి 08:05/10, యాద్గీర్ 08:31/32, రాయచూర్ 09:48/50, మంత్రాలయం రోడ్ 10:13/15, గుంతకల్లు 11:30/35, అనంతపురం అర్ధరాత్రి 12:39/40, ధర్మవరం తెల్లవారుజామున 03:35/40, హిందూపురం 3:48/49, గౌరిబిదనూరు 04:10/11, యలహంక 06:00/02, యశ్వంతపూర్‌కు ఉదయం 07:00 గంటలకు చేరుకుంటుంది.


CSB Bank
Trusted Heritage Smart Future

PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 6th November2023 at 10.30 AM. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No of Acc. | Bal Outstanding as on 26-10-2023 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | NIDADAVOLU | KATREDDY SUBRAHMANYAM | 7506596 | 1 | 730975.08 | 157.8 |
| 2 | NIDADAVOLU | MUPPIDI SATISH | 7670915 | 2 | 212610.02 | 46.4 |
| 3 | NIDADAVOLU | PRATTIPATI AMRUTHAVALLI | 7641159 | 1 | 18323.5 | 4 |
| 4 | ELURU | BALAM SITA VARALAKSHMI | 7373105 | 1 | 373244.51 | 88.6 |
| 5 | ELURU | BANDARU SITARAMUDU | 7425646 | 1 | 244289.45 | 58 |
| 6 | ELURU | BANGARU ANIL BABU | 7669743 | 2 | 397006.14 | 95.2 |
| 7 | ELURU | CHERUKURI ANUSHA | 7432849 | 9 | 3842167.9 | 938.1 |
| 8 | ELURU | ERUKULAPATI ARUNA | 7676706 | 2 | 1445412 | 344.7 |
| 9 | ELURU | KAKILETI TARAKA RAMA RAO | 7622538 | 1 | 163773.7 | 39 |
| 10 | ELURU | KOLUSU VENKATA SAI KRISHNA | 7473707 | 1 | 869906.74 | 195.5 |
| 11 | ELURU | LANKA VEERA VENKATA KISHORE | 7453620 | 1 | 154711.98 | 36 |
| 12 | ELURU | MERUGU SWATHI | 7457251 | 1 | 217843.84 | 52.2 |
| 13 | ELURU | PASARI RANI SINGH | 7470921 | 1 | 993534.93 | 226 |
| 14 | ELURU | PASUPULETI PRASAD | 7675630 | 2 | 491621.49 | 117.4 |
| 15 | ELURU | RAYAPALLI PEDDIRAJU | 7619273 | 1 | 330467.24 | 79.4 |
| 16 | ELURU | SHAIK SHABUDDIN | 7539272 | 1 | 311583.58 | 98.3 |
| 17 | ELURU | SURARAPU ANEESH | 7479068 | 1 | 102869.72 | 24.6 |
| 18 | ELURU | THUMATI SUJITHA A | 7369219 | 1 | 33320.04 | 8 |
| 19 | TADEPALLIGUDEM | BADDIREDDY SURIBABU | 7676047 | 1 | 67576.53 | 14.6 |
| 20 | TADEPALLIGUDEM | EDUPALLI KRISHNARAJU | 7378703 | 1 | 84936.57 | 18.3 |
| 21 | TADEPALLIGUDEM | EERISETTY PANDU VENKATA KRISHNA | 7456272 | 7 | 1516238.8 | 325 |
| 22 | TADEPALLIGUDEM | ERRINKI SATISH | 7362849 | 1 | 243610.92 | 52.5 |
| 23 | TADEPALLIGUDEM | GAJJARAPU MAHESH | 7474746 | 1 | 87528.7 | 19 |
| 24 | TADEPALLIGUDEM | GOBBILLA VENKATA NARAYANA | 7554758 | 1 | 329957.86 | 71 |
| 25 | TADEPALLIGUDEM | JUVVALA DINESH | 7629527 | 1 | 57213 | 12.6 |
| 26 | TADEPALLIGUDEM | MENDA VIJAYA NIRMALA | 7475784 | 2 | 421861.44 | 90.5 |
| 27 | TADEPALLIGUDEM | NAGIREDDY SURYA PRAKASH | 7668137 | 1 | 128970 | 28.2 |
| 28 | TADEPALLIGUDEM | NAGIREDDY TEJASWINI | 7669008 | 1 | 200393.24 | 43 |
| 29 | TADEPALLIGUDEM | NAGIREDDY UMA SHANKAR | 7666147 | 1 | 211389.5 | 46.5 |
| 30 | TADEPALLIGUDEM | NALLI MANIKYAMMA | 7671244 | 1 | 70343.58 | 15.1 |
| 31 | TADEPALLIGUDEM | NUNNA VENKATA SRINIVAS | 7623522 | 1 | 232213.19 | 50 |
| 32 | TADEPALLIGUDEM | PITTA PRASANNAKUMAR | 7669969 | 1 | 69929.66 | 15 |
| 33 | TADEPALLIGUDEM | VADITHE MURTHY V | 7418686 | 1 | 68210.5 | 15 |
| 34 | TADEPALLIGUDEM | YARLAGADDA RAJU | 7570750 | 1 | 44384.49 | 10.3 |
| 35 | AKIVIDU | BONDADA JAYARAJU | 7676178 | 1 | 32567.79 | 7 |
| 36 | AKIVIDU | DODDI JAGADEESH | 7515977 | 1 | 223109.06 | 48 |
| 37 | AKIVIDU | RATNALA NAVEEN KUMAR | 4592820 | 1 | 69798.26 | 15.1 |
| 38 | TANUKU | AYYESETTY AMMIRAJ | 7602555 | 1 | 589656.38 | 127 |
| 39 | TANUKU | CHELLANGI ARUN KUMAR | 7675446 | 1 | 162530.34 | 35 |
| 40 | TANUKU | IRINJALA DURGA PRASAD | 7665067 | 3 | 237208.76 | 50.4 |
| 41 | TANUKU | PIBOENA BABJI | 7480548 | 1 | 67368.87 | 14.5 |
| 42 | DEVARAPALLI | KODAMANCHILI VEERAPRASAD | 7654561 | 1 | 13450.95 | 3 |
| 43 | NARASAPUR | CHELLABOINA DURGA | 4587781 | 2 | 163264.52 | 35 |
| 44 | NARASAPUR | GANNAVARAPU S M SATHWIK | 4594623 | 1 | 121249.5 | 26.1 |
| 45 | NARASAPUR | GUBBALA REDDIYYA | 7672014 | 3 | 364962.17 | 78.8 |
| 46 | NARASAPUR | KORLAPATI KRANTHI RAM | 7636637 | 1 | 255509.48 | 55 |
| 47 | NARASAPUR | YANDRA NARASIMHA KUMAR | 4593297 | 1 | 41873.08 | 9 |
| 48 | VEERAVASARAM | KONDAPALLI NAGA VEERA BRAHMAM | 4683874 | 1 | 137037.89 | 32.7 |
| 49 | VEERAVASARAM | MUSINANI PRASAD | 4687684 | 1 | 155438.39 | 34.7 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in

Authorised Officer
CSB Bank

WEST GODAVARI 29 October 2023

# ఆంధ్రప్రదేశ్‌పై కరవు మేఘాలు

**మంజుల,రఘునాధ**

అప్పులోడు అడగొచ్చే,,,, చేతికి చిప్పవచ్చే,,,అటూ ఓ కవి రాసిన కరవు పాట ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో కరవు పరిస్థితి స్పష్టం చేస్తుంది. గతంతో సస్యశ్యామలంగా ఉన్న పలు ప్రాంతాలు ఈ ఏడాది కరవు పీడిత ప్రాంతాలుగా మారాయి. ఆంధ్రలో 679 మండలాల్లో సుమారు 315 మండలాల్లో కరవు తాండవిస్తోంది. వాస్తవానికి గత ఏడాది వర్షాకాలంలో భారీగానే వర్షాలు పడ్డాయి, దాదాపుగా అన్ని రిజయర్వాయర్లు నిండు కుండగా మారాయి. అయితే నీటి నిర్వహణ సక్రమంగా లేకపోవడం వల్ల కరవు పరిస్థితులు ఏర్పడ్డాయి. రాష్ట్రంలో అన్నదాతగా గుర్తింపు పొందిన ఉభయ గోదావరి జిల్లాలో సైతం కరవు పరిస్థితులు కనిపిస్తున్నాయి. గత సెప్టెంబరు నెలలో వేల టిఎంసీల నీటిని ధవళేశ్వరం బ్యారేజీ నుంచి సముద్రంలోకి వదిలారు. తెలంగాణలోని కాళేశ్వరం ప్రాజెక్ట్ నుంచి భారీగా నీటిని వదలడంతో ఆ ప్రభావం పోలవరం ప్రాజెక్ట్ కాఫర్ డ్యామ్‌పై పడింది. దీనితో తూర్పుగోదావరి, అల్లూరు జిల్లాలోని పలు మండలాలు ముంపునకు గురయ్యాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అయితే ఈ వరద నీటిని వడిసిపట్టుకోవడంలో అధికారం యంత్రాంగం పూర్తిగా విఫలం అయింది. ఇక రాయలసీమ పరిస్థితి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అన్నమయ్య ప్రాజెక్ట్ దెబ్బతిని గేట్టు కొట్టుకుపోవడంతో రైతులకు భారీ నష్టం కలిగింది. ముఖ్యంగా పలు ప్రాజెక్టల నిర్వహణ విషయంలో శ్రద్ద చూపించకపోవడంతో ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ విషయంలో అనంతపురంతో పాటు రాయలసీమకు చెందిన పలు మండలాల రైతులు పోరాటం చేస్తున్నా పట్టించుకునే వారు లేకుండా పోయారు. ఈ ఏడాది రాయలసీమలో తీవ్ర క్షామ పరిస్థితులు కనిపిస్తున్నాయి.కరవు కరాల నృత్యం చేస్తోంది. ఆరుగాలం పంటల సాగుచేసిన అన్నదాతలు విలవిలలాడుతున్నారు. వర్షాదార పంటలను సాగు చేసిన రైతులు ఆకాశం వైపుకు ఎదురు చూస్తూన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు డెడ్ స్టోరేజికి చేరింది. కెసి కెనాల్‌లో నీటి జాడ లేదు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో పరిస్థితి అగమ్యగోచరం. అదే విధంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కూడా వర్షాభావ పరిస్థితులు అన్నదాతను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. లక్షల ఎకరాలలో సాగు చేసిన పైరు చేతికందక రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తూన్నారు. రిజర్వాయర్‌లు కనీస నీటి మట్టానికి పడిపోయాయి. భూగర్బ జలాలు రోజు రోజుకో అడుగంటిపోతున్నాయి. కరవు ఘంటికలు మ్రోగాయి. అన్నదాతను ఆదుకోవాలనే ఆలోచనే పాలక పక్షానికి లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది జూన్ నుంచి అక్టోబర్ వరకూ కనీస వర్షపాతం కూడా లేక



రైతులు లబోదిబోమంటున్నారు. కడప,చిత్తూరు, అనంతపురం, కర్నూలు జిల్లాలలో ఖరీఫ్ సాధారణ సాగుతో పోలిస్తే సగటున 50 శాతం కూడా నమోదు కాలేదు. అన్నమయ్య జిల్లాలోని ఐదు వ్యవసాయ డివిజన్లని పరిధిలో 40 శాతం కూడా పైర్లు సాగు కాలేదు. వర్షాభావ పరిస్థితులతోనే దేశంలోనే ప్రసిద్ధిమదనపల్లెలో సాగు చేసిన టమోటా పైర్లపై పెద్ద దెబ్బపడి చరిత్రలోనే అత్యంత రేటు నమోదు కావడానికి కారణం అయింది.ఈ జిల్లాలో ఖరీప్‌లో సాధరణంగా పంట విస్తీర్ణ 47,881 హెక్టర్లా కాగా కేవలం 18,339 హెక్టార్లలో మాత్రమే సాగు చేసారు. వైఎస్ఆర్ కడప జిల్లాలో ఖరీఫ్‌లో వేరు శనెగ సాగు 5,740 హెక్టార్లలో సాగు చేయాల్సి ఉండగా కేవలం 4,303హెక్టార్లలో మాత్రమే సాగుచేసారు. ఈదారుణ పరిస్దితిలో జిల్లాలోని బుగ్గవంక,ఎగువ సగిలేరు, వానికొండ, ఎస్సార్ 1ఎస్సార్2 రిజర్వాయర్ సాగర్ ప్రాజెక్టు మైలవరం లాంటి తదితర ప్రాజెక్టులలో నీటిమట్టం పూర్తాగా డెడ్‌స్టోరేజ్‌కి చేరుకున్నాయి. అయితే బ్రహ్మంగారి మఠం, వెలుగళ్లు, పైడిపాల్లె. గండికోట రిజర్వాయర్లలో కేవలం 30శాతం మాత్రమే నీరు ఉంది, ఈ మేరకు సాగు చేసిన వరి పైరు గట్టుఎక్కే పరిస్థితి ఇబ్బందికరంగా ఉందని ఆయా గ్రామాలకు చెందిన రైతులు ఆవేదనవ్యక్తం చేస్తున్నా రు. కనీసం వరుణుడైనా కరుణించకపోతే తమ పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారుతుందని రైతులు కలత చెందుతున్నారు. దీన్నిబట్టిచూస్తే కడప అన్నమయ్య జిల్లాలలో వర్షాబావ పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.అలాగే రాయలసీమ రైతాంగానికి వరప్రసాదిని అయిన శ్రీశైలం ప్రాజెక్టుకు ఎగువ కృష్ణా బేసిన్ నుంచి వరద నీరు రాకపోవడంతో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతుంది. శ్రీశైలం ప్రాజెక్టు ఆధారంగానే ఉమ్మడి కర్నూలు, ఉమ్మడి కడప, ఉమ్మడి చిత్తూరు జిల్లాకు సాగు నీరు అందుతుండేది. ఒక్క కడప జిల్లాలోనే కేసి కాలువ కింద 90వేలఎకరాలల్లో పంటలను సాగు చేసేవారు. కృష్ణా జలాలు ఆశించినస్థాయిలో శ్రీశైలంకు చేరకపోవడంతో కేసి కాలువ కింద ఆయకట్టు వెలవెలపోతోంది. కర్నూలు జిల్లాలో కరువు పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయి. సాగు చేసిన పైర్లు గట్టు ఎక్కే పరిస్థితి కనిపించడం లేదు. సత్యసాయి జిల్లాలో కరువు పరిస్థితులు మరింత దారుణంగా ఉన్నాయి. మెత్తా నికి సీమ క్షామం ఈ ఏడాది దేశానికి పట్టేడు అన్నం పెట్టే అన్నదాతను అప్పుల ఊబిలోకి నెట్టనుంది. కడప జిల్లాలో 14 రిజర్వాయర్లు ఉండగా వాటి నీటి నిల్వసామర్థ్యం 88 టిఎంపిలు కాగా గండి కోటప్రాజెక్టు మినహా ఏ రిజర్వాయర్‌లోను కనీస నీటి మట్టం నిల్వలేదు. కేవలం 40 టిఎంసిల నీరు మాత్రమే అన్ని రిజర్వాయర్లలో నీరు నిల్వ ఉంది. ఫలితంగా అయా రిజర్వాయర్ల కింద పంటలు సాగు చేసేందుకు రిజర్వాయర్ల కింద ఆయకట్టు రైతులు ధైర్యం చేయలేక పోతున్నారు. రాయల సీమ జిల్లాలలో ఖరీఫ్ సీజన్‌లో 2.75 మీటర్ల మేర భూగర్బ జలాలు తగ్గిపోవడం పరిశీలిస్తే కరువు పరిస్దితులు ఎంత తీవ్రంగా ఉన్నాయే అర్థం చేసుకోవచ్చు. పాలకులు కరువు పరిస్థితులను అంచనా వేసేందకు పంట కోత ప్రయోగాలు చేపట్టి కరవు మండలాలుగా ప్రకటించి కరవు రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చేప్పక తప్పదు.గతంలో ఎన్నడూలేని విధంగా ఈ ఏడాది కరవు తీవ్రరూపం దాల్చింది. కనీసం కరవు రైతుల పరిస్థితి గురించి ఇంతవరకూ పాలకులుఏమాత్రం పట్టించుకోకపోవడం రైతులు మరింత ఆందోళనకు గురౌతున్నారు. నాగార్జున సాగర్ నుంచి నీటిని కిందకు వదిలే పరిస్థితులు లేవు. దీనితో కృష్ణా, గుంటూరు జిల్లాలోని అనేక మండలాలు కరవు పీడిత ప్రాంతాలుగా మారాయి. దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో కరవు తాండిస్తున్నాఅక్కడి ప్రభుత్వాలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లును చేస్తున్నారు, కేంద్ర ప్రభుత్వం అధికార బృందాలను పరిశీలను రాష్ట్రాలకు పంపించినప్పుడు అక్కడి ప్రభుత్వాలు సమర్థవంతంగా నివేదికలు అందించి కేంద్రం నుంచి సహాయాన్నిపొందుతున్నాయి.అయితే ఇక్కడ అందుకు భిన్నమైన పరిస్థితి నెలకొని ఉంది. ఇప్పటికైనా సాగునీటి ప్రాజెక్టలలో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకుని పొలాలకు అంతరాయం లేకుండా నీటిని అందించే ప్రణాళికలు సిద్ధం చేయాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.గత సంవత్సరంలో భారీగానే వర్షాలు కురిసినా ఈసారి వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి, ఆగస్టు నెలలో 12 జిల్లాల్లో సగటు వర్షం కంటే 54శాతం తక్కువ వర్షం కురిసింది. ఉత్తర కోస్తాలో కూడా పరిస్థితి ఇదే విధంగా ఉంది. ఒకపక్క వర్షాలు కురియకపోగా,మరోపక్క రిజర్వాయర్లలో నీరు లేక పంటలు ఎండిపోయే పరిస్థితిఏర్పడింది. రుతుపవనాల సమయంలో వర్షాలు ఆశించిన మేరకు లేనిసమయంలో తుఫానుల వల్ల వర్షాలు కురిసే పరిస్థితి ఉంటుంది.ఈసారి అందుకు భిన్నంగా తుపానుల సమయంలో కూడా సరైన వర్షాలు కురియలేదు. నాలుగు రోజుల క్రితం బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం ప్రభావంవల్ల ఉత్తర కోస్తాతోపాటు దక్షిణకోస్తాకు కూడా భారీ వర్షాలు ఉంటాయని అంచనా వేశా రు అయితే అందుకు భిన్నమైన వాతావరణం నెలకొంది. వర్షాలు లేకపోగే వేసవిని తలపించే రీతిలోఎండలు కాయడంతో పైర్లు ఎండిపోతున్నాయి.కూలీలు వలసలు వెళ్లిపోతున్నారు. ఈ తరుణంలో ప్రభుత్వంఈరంగం సంక్షోభాన్ని గుర్తించి తగిన ప్రణా ళికలను సిద్ధం చేసి రైతాంగాన్ని ఆదుకోక పోతే ఉత్పత్తి రంగంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.●

నాగార్జున సాగర్ నుంచి నీటిని కిందకు వదిలే పరిస్థితులు లేవు. దీనితో కృష్ణా, గుంటూరు జిల్లాలోని అనేక మండలాలు కరవు పీడిత ప్రాంతాలుగా మారాయి. దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో కరవు తాండిస్తున్నాఅక్కడి ప్రభుత్వాలు ప్రత్యా మ్నాయ ఏర్పాట్లును చేస్తున్నారు, కేంద్ర ప్రభుత్వం అధికార బృందాలను పరిశీలను రాష్ట్రాలకు పంపించినప్పుడు అక్కడి ప్రభుత్వాలు సమర్థవంతంగా నివేదికలు అందించి కేంద్రం నుంచి సహాయాన్ని పొందుతున్నాయి. అయితే ఇక్కడ అందుకు భిన్నమైన పరిస్థితి నెలకొని ఉంది. ఇప్పటికైనా సాగునీటి ప్రాజెక్టలలో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించు కుని పొలాలకు అంతరాయం లేకుండా నీటి ని అందించే ప్రణాళికలు సిద్ధం చేయాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.గత సంవత్సరంలో భారీగానే వర్షాలు కురిసినా ఈసారి వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి, ఆగస్టు నెలలో 12 జిల్లాల్లో సగటు వర్షం కంటే 54శాతం తక్కువ వర్షం కురిసింది. ఉత్తర కోస్తాలో కూడా పరిస్థితి ఇదే విధంగా ఉంది. ఒకపక్క వర్షాలు కురియకపోగా,మరోపక్క రిజర్వాయర్లలో నీరు లేక పంటలు ఎండిపోయే పరిస్థితిఏర్పడింది. రుతుపవనాల సమ యంలో వర్షాలు ఆశించిన మేరకు లేనిసమయంలో తుఫానుల వల్ల వర్షాలు కురిసే పరిస్థితి ఉంటుంది.ఈసారి అందుకు భిన్నంగా తుపానుల సమయంలో కూడా సరైన వర్షాలు కురి యలేదు. నాలుగు రోజుల క్రితం బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం ప్రభావంవల్ల ఉత్తర కోస్తాతోపాటు దక్షిణకోస్తాకు కూడా భారీ వర్షాలు ఉంటాయని అంచనా వేశా రు అయితే అందుకు భిన్నమైన వాతావరణం నెలకొంది. వర్షాలు లేకపోగే వేసవిని తలపించే రీతిలోఎండలు కాయడంతో పైర్లు ఎండిపో తున్నాయి.కూలీలు వలసలు వెళ్లిపోతున్నారు.ఈ తరుణంలో ప్రభుత్వం ఈ రంగం సంక్షోభాన్నిగుర్తించి తగిన ప్రణాళికలను సిద్ధం చేసి రైతాంగాన్ని ఆదుకోక పోతే ఉత్పత్తి రంగంపై తీవ్రప్రభావం చూపేఅవకాశం ఉంది.

---

విశ్లేషణ

మధ్యప్రదేశ్

# కూటమిలో బీటలు!

**ఎ.వి.వి ప్రసాద్**

బిజెపికి జాతీయ స్థాయిలో ప్రత్యామ్నాయంగా ఏర్పడిన 'ఇండియా' కూటమిలో అప్పుడే బీటలు మొదలయ్యాయా? అందుకు మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలే బాటలు వేస్తున్నాయా? అనే ప్రశ్నలకు అవుననే సమాధానమే లభిస్తుంది. నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగే ఐదు రాష్ట్రాలలో మధ్యప్రదేశ్ ఒకటి. ఇక్కడ బిజెపి అధికారంలో ఉన్నా, ఈసారి తప్పకుండా పూర్తి మెజారిటీతో అధికారంలోకి రావాలని కాంగ్రెస్ ఉవ్విళ్లూరుతోంది. ఇండియా కూటమిలో అతిపెద్ద పార్టీ అయిన కాంగ్రెస్‌కు అదే కూటమిలోని మరో రెండు పెద్దపార్టీలైన జనతాదళ్ (యు), సమాజ్‌వాది పార్టీ (ఎస్పీ)లు కూడా మద్దతునిస్తాయి గనుక గెలుపు ఇక నల్లేరుపై నడకలా సాగిపోతుందని కాంగ్రెస్ భావించింది. ఆ కూటమి ఏర్పడిన తర్వాత జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు ఇవే. అందువల్ల కూటమి ఎలాంటి ప్రభావం చూపనున్నదో అనే ఆలోచన కూడా చాలా మందిలో వచ్చింది.కూటమి ప్రభావం ఈ ఎన్నికలలో బాగా కనిపిస్తే, తర్వాత నాలుగైదు నెలల్లో వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కూడా అనుకూల ఫలితాలే లభిస్తాయనీ, తమకు విజయావకాశాలు మెరుగుపడతాయనీ ఆ పార్టీల నాయకులు కూడా భావించారు. కానీ పురిట్లోనే సంధికొట్టినట్లు కూటమి ఏర్పడిన నాలుగైదు నెలల్లోనే బీటలువారే సూచనలు కూడా కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ మిత్రపక్షాలలో ప్రధానమైన ఎస్పి, జెడి(యు) సీట్ల పంపకంలో తిరుగుబాటు స్వరం వినిపించడంతో అసెంబ్లీ ఎన్నికలలో ఈ పార్టీలు ఉమ్మడి అభ్యర్థులను నిలిపే అవకాశం కనిపించడం లేదు. నవంబర్ 17న జరిగే ఎన్నికలకు నామినేషన్ల ఘట్టం పూర్తి కావస్తున్నా 'మిత్ర'పక్షాల మధ్య ఏకీభావం కనిపించకపోవడంతో కాంగ్రెస్ మరోసారి గట్టి దెబ్బతినే అవకాశం ఉన్నదనే పరిశీలకులు భావిస్తున్నారు. మిత్రపక్షాలతో సీట్లు సర్దుబాటు కాకపోవడం ఒక తలనొప్పి అయితే, పార్టీలో అంతర్గతంగా కుమ్ములాటలు పెరిగిపోవడం కాంగ్రెస్‌కు మరో పెద్దతలనొప్పిగా మారింది. చివరి నిముషం దాకా అభ్యర్థులను మార్చడాన్ని బట్టి పార్టీలో అసంతృప్తులు ఏ స్థాయిలో ఉన్నాయో తెలుస్తోంది. ముఖ్యంగా 'ఇండియా' కూటమిలో వినిపిస్తున్న అపస్వరాలు భవిష్యత్తులో కాంగ్రెస్‌కుమరిన్ని సమస్యలు తేగలవని కూడా భావిస్తున్నారు. ఏ ఎన్నికలు వచ్చినా కలిసి పనిచేయాలని కూటమిలోని కాంగ్రెస్‌కు, ఇతర పార్టీలకు మధ్య ప్రారంభంలోనే అవగాహన కుదిరింది. అయితే మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో తమకు ఒక్కసీటు కూడా కేటాయించకపోవడం పట్ల ఎస్పీఅధినేత అఖిలేష్ యాదవ్ మండిపడుతున్నారు. రాష్ట్రంలోని మొత్తం 230 సీట్లలో ఒక్కటి మినహా మిగిలిన అన్ని చోట్ల కాంగ్రెస్ తన అభ్యర్థులను ప్రకటించింది.



కమల్‌నాథ్

దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన అఖిలేష్ తమ పార్టీ అభ్యర్థులను కూడా ప్రకటించారు.ఎస్పీకి ఐదు సీట్లు ఇస్తామని కాంగ్రెస్ తొలుత వాగ్దానం చేసింది. ఆ మేరకు ఆ రెండుపార్టీల మధ్య ఒక అవగాహన కుదిరింది కూడా. కానీ చివరికి 229 సీట్లలో కాంగ్రెస్ తన అభ్యర్థులను ప్రకటించింది. ఇందుకు ప్రధాన కారణం కాంగ్రెస్‌లోని నేతల ఒత్తిడులే. ఏ సీటు విషయంలోను నేతల నుంచి రాజీ ధోరణి కనిపించకపోవడంతో చివరికి వారికే టిక్కెట్లు ఇచ్చింది. కాంగ్రెస్ అగ్రనేతలు కమల్‌నాథ్, దిగ్విజయ్ సింగ్‌లు తమపార్టీ నేతలను చివరివరకు చుట్టూతిప్పుకొని చివరికి మొండిచేయి చూపారంటూ అఖిలేష్ చేసిన వ్యాఖ్య సంచలనం సృష్టించింది. ముందు ముందు ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ కూడా ఇదే పరిస్థితి ఎదుర్కొనవలసి వస్తుందని అప్పుడే హెచ్చరిక కూడా ఆయన చేశారు. కాంగ్రెస్ పిసిసి చీఫ్ అయిన కమల్‌నాథ్ ఇటు అభ్యర్థుల నుంచి, అటు అధిష్టానం నుంచి వచ్చే ఒత్తిడులు తట్టుకోలేక తప్పించుకు తిరుగుతున్నారని కూడా పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఇక జెడి(యు) కూడా ఎస్పీ తరహాలోనే కాంగ్రెస్‌ను నిశితంగా విమర్శిస్తోంది. కాంగ్రెస్ తమకు కూడా అటువంటి అన్యాయమే చేసిందనీ, అందువల్ల తాము కూడా స్వతంత్రంగా బరిలోకి దిగుతున్నామనీ ఆ పార్టీ అధినేత, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ ప్రకటించ డాన్ని బట్టి కూటమిలోని మరో పెద్దపార్టీ కూడా కాంగ్రెస్‌ను వ్యతిరేకిస్తున్నదనే అభిప్రాయమే వినిపిస్తోంది. కాంగ్రెస్‌కు మిత్రపక్షం కారణంగా మధ్యప్రదేశ్‌లో తన ఉనికిని చాటుకోవాలని భావించి కనీసం ఐదు సీట్లివ్వాలని జెడి(యు) కోరింది. తొలుత ఆ డిమాండ్‌ను కూడా కమల్‌నాథ్ ఆమోదించారు గాని, చివరికి జెడియుకు ఒక్క సీటు కూడా కేటాయించలేకపోయారు. దానితో తాము కూడా ఒంటరిగా పోటీ చేస్తామని నితీష్ ప్రకటించారు. అయితే ఎస్పీకి ఉన్న బలం మధ్యప్రదేశ్‌లో జెడి(యు)కు లేకపోవడంతో ఒంటరి పోటీవల్ల ఆపార్టీకి ఎలాంటి ప్రయోజనం ఉండదని పరిశీలకులు భావిస్తున్నారు. ఎస్పీకి మధ్య ప్రదేశ్‌లోని కొన్ని నియోజకవర్గాలలో బలమైన ఓటు బ్యాంకు ఉండడంతో రెండు,మూడు స్థానాల వరకు గెలుపొందే అవకాశాలున్నాయి. ఎస్పీ తొమ్మిది మంది అభ్యర్థులతో తొలుత జాబితా విడుదల చేసింది. తర్వాత మరో 24 స్థానాలకూ అభ్యర్థులను ప్రకటించింది. వాటిలో చాలా చోట్ల కాంగ్రెస్, ఎస్పీ అభ్యర్థులు ముఖాముఖి తలపడుతున్నారు. ఎస్పీ చీల్చే ఓట్ల వల్ల బిజెపికి మేలు జరుగుతుందనీ, కాంగ్రెస్ మరింత నష్టపోతుందనీ వినిపిస్తోంది. కూటమి వైఫల్యాలు ఇలా పెరిగితే జాతీయ ఎన్నికల్లో 'ఇండియా' ఏం ప్రభావం చూపుతుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఆ పార్టీల తీరు ఇలాగే ఉంటే, లోక్‌సభ ఎన్నికల్లో కూడా 'ఇండియా' కూటమి ఏమీ ప్రభావం చూపకపోవచ్చనే అభిప్రాయమే వినిపిస్తోంది. జెడియు, ఎస్పీ కూటమిలో లేనట్లయితే మిగిలిన పార్టీలు ఉన్నా ఎక్కువ ప్రభావం ఉండదనే అంటు న్నారు. ముందు ముందు ఈ పార్టీల వైఖరి ఎలా ఉంటుందో చూడాలి. ●

---


విశ్లేషణ

పాకిస్థాన్

# దశ తిరిగిందా!

**గన్ని మోహన్**

మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ గతవారం తిరిగి పాక్‌లోకి ప్రవేశించడంతో రాజకీయ కార్యకలాపాలలో ఒక్కసారిగా 'చురుకుదనం' వచ్చింది. నాలుగేళ్ల 'అజ్ఞాతవాసం' తర్వాత ఆయన మళ్లీ స్వదేశానికి రావడంతో ఆశ్చర్యమేమీ లేకపోయినా అప్పుడు ఎందుకు వెళ్లారు? ఇప్పుడెందుకొచ్చారు? అనే ప్రశ్నలే అందరిలో తలెత్తుతున్నాయి. ఎందుకంటే నాలుగేళ్ల క్రితం ఆయన లండన్ వెళ్లిపోయి చికిత్స కోసమంటూ చాలాకాలం ఉన్నారు. తర్వాత స్వస్థత చేకూరినా తిరిగిరాలేదు. లండన్‌లోనే ఉన్నారో, ఇంకెక్కడైనా వెళ్లారో కుటుంబ సభ్యులు, అంతరంగిక మిత్రులకూ మాత్రమే తెలిసి ఉండవచ్చు.దానికి ప్రధాన కారణం ఆయన బలవంతంగా అప్పుడు పాక్ నుంచి వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడడమే. గతంలో మూడుసార్లు ప్రధానమంత్రిగా ఉన్నా,దాని వెనుక సైన్యం మద్దతు బలంగా ఉండడంతో మళ్లీమళ్లీ అధికారంలోకి రాగలిగారు. చివరికి పదవిని కోల్పోయింది కూడా ఆ సైన్యం వల్లనే. అయితే, గతవారం తిరిగి లాహోర్‌కు వచ్చినపుడు కనిపించిన జనస్పందనను చూస్తే,ప్రజలలో ఆయనకు గలఆదరణ ఎంతమాత్రం తగ్గలేదనే అనిపిస్తుంది.ఆయన పునరాగమనంలో కూడా 'సైనికపాత్ర' ఉండవచ్చు. ప్రస్తుతం జైలులో ఉన్న తాజా మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు దీటైన నేత అవసరం ఉన్నందునే నవాజ్‌ను సైన్యం మళ్లీ రప్పించి ఉంటుందనే అభిప్రాయం అందుకే వినిపిస్తోంది. ఆయన వచ్చిన మూడురోజుల్లోనే కోర్టు నుంచి బెయిల్ లభించడం కూడా నాటకీయంగానే జరిగింది.'లయన్ ఆఫ్ పంజాబ్'గా పేరు తెచ్చుకున్న నవాజ్ షరీఫ్ రాజకీయాలలో 'ఎదురులేని మనిషి' అనిపించుకొన్నా, కొన్ని సందర్భాలలో సైనిక పాలకులకు తలొగ్గక తప్పలేదు. 2017లో సైన్యం ఆగ్రహానికి గురై ప్రధాని పదవిని కోల్పోవడం, తర్వాత అవినీతి కేసుల్లో శిక్షపడి లండన్‌కు వెళ్లిపోవడం బాహ్యంగా కనిపించే అంశాలే అయినా,తల్లి, భార్య చనిపోయినా ఆయన స్వదేశానికి రాలేకపోయారంటేనే అంతకుమించిన బలమైన కారణాలు ఇంకా ఏవో ఉంటాయనే అనిపిస్తుంది. ఆయన స్థాపించిన 'పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్' (పిఎంఎల్ఎన్) పార్టీ కూడా ఈనాలుగేళ్లుగా స్తబ్దుగానే ఉండిపోయింది. మూడుసార్లు ప్రధాని అయినా ఒక్కసారి కూడా పదవీకాలాన్ని పూర్తి చేయలేకపోయారు.ఆయన సోదరుడు షహబాజ్ ఒక సందర్భంలో సంకీర్ణ ప్రభుత్వానికి నాయకత్వంవహించినా, ఆయన కూడా పదవిని నిలుపుకొనలేకపోయారు. బెనజిర్ భుట్టో, హత్య తర్వాత ఆమె పార్టీ కూడా రాణించకపోవడం,మరో పెద్దపార్టీ లేకపోవడంతో పాక్ రాజకీయరంగంలో 'పెద్ద వెలితి' ఏర్పడింది.ఇప్పుడునవాజ్ తిరిగిరావడంతో ఆ వెలితి భర్తీ కావచ్చనే పరిశీలకులు భావిస్తున్నారు.సైన్యం2017లో నవాజ్‌ను పదవీచ్యుతిని చేసిన తర్వాత గత ఐదేళ్లలో ఐదుగురు ప్రధానమంత్రుల య్యారు. క్రికెట్‌స్టార్‌గా ఒకప్పుడు రాణించిన ఇమ్రాన్ ఖాన్ కూడా రాజకీయాల్లోకి వచ్చి ఓ కుదుపు కుదిపినా




నవాజ్ షరీఫ్

అవినీతి కుంభకోణాల ఊబిలో చిక్కుకొని ప్రస్తుతం జైలుశిక్ష అనుభవిస్తున్నాడు. తర్వాత సైన్యంతో నవాజ్ రాజీపడడం వల్లనే అతని తమ్ముడు షహబాజ్‌కు అధికారం లభించిందని భావించారు. రెండు తీవ్రమైన అవినీతి కేసుల్లో అరెస్టయిన నవాజ్ చికిత్స నిమిత్తం లండన్ వెళ్లిపోయినా,సైన్యంతో మంతనాలు సాగిస్తూనే ఉన్నారని, రాజీ కుదరడం వల్లనే తిరిగి సొంత గడ్డపైకి రాగలిగారనీ అంటున్నారు.గతంలో అల్-అజీజియా కేసులో ఆయనకు పడిన ఏడుసంవత్సరాల జైలుశిక్షను పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం సస్పెండ్ చేసింది. మరో రెండు అవినీతి కేసుల్లో ప్రత్యేక కోర్టులు ఆయనకు బెయిలు మంజూరు చేశాయి. దానితో ఆయన ఎన్నికల పోటీకి ఇక అడ్డులేదని పరిశీలకులు భావిస్తున్నారు. జనవరిలో జరిగే సాధారణ ఎన్నికల్లో మళ్లీ నవాజ్ ప్రభుత్వాన్ని రప్పించి ఇమ్రాన్‌ను శాశ్వతంగా జైలులో ఉంచడం సైన్యం ఎత్తుగడ అయి ఉండవచ్చు. ప్రస్తుతం అటువంటి సంకేతాలే కనిపిస్తున్నాయి. అధికారిక రహస్యాల వెల్లడి కేసులో కూడా ఇమ్రాన్ అరెస్టవడంతో ఆయనను విడుదల చేయడంగాని, బెయిలు ఇవ్వడంగాని జరగకపోవచ్చనే తెలుస్తోంది.తన నిర్బంధంపై ఆయన గత బుధవారం ఇస్లామాబాద్ హైకోర్టుకు అప్పీలు చేశారుగాని, ఆయనకు ఎలాంటి ఊరట లభించే అవకాశాలు లేకపోవచ్చు.గత సంవత్సరం ఏప్రిల్‌లో అవిశ్వాస తీర్మాణం ద్వారా ఇమ్రాన్ ప్రభుత్వాన్ని తొలగించడం, తర్వాత ఆయనకు జైలుశిక్ష విధించడంలో పాక్‌లో తీవ్ర అనిశ్చిత పరిస్థితి ఏర్పడిందనే చెప్పాలి. ఆపద్ధర్మ ప్రభుత్వం ఏర్పాటైన, షెహబాజ్‌ను నాయకత్వ పటిమ లేకపోవడం వల్ల అంతర్జాతీయంగా పాక్ మరికొన్ని సమస్యలు ఎదుర్కొనవలసిన పరిస్థితి కూడా ఏర్పడింది. ఈ దశలో నవాజ్ సైన్యంతో రాజీపడడం, ఎన్నికల కమిషన్ జనరి చివరిలోగా సాధారణ ఎన్నికలు జరుపుతామని ప్రకటించడంతో మళ్లీ రాజకీయ వాతావరణం వేడెక్కింది. అమెరికా కూడా నవాజ్ పట్ల సానుభూతితో ఉందని అంటున్నారు. ఇమ్రాన్ కంటే నవాజ్ ప్రధానిగా ఉంటేనే తనకు మేలని అమెరికా భావిస్తున్నట్లు న్యూయార్క్ పత్రికలు పేర్కొంటున్నాయి. ఈ కారణాలన్నింటిని వల్లనే నవాజ్ కోర్టు శిక్షల నుంచి తేలికగా బయటపడ్డారనీ, గతవారం ఆయనను హైకోర్టులో హాజరుపరచినప్పుడు కొద్ది నిమిషాలలోనే తేలికగా స్వేచ్ఛ లభించిందనీ తెలుస్తోంది. రెండు అవినీతి కేసులలో ఆయనకు పడిన శిక్షను కూడా హైకోర్టు సస్పెండ్ చేయడంతో ఆయనకు పూర్తి స్వేచ్ఛ లభించినట్లయింది. వచ్చే ఎన్నికల్లో నవాజ్‌పార్టీ పిఎంఎల్(ఎన్) విజయం సాధిస్తే సైన్యం చెప్పినమాట నవాజ్ వింటారో, లేక ఆయన చెప్పిన మాటను సైన్యమే వింటుందో చూడాలి. నాలుగోసారి ప్రధాని అయిన తర్వాతనైనా ఆయన పూర్తికాలం పదవిలో కొనసాగగలిగితే పాక్ రాజకీయం మారినట్లే అనుకోవాలి. ●


---

# ఆధిపత్య భావజాలం అంతరించడం అవసరం



సుంకవల్లి సత్తిరాజు

స్వేచ్ఛగా జీవించే హక్కును కాలరాయడం, కోట్లాది మంది విధిరాతలను తామే నిర్ణయించడం,తమ దురహంకారానికి, ఉన్మాదానికి, ఉద్వేగానికి అమాయకుల ప్రాణాలను బలిపెట్టడం, మానవ ప్రపంచంలో చోటు చేసుకుంటున్న వికృత నైజానికి పరాకాష్ఠ.నాగరిక ప్రపంచంలో ఆధిపత్యం కోసం ప్రజలను హింసించడం అత్యంత అనాగరికం.ఇప్పటికే ఈ ప్రపంచంలో ఎన్నోయుద్ధాలు జరిగాయి. రెండు మహాప్రపంచ సంగ్రామాలు మిగిల్చిన చేదు అనుభవాల ఫలితాలను ఇంకా మనం చవిచూస్తూనే ఉన్నాం. అయినా ఈ యుద్ధాల నుండి గుణపాఠాలు నేర్చుకోలేకపోయాం.మానవ కళేబరాల గుట్టల్లో విజయంకోసం శ్రమిస్తున్న యుద్ధోన్మాదులు వాస్తవం గ్రహించాలి. సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం తర్వాత ప్రచ్ఛన్న యుద్ధం పరిసమాప్తమైందని,ప్రపంచ శాంతి నెలకొంటుందని ఊహించాం.కానీ అమెరికా, రష్యాల ఆధిపత్య భావజాలం అంతరించలేదు. ప్రపంచానికి యుద్ధోన్మాద ముప్పు తొలగలేదు. రష్యా, ఉక్రెయిన్‌ల మధ్యకొనసాగుతున్న యుద్ధం ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం. రోజుల్లో ముగుస్తుందనుకున్న యుద్ధం గత ఇరవై నెలలుగా అప్రతిహతంగా కొనసాగుతున్నది. ఇప్పటికే ఈ యుద్ధంలో వేలాది మంది సైనికులు హతులయ్యారు. వందలాది మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు.ఎంతో మంది క్షతగాత్రులయ్యారు.ఇరువైపులా భారీనష్టం సంభవించింది. ఎక్కడ చూసినా ఆక్రందనలు.ఎక్కడ చూసినా పీనుగుల గుట్టలు, ఎక్కడ చూసినా కన్నీటి సుడిగుండాలు.మానవ రక్తం ఏరులైపారుతున్నది. అయినా చలనం లేని ప్రపంచం చోద్యం చూస్తున్నది. మా వరకూ రాదులే అనుకుంటూ మొద్దునిద్దుర నటిస్తున్నది. అమెరికా సారథ్యంలోని నాటో హుంకరింపులు, అణ్వాయుధ బలిమితో రష్యా కవ్వింపులు వెరసి ఉక్రెయిన్ రణక్షేత్రంలో రక్తపుటేరులను పారిస్తున్నది. ఎవరి ప్రయోజనాలు వారికి ముఖ్యం. యుద్ధాల వలన వినాశనమే తప్ప ప్రపంచానికి ఒరిగేదేమీ లేదు. గతించిన చరిత్ర మిగిల్చిన గాయాల నుండి గుణపాఠాలు నేర్వకుండావివిధ దేశాలు అహంకారంతో యుద్ధమేఘాలను సృష్టించి ప్రజలను భయోత్పాతానికి గురి చేయడం క్షంతవ్యం కాదు. చిరుచినుకులే పెనువానగా మారి, మహాప్రళయానికి దారితీసినట్టు వివిధ దేశాల మధ్యనెలకొన్న చిన్నచిన్న తగాదాలు యుద్ధానికి దారితీసే పరిస్థితులు ఏర్పడడం ఆందోళనకరం. గతమంతా రుధిరంతో తడిసిన నేలంతా యుద్ధాల వలనకలిగే విలయాలకు సాక్షీభూతం. అయినప్పటికీ యుద్ధంవైపే మానవ పయనం మరుభూమికి మరో దగ్గర దారిలా అగుపిస్తున్నది.అమెరికా దురహంకారానికి అప్పటి సోవియెట్ యూనియన్ అడుగడుగునా అడ్డుపడేది. ప్రపంచ దేశాల మెప్పుకోసం ప్రజాస్వామ్యంవైపు పరిపాలన అంటూ అప్పటిసోవియెట్ సారధి మిఖాయిల్ గోర్బచేవ్ తీసుకొచ్చిన సంస్కరణలు సోవియెట్ యూనియన్‌ను విచ్ఛిన్నం చేశాయి. బైపోలార్ వరల్డ్ విచ్ఛిన్నమై అమెరికా నాయకత్వంలో యూనిపోలార్ వరల్డ్ ఆవిర్భవించింది. అయినా అమెరికా,రష్యాల మధ్య విభేదాలు అంతం కాలేదు.ఆధిపత్యపోకడలు అంతరించలేదు.ఒకప్పటి తన భూభాగమైన ఉక్రెయిన్ నాటో కూటమిలో చేరాలని నిర్ణయించుకోవడాన్ని రష్యా జీర్ణించుకోలేకపోయింది. అమెరికా కుటిలనీతిని పరిపాలనా అనుభవం లేని జెలెన్‌స్కీ అర్థంచేసుకోలేదు.ప్రస్తుతంజరుగుతున్న ఉక్రెయిన్, రష్యాయుద్ధ బీభత్సం.ఈ యుద్ధంలో ఎవరు గెలిచినా నిజంగా ఓడింది ఉక్రెయిన్ మాత్రమే అవుతుంది. కుప్పకూలిన ఆర్థికవ్యవస్థ శిథిలమైన ఆకాశహార్మ్యాలు దెబ్బతిన్న ప్రజాజీవనం, ఇలా ఎటు చూసినా ఉక్రెయిన్ భారీమూల్యమే చెల్లించింది. ఉక్రెయిన్ పునర్నిర్మాణం ఇప్పట్లో సాధ్యంకాని పని. ఇకనైనా ప్రపంచం ఈ యుద్ధాలను నివారించాలి. నడుస్తున్నచరిత్రను ఒకసారి పరిశీలించుకోవాలి. ఉగ్రవాదం పేరుతో సామ్రాజ్య వాదకాంక్షతో ప్రస్తుతం ప్రపంచంలో చోటుచేసుకుంటున్న పరిణామాలను గమనించి అప్రమత్తంగా మెలగాలి. ప్రపంచంలో మరోబలమైన దేశం చైనా కూడా సామ్రాజ్యవాద కాంక్షతో చెలరేగిపోతున్నది.ప్రస్తుతం భారత్‌పట్ల చైనా ప్రదర్శిస్తున్న మొండివైఖరి ఆక్షేపణీయం. ఇరు దేశాల నడుమ యుద్ధం కనుక సంభవిస్తే కలగబోయే విపత్కర



పరిణామాలు కేవలం ఇరుదేశాలకే కాదు యావత్ ప్రపంచ మానవాళి మనుగడకే శరాఘాతం.1956 నుంచి భారత్ చైనాల మధ్య సంబంధాలు క్షీణించడం ప్రారంభించాయి. భారత్,చైనా, మయన్మార్‌ల మధ్య కుదిరిన పంచశీల ఒప్పందానికి ఆరున్నరదశాబ్దాలు దాటింది.చైనాతో సత్సంబంధాలు మాత్రం నెలకొనలేదు. భారత్, చైనాల మధ్య సరిహద్దురేఖ వాస్తవాధీన రేఖను చైనా గౌరవించదు. చైనా కన్ను సియాచిన్ గ్లేసియర్‌పై ఉంది. లడఖ్‌లో చైనా కవ్వింపులు దేనికి సంకేతం? భారత ఈశాన్య రాష్ట్రాలపై చైనా కన్నుపడడం ఆక్షేపణీయం. అందువలనే భారత్ చైనా పట్ల కఠిన వైఖరి అవలంభిస్తున్నది. చైనా-మయన్మార్, ఇండియా, చైనాల మధ్య సంబంధాలు క్షీణించాయి. భారతదేశానికి, ఇతర దేశాలకు విదేశాంగ విధానాల్లో చాలా వ్యత్యాసం ఉన్నది. అంతర్జాతీయ ఒప్పందాలకు కట్టుబడి ఉండడం కూడా భారత్‌కు ప్రపంచంలో విశ్వసనీయత సంపాదించి పెట్టింది. అదే సందర్భంలో భారతదేశ శాంతి వచనాలు పరాయి పాలకులు అసమర్థతగా భావించారు. అయితేక్రమేపీ భారతదేశం కూడా ఈవాస్తవాన్ని గ్రహించి, దూకుడుగా ముందుకు సాగడం హర్షదాయకం.భారతదేశానికి ప్రతికూల పరిస్థితుల్లో కూడా ఇతర దేశాలవల్ల పీడించబడ్డ వారికి ఆశ్రయం కల్పించిన నేపథ్యం ఉంది. బంగ్లాదేశ్ విమోచనలో కీలక భూమిక పోషించడంలోనూ,టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామాకు ఆశ్రయం కల్పించడంలోను, అప్పటి పాలస్తీనా నాయకుడు దివంగత యాసర్ అరాఫత్‌కు మద్దతు నివ్వడంలోను,ఎల్.టి.టి.ఇ దాడుల నుండి శ్రీలంకను కాపాడటంలోనూ భారతదేశం పోషించిన పాత్ర శ్లాఘనీయం. అయితే ఈ చర్య వలన భారత్‌కు జరిగిన నష్టం భర్తీ చేయలేనిది. ఇటీవల ఇజ్రాయిల్‌పై హమాస్ జరిపిన దాడి అమానుషం.ఈ విషయంలో భారత్‌తోసహా పలుదేశాలు ఇజ్రాయిల్‌కు అండగా నిలబడ్డాయి.మనదేశ ప్రయోజనాలను సైతంపక్కన పెట్టి, బలహీన దేశాల పట్ల భారతదేశం చూపించిన ఔదార్యం చరిత్రకు అందని త్యాగాల సమాహారం. చైనా అండ చూసుకుని, రెచ్చిపోయిన నేపాల్, పాకిస్థాన్‌లు ఇప్పుడు భారతదేశాన్ని స్తుతించడం 'అందితే జుట్టు అందకపోతే కాళ్లు' అన్న చందంగా ఉంది. భారతదేశం అణ్వస్త్ర దేశమైనప్పటికీ, మొదటగా తాను ఏదేశం పైనా అణ్వస్త్రాలను ప్రయోగించబోనని భారత్ స్వీయనియంత్రణ విధించుకుంది. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ అడుగడుగునా భారత్ భద్రతకు ముప్పుగా మారిన పాకిస్థాన్‌తో ఎన్నో శాంతి ఒప్పందాలు కుదుర్చుకుంది.పాక్ పాలకులు అన్ని ఒప్పందాలను కాలరాస్తూ భారత్‌ను ఇబ్బందులకు గురిచేశారు. పంజాబ్ కాశ్మీర్‌లలో పాక్ దురాగతాలను చరిత్ర మరువరాదు. కాశ్మీర్ యువతను రెచ్చగొట్టి భారత్‌పై విద్వేషాలను రెచ్చగొట్టడం,జీహాద్ పేరుతో ఉగ్రవాదులను తయారు చేసి, ప్రజల ధన,మాన ప్రాణాలతో చెలగాటమాడిన పాక్ ప్రస్తుత పరిస్థితి అత్యంత ఘోరంగా ఉంది. దశాబ్దాల తరబడి భారత్‌లో ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తూ చైనాతో అంటకాగడం వలన పాక్‌కు ఒనగూడిన ప్రయోజనం శూన్యం. పాక్ తాను నాశనమైనప్పటికీ భారత్‌ను అన్ని రకాలుగా ఇబ్బంది పెట్టాలనిప్రయత్నించింది. ఇప్పుడు ఆ దేశ ప్రజలే పాకిస్థాన్‌ను భారత్‌లో విలీనం చేయాలని డిమాండ్ చేయడం గమనార్హం.కాగల కార్యం గంధర్వులే తీర్చినట్టుగా పాక్ ప్రజలే భారత్ వైపు నిలబడుతున్నారు. భారతదేశానికి పొరుగున ఉన్న శ్రీలంకలోకి అడుగుపెట్టాలని చైనా ప్రయత్నించింది. హిందూ సముద్ర జలాల్లో తిష్టవేసి భారత్ సమగ్రతను దెబ్బతీయాలని చైనా విశ్వ ప్రయత్నం చేసింది. శ్రీలంకను అప్పట్లో ముంచింది గతంలో ఎల్‌టిటిఇని అదుపుచేయాలనే నెపంతో శ్రీలంకలోకి అడుగుపెట్టడానికి యత్నించిన చైనాకు అప్పటి రాజీవ్ గాంధీ ప్రభుత్వం అడ్డుకట్ట వేసింది. రెండవ ప్రపంచ సంగ్రామం చివరిదశలో జపాన్ నగరాలైన హిరోషిమా నాగసాకి నగరాలు అణువిధ్వంసంతో అతలాకుతలమైపోయాయి. ఈనాటికీ అక్కడి ప్రజలు నాటి అణుయుద్ధ ప్రభావం నుండి కోలుకోలేదు.విధ్వంసం చేయడంసులభం. నిర్మాణమే కష్టం.గత ప్రపంచ యుద్ధాల అనుభవ సారాంశమిదే. ప్రస్తుత ప్రపంచ మనుగడ వివిధ దేశాల ముఖ్యంగా అగ్రరాజ్యాల విజ్ఞతపైనే ఆధారపడి ఉంది.సామ్రాజ్య విస్తరణకు, యుద్ధకాంక్షకు స్వస్తిచెప్పి, శాంతియుతమైన వాతావరణంలో సమస్యల పరిష్కారానికి నిష్పక్షపాతమైన, అరమరికలు లేని ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనాలి.యుద్ధతంత్రానికి స్వస్తి చెప్పి శాంతిమంత్రం జపించడమే ప్రస్తుత ప్రపంచసమస్యలకు,యుద్ధ నివారణకు ఏకైక సూత్రం. విద్వేషాలు రగిలి ఉన్మాదమే సామ్రాజ్యవాదమై గర్జిస్తే నింగినంటిన మానవఖ్యాతి మసకబారి మానవత్వం మోడుగామారుతుంది.గతకాలంలో జరిగిన యుద్ధఫలితాలు ప్రపంచానికి విషాదగేయాలను మిగిల్చాయి. చెడు ఫలితాలతో చేదు అనుభవాలను పాఠాలుగా నేర్పాయి. ఈ పాఠాలు గుణపాఠాలు కావాలి. భవిష్యత్తులో యుద్ధాలంటే భయోత్పాతం కలగాలి.ప్రపంచ శాంతి కోసం పాటుబడే మరో అంతర్జాతీయ వేదిక కావాలి. ●





# ఇజ్రాయెల్ దాడిలో హమాస్ వైమానిక దళాధిపతి హతం

## భూతలదాడులు పెరగడంతో హోరాహోరీ పోరు

**జెరుసలెం,అక్టోబరు 28:** హమాస్‌కు చెందిన వైమానిక దళ అధిపతి ఇస్సామ్ అబూ రుక్బే.. ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో హతమయ్యాడు. శుక్రవారం రాత్రి జరిగిన దాడిలో అతను చనిపోయినట్లు ఇజ్రాయెల్ పేర్కొన్నది. హమాస్ ఉగ్రగ్రూపుకు చెందిన డ్రోన్లు, ఏరియల్ వెహికల్స్, ప్యారాగ్లైడర్స్ ఏరియల్ డిటెక్షన్ సిస్టమ్స్‌ను అబూ రేక్స్ మేనేజ్ చేసేవాడని ఇజ్రాయిల్ మిలిటరీ పేర్కొన్నది. అక్టోబర్ 7వ తేదీన అబూ ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన భీకర రాకెట్ దాడిలో అబూ రుక్బే కీలక పాత్ర పోషించనట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. రుక్బే ఆదేశాల ప్రకారమే హమాస్‌కు చెందిన పారాగ్లైడర్లు దక్షిణ ఇజ్రాయెల్ భూభాగంలోకి వచ్చినట్లు ఐడీఎఫ్ తెలిపింది. తమ రక్షణ దళాల పోస్టుపై డ్రోన్లతో దాడి చేసింది కూడా రేక్బేవల్లే అని ఇజ్రాయిల్ పేర్కొంది. అక్టోబర్ 14వ తేదీన జరిగిన దాడిలో హమాస్ ఏరియల్ ఫోర్స్ కకుచెంది మాజీచీఫ్ మురాద్ అబూ హతమైనట్లు గతంలో ఐడీఎఫ్ పేర్కొన్న విషయం తెలిసిందే.

### 100 ఫైటర్ జెట్స్‌తో గాజాపై అటాక్

శుక్రవారం రాత్రి వంద ఫైటర్‌జెట్స్‌తో విరుచుకు పడింది. ఇజ్రాయెల్ హమాస్ టార్గెట్లను ధ్వంసం చేసింది. సుమారు 150 టార్గెట్లను పేల్చివేసినట్లు ఐడీఎఫ్ తెలిపింది. గాజాపై స్ట్రిప్‌పై ఇజ్రాయెల్ భీకర దాడి చేసింది. శుక్రవారంరాత్రి సుమారు 100ఫైటర్ జెట్‌తో అటాక్‌చేసినట్లు తెలుస్తోంది. హమాస్‌కు చెందిన వందలాది టార్గెట్లను ధ్వంసం చేశారు. సుమారు వంద ఫైటర్ జెట్స్‌తో అటాక్ చేశామని ఇజ్రాయెల్ ఎయిర్‌ఫోర్స్ ఆపరేషన్స్ బ్రి గేడర్ జనరల్ గిలాడ్ కీనన్ తెలిపారు. గాజా స్ట్రిప్‌లోఉన్న ఉత్తర భాగాన్ని ఇజ్రాయెల్ దళాలు లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తోంది. గ్రౌండ్ ఆపరేషన్‌కు చెందిన టెంపోను ఇజ్రాయిల్ ఆర్మీ పెంచుతున్నట్లు స్పష్టం మవుతోంది. భారీస్థాయిలో పేలుళ్లు జరిగినట్లు ప్రత్యేక్ష సాక్ష్యులు చెబుతున్నారు.వైమానిక దాడితో కమ్యూనికేషన్ వ్యవస్థలన్నీ దెబ్బతింటున్నాయి.

### 200 హెలికాప్టర్లతో ఇరాన్ యుద్ధ విన్యాసాలు!

ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం మధ్య ఇరాన్ సైన్యం 200 హెలికాప్టర్లతో యుద్ధ విన్యాసాలు ప్రారంభించింది. ఇరాన్ మీడియా ఈ సమాచారాన్ని ప్రపంచం ముందు వెల్లడించింది. మధ్య ప్రాచ్యంలో యుద్ధ భయాల మధ్యప్రణాళికా బద్ధంగా ఇరాన్‌కు చెంది. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ .. ఎస్ఫహాన్‌లో రెండు రోజుల సైనిక విన్యాసాలను ప్రారంభించారు. ఇఆర్ ఆర్మీ కమాండర్ ఒకరు ఇరాన్ ప్రభుత్వ మీడియాతో మాట్లాడుతూ' ఈ మాక్ డ్రిల్ వెనుక ఉన్న ఉద్దేశనయం ఇరాక్‌కున్న శత్రువులను హెచ్చరించడమేనని అన్నారు. ప్రస్తుతం ఇజ్రాయెల్ హమాష్ మధ్య యుద్ధంలో హమాస్‌కు ఇరాన్ బహిరంగంగా మద్దతు ఇస్తోంది.ఇరాన్ సైన్యం యుద్ధ విన్యాసాలు చేపట్టిన నేపథ్యంలో ఇరాన్ విదేశాంగ మంత్రి హోస్సేన్ అమీర్ అబ్దుల్లా హియాన్ ఒక ప్రకటన విడుదల చేసి, ఇజ్రాయెల్‌కు బహిరంగ హెచ్చరిక జారీ చేశారు.' గాజాపై ఇజ్రాయెల్ తన యుద్ధ నేరాలను ఆపకపోతే, ఆ దేశం ఇతర కూటములతో కూడా పోరాడవలసిన దుస్థితికిచేరుకుంటుందని, అప్పుడు ఆదేశం ఎదుర్కొబోయే పరిస్థితులను ఆపడం అసాధ్యమని హెచ్చరించారు. కాగా ఇరాన్ హెచ్చరికలు మూడో ప్రపంచ యుద్ధానికి దారితీసేలా ఉన్నాయని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### అతిపెద్ద ఆస్పత్రే కాదు.. హమాస్ ప్రధాన కార్యాలయమూ అదే: ఇజ్రాయెల్ ఆరోపణ

గాజాలోని అతిపెద్ద ప్రభుత్వ ఆస్పత్రి.. హమాస్ ఉగ్రవాద కార్యకలాపాలకు ప్రధాన కార్యాలయం గానూ ఉందని ఇజ్రాయెల్ ఆరోపించింది. ఉగ్రసంస్థ హమాస్ నెట్‌వర్క్‌ను నాశనం చేయడమే లక్ష్యంగా గాజాపై ఇజ్రాయెల్ భీకర వైమానిక దాడులకు పాల్పడుతోంది. పూర్తిస్థాయి భూతల దాడులకు సన్నాహకంగా కొన్ని రోజులుగా గాజాలోని లక్షిత ప్రాంతాలపై విరుచుకుపడుతోంది. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ సైన్యం ఐడీఎఫ్ కీలక విషయం వెల్లడించింది. గాజాలోనే అతిపెద్ద ప్రభుత్వ ఆస్పత్రి అయిన 'అల్-షిఫా' కేవలం హాస్పిటల్ మాత్రమే కాదని, అది హమాస్ ఉగ్ర కార్యకలాపాలకు ప్రధాన కార్యాలయంగా కూడా ఉందని ఆరోపించింది. దీనికి సంబంధించి నిఘా వర్గాల ఆధారిత ఓ యానిమేటెడ్ విడియోను ఎక్స్' వేదికగా విడుదల చేసింది.



ఆస్పత్రి భవనం కింద భూగర్భంలో ఓ నివాసం ఉన్నట్లు విడియోలో ఐడిఎఫ్ చూపించింది. గాజాలోని రహస్య ఉగ్రవాద స్థావరాలను బట్టబయలు చేస్తామని హెచ్చరించింది. మరోవైపు శుక్రవారం రాత్రి జరిపిన వైమానిక దాడుల్లో హమాస్ ఉగ్రవాది అబు రకాబా హతమైనట్లు ఇజ్రాయెల్ వెల్లడించింది. హమాస్ యుఎవిలు, డ్రోన్లు పారాగ్లైడర్లు, ఏరియల్ డిటెక్షన్, డిఫెన్స్‌కు అతడే బాధ్యత వహించినట్లు తెలిపింది. ఈ నెల 7న ఇజ్రాయెల్‌పై జరిపిన దాడి ప్రణాళికలో అబురకాబా పాలుపంచుకున్నాడని, పారాగ్లైడర్‌లతో ఇజ్రాయెల్‌లోకి చొరబడిన ఉగ్రవాదులకు సూచనలు ఇచ్చాడని పేర్కొంది. ఇజ్రాయెల్ పోస్టులపై డ్రోన్ దాడులకూ బాధ్యత వహించినట్లు ఆరోపించింది. ఇదిలా ఉండగా ఇంధనం, ఆహారం, విద్యుత్ కొరతతో అల్-షిఫా ఆస్పత్రిలో పరిస్థితులు దయనీయంగా మారాయి. వైమానిక దాడుల నుంచి ప్రాణాలు కాపాడుకునేందుకు గానూ పౌరులు పెద్ద ఎత్తున తరలివస్తుండటంతో ఆస్పత్రి కిక్కిరిసి పోయింది. ఇక్కడి ఇంక్యుబేటర్లలో ఉన్న శిశువుల విషయంలో ఎన్ఐసియు వైద్యులు ఆందోళన చెందుతున్నారు. ఇంక్యుబేటర్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోతే అనేకమంది శిశువులు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన చెందుతున్నారు. వెంటనే అవసరమైన వైద్య సామగ్రిని పంపించాలని, లేదా భారీ విపత్తు ఎదురవుతుందని అల్-షిఫా ఆస్పత్రి వైద్యుడు నాసర్ బుల్బుల్ అన్నారు.

### ఇజ్రాయెల్‌తో భూతల పోరుకు సిద్ధమే : హమాస్

గాజాపై భూతల దాడులకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్న ఇజ్రాయెల్.. ఆ దిశగా క్రమంగా ముందడుగేస్తోంది. కొన్ని లక్ష్యాలపై ఇప్పటికే దాడిచేసింది. అయితే, ఇజ్రాయెల్ దాడులను తిప్పికొట్టేందుకు తాము కూడా పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నామని హమాస్ తాజా ప్రకటించింది.' హమాస్ మిలిటరీ విభాగంలోని అల్ కస్సామ్ బ్రిగేడ్లు, ఇతర బలగాలు.. ఇజ్రాయెల్ దూకుడును ఎదుర్కొనేందుకు, ఆ దేశ చొరబాట్లును భగ్నం చేసేందుకు పూర్తిగా సిద్ధంగా ఉన్నాయి. నెతన్యాహు, అతడి సైన్యం గాజాలో ఎటువంటి విజయాన్ని సాధించలేరు' అని పేర్కొంది.

## ఒకే కుటుంబంలోని ఏడుగురు ఆత్మహత్య

### సూరత్‌లో విషాదం.., ముగ్గురు చిన్నారులు సైతం మృతి

### ఆర్థిక సమస్యలవల్లేనంటున్న పోలీసులు

**గాంధీనగర్, అక్టోబరు 28:** ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు ఆత్మహత్య చేసుకున్నారు. మృతుల్లో ముగ్గురు పిల్లలు కూడా ఉన్నారు. ఆ ఇంటిలో సూసైడ్ నోట్ లభించినట్లు పోలీసులు తెలిపారు. ఆర్థిక సమస్యల వల్ల ఈ కఠిన నిర్ణయం తీసుకుని ఉంటారని అనుమా నిస్తున్నారు. గుజరాత్‌లోని సూరత్‌లో ఈ సంఘటన జరిగింది. శనివారం ఉదయం అడాజన్ ప్రాంతంలోని అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నుంచి దుర్వాసన రావడాన్ని పొరుగువారు గమనించారు. తలుపుతట్టి బెల్ మోగించినప్పటికీ ఎవరూ స్పందించకపోవడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. కాగా, అక్కడకు చేరుకున్న పోలీసులు ఇంటి డోర్‌ను పగులగొట్టి లోనికి వెళ్లి చూశారు. అందులో నివసిస్తున్న కుటుంబం సామూహిక ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రహించారు. మృతులను 35 ఏళ్ల మనీష్ సోలంకి, 32 ఏళ్ల భార్య రీటా, పిల్లలు ఏడేళ్ల దిశ, అయిదేళ్ల కావ్య, మూడేళ్ల ఖుషాల్, మనీష్ తల్లిదండ్రులైన 65 యేళ్ల కాంతిలాల్ సోలంకి, 60యేళ్ల శోభనగా గుర్తించారు. కుటుంబంలోని ఆరుగురు వ్యక్తులు విషం తాగి చనిపోగా మనీష్ ఉరివేసుకున్నాడు. ఆర్థికసమస్యల వల్ల ఆత్మహత్య చేసుకున్నట్లుగా రాసి ఉన్న నోట్, విషం బాటిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు ఫర్నీచర్ వ్యాపారంతోపాటు కాంట్రాక్టర్‌గా పని చేస్తున్న సోలంకి ఆ అపార్ట్‌మెంట్ బిల్డింగ్‌లో నాలుగు ఫాట్లు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. చాలా కాలంగా కుటుంబంతో కలిసి ఉంటున్న అతడు చాలా మందికి డబ్బులు అప్పుగా ఇచ్చినట్లు చెప్పారు. దీపావళి పండుగ సమీపిస్తున్నందున డబ్బులు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశాడని, వారు ఇవ్వకపోవడంతో తన కుటుంబ సభ్యులకు విషం ఇచ్చి తర్వాత ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు వివరించారు. అయితే ఆ ఫ్యామిలీ సామూహిక సూసైడ్‌కు కారణం ఏమిటన్నదానిపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## ఈజిప్టులో ఘోరం.. ఒకదాన్నొకటి ఢీకొన్న కార్లు, బస్సులు: 32 మంది మృతి





**కైరో,అక్టోబర్ 28:** ఈజిప్టులో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. రాజధాని కైరోనుంచి అలెగ్జాండ్రియా నగరాన్ని కలిపే హైవేపై పలు కార్లు ఒకదాన్నినొకటి ఢీకొన్నాయి. ఈఘటనలో కనీసం 32 మంది మృతి చెందగా మరో 63 మంది గాయపడినట్లు ఈజిప్టు ఆరోగ్యమంత్రిత్వశాఖ వెల్లడించింది. స్థానిక కాలమానం ప్రకారం. శనివారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది. రహదారిపై మూడు ప్యాసింజ్ బస్సులు, 10కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. దీంతో ఓ కారు నుంచి ఆయిల్ లీక్ అయి మంటలు చెలరేగాయి. చూస్తుండగానే అవి మిగతా వాహనాలకు వ్యాపించనట్లు అధికారులు వెల్లడించారు. మృతుల్లో పలువురు వాహనాల్లోనే సజీవదహనమైనట్లు తెలిపారు. సమాచారమందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయం చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషయమంగా ఉంది. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని అధికారులు ఆందోళ వ్యక్తం చేశారు. ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి.




## 51,000 మందికి నియామక పత్రాలను పంపిణీ చేసిన ప్రధాని

**న్యూఢిల్లీ,అక్టోబరు 28:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా కొత్తగా ప్రభుత్వ శాఖల్లోకి తీసుకున్న51,000 మందికి నియామక పత్రాలను పంపిణీ చేశారు. శనివారంనాడు వీడియో కాన్ఫరెన్స్ ద్వాఆర ఈ నియామక పత్రాలను ఆయన పంపిణీ చేశారు. రోజ్‌గార్ మేళా కింద ఇంత వరకు లక్షలాది మంది యువకులకు నియామక పత్రాలను అందజేసినట్లు ప్రధాని మోడీ ఈ సందర్భంగా మాట్లాడతూ అన్నారు. కొత్తగా ఉద్యోగాల్లో తీసుకున్న వారికి అభినందనలు తెలిపారు.కొత్తగా రిక్రూట్ అయిన వారితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని సంభాషించారు. గత ఏడాది అక్టోబర్‌లో రోజ్‌గార్ మేళా ప్రారంభమైంది. కేంద్రం, ఎన్డీయే, బేజేపీ పాలిత రాష్ట్రాల్లో వీటిని ఆర్గనైజ్ చేస్తున్నారు. ఇంతవకు లక్షలాది మంది యువకులకు ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు.

ఈ రోజు 50,000 మందికి పైగా ఉద్యోగాలు ఇచ్చాం. ఏటాదీపావళి పండుగ వస్తుంటుంది. ఈరోజు 50 వేలకుపైగా కుటుంబాల వారు ఈ నియామకపత్రాలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా దీపావళి పండుగకు ఏమాత్రం తక్కువ కాద్ను అని ప్రధాని అన్నారు.

## గాజాపై ఇజ్రాయెల్ దాడికి వ్యతిరేకంగా ఓటింగ్.. భారత్ దూరం




**న్యూయార్క్,అక్టోబరు 28:** గాజాపై ఇజ్రాయెల్ చేస్తోన్న దాడికి వ్యతిరేకంగా ఐరాసలో ప్రవేశపెట్టిన తీర్మానంపై జరిగిన ఓటింగ్‌కు భారత్ గైర్హాజరైంది. హమాస్ ఉగ్రదాడితో ఇజ్రాయెల్ గాజాపై ప్రతిదాడులు చేస్తోంది. ఈ తీవ్ర ఘర్షణ వేళ మానవతా దృక్పథంతో తక్షణమే ఇరువర్గాల మధ్య సంధికి పిలుపునిస్తూ ఐక్యరాజ్యసమితిలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఎలాంటి అవరోధం లేకుండా గాజాకు మానవతా సాయం అందాలని అందులో పేర్కొన్నారు. అయితే ఈ తీర్మానంపై జరిగిన ఓటింగ్‌కు భారత్ దూరంగా ఉంది. దానిలో హమాస్ దాడి గురించి ప్రస్తావన లేకపోవడమే భారత్ గైర్హాజరీకి కారణంగా కనిపిస్తోంది. మొత్తం 40 దేశాల మద్దతుతో జోర్డాన్ ఐరాస అత్యవసర ప్రత్యేక సెషలో ముసాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టింది.పౌరుల రక్షణ చట్టపరమైన మానవతా బాధ్యతలను సమర్థించడయ పేరిట తీసుకువచ్చిన ఈ తీర్మానం ఆమోదం పొందింది. 120 దేశాలు ఈ తీర్మానానికి అనుకూలంగా ఓటు వేయగా, 14 దేశాలు వ్యతిరేకించారు.45 దేశాలు ఓటింగ్‌కు గైర్హాజరయ్యాయి. భారత్‌తో పాటు ఆస్ట్రేలియా, కెనడా, జర్మనీ, జపాన్, ఉక్రేయిన్,యూకే,ఓటింగ్‌కు దూరంగా ఉన్న దేశాల జాబితాలో ఉన్నాయి.జోర్డాన్ ప్రవేశపెట్టిన ఈ తీర్మాణంలో మిలిటెంట్ గ్రూప్ గురించి ఎలాంటి ప్రస్తావన లేదు. దీనిని అమెరికా తీవ్రంగా ఖండించింది. చెడును విస్మరించారంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఓటింగ్‌కు ముందు అమెరికా మద్దతుతో కెనడా ఈ తీర్మానానికి సవరణ ప్రతిపాదించింది. ఆ పేరాను తీర్మానంలో చొప్పించాలని కోరింది.' అక్టోబర్7న ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన దాడిని, పౌరులను బందీలుగా చేసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. అంతర్జాతీయ చట్టాలకులోబడి ఎటువంటి షరతులు లేకుండా బందీలను తక్షణమే విడుదల చేయాలి అని సవరణలో పేర్కొంది. ఆ ప్రతిపాదనకు భారత్‌తో సహా 87 దేశాలు అనుకూలంగా ఓటు వేశాయి. 55 దేశాలు వ్యతిరేకించగా.. 23 దేశాలు దూరంగా ఉన్నాయి. అయతే ఆ సవరణకు మెజార్టీ రాకపోవడంతో దానిని తీర్మానంలోకి తీసుకోవడం వీలుపడలేదు. ఈ మేరకు ఐరాస 78వ సాధారణ అసెంబ్లీ అధ్యక్షుడు డాన్నిస్ ఫ్రాన్సిస్ వెల్లడించారు.

అక్టోబర్ 7న జరిగిన ఉగ్రదాడి దిగ్భ్రాంది కలిగించింది. దానిని తీవ్రంగా ఖండిస్తున్నాం. మా ఆలోచనంతా బందీలుగామారి వారి గురించే ఎటువంటి షరతులు విధించకుండా ఆ తక్షణమ వాని విడుదల చేయాలని పిలుపునిస్తు న్నాం. ఉగ్రవాదం ప్రాణాంతకరమైంది. దానికి ఎలాంటి హద్దులు లేవు. ఇలాంటి ఉగ్రవాద చర్యలకు ఎలాంతి సమర్థన ఉండకూడదు. విభేదాలు పక్కన పెడదాం.ఉగ్రవాదాన్ని ఎమాత్రం సహించం అతాగే మానవతా సాయాన్ని స్వాగతిస్తున్నాం. దీనిని భారత్ కూడా తనవంతుసాయం అందించింది. శాంతి చర్చలకు అనుకూలమైన వాతావారణాన్ని సృష్టించే దిశగా కృషి చేయాలని కోరుతున్నాం. ఈ దిశగా సభ స్పష్టమైన సందేశాన్ని పంపుతుందని ఆశిసిస్తున్నాం అని ఐరాసలో భారత్ స్పష్టం చేసింది.

## గీతాప్రెస్ ట్రస్టీ బైజ్‌నాథ్ అగర్వాల్ కన్నుమూత

**లక్నో,అక్టోబరు 28:**గీతా ప్రెస్ ట్రస్టీ బైజ్‌నాథ్ అగర్వాల్ (90)కన్ను మూశారు. ఆయన 1950లో ఉత్తరప్రదేశ్ గోరఖ్‌పూర్‌లోని గల గీతా ప్రెస్‌లో ట్రస్ట్‌లో చేరారు. నగరంలోని సివిల్ లైన్స్‌లో గల హరిఓమ్‌నగర్ నివాసముంటున్న బైజ్‌నాథ్ అగర్వాల్ శుక్రవారం తుది శ్వాస విడిచారు. బైజ్‌నాథ్ అగర్వాల్ మృతిపై యూపీ సీంఎ యోగి ఆదిత్యనాథ్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన తన



ట్విట్టర్(ఎక్స్) ఖాతాలో ఇలా రాశారు. గోరఖ్‌పూర్‌లోని గీతా ప్రెస్ ట్రస్టీ బైజ్‌నాథ్ అగర్వాల్ మరణం విచారకరం. గత 40 సంవత్సరాలుగా గీతా ప్రెస్‌కు ధర్మకర్తగా బైజ్‌నాథ్ వ్యవహరించారు. ఆయన జీవితం ప్రజా సంక్షేమానికే అంకితమయ్యింది. శ్రీరాముడు తన పాదాల చెంత ఆయన ఆత్మకు చోటు కల్పించాలని వేడుకుంటున్నానని' అన్నారు.

## యుపిలో 50యేళ్లు దాటిన పోలీసులకు రిటైర్మెంట్




**లక్నో,అక్టోబరు 28:**పోలీసుల రిటైర్మెంట్ యూపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 50ఏళ్లు దాటిన పోలీసుల నిర్బంధ పదవీ విరమణ కోసం స్క్రీనింగ్‌కు సంబంధిం ఉత్తర్వులు వెలువడ్డాయి. 50 ఏళ్లు నిండిన పోలీసుల ట్రాక్ రికార్డును పరిశీలించి, తప్పనిసరి పదవీ విరమణ చేయనున్నట్లు అందులో పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన పోలీసుల జాబితాను నవంబర్ 30లోగా ఇవ్వాలని సంబంధిత అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.2023, మార్చి 31నాటికి 50 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న సిబ్బందికి తప్పని సరిగా పదవీ విరమణ కోసం స్క్రీనింగ్ ప్రక్రియను పూర్తిచేయాలని ప్రభుత్వం తన ఆదేశాలలో పేర్కొంది. 50ఏళ్లు పైబడిన పోలీసుల ట్రాక్ రికార్డును పరిశీలించిన తర్వాత, నిర్ణీత తేదీలోగా నిర్బంధ పదవీ విరమణ చేయాల్సిన పోలీసుల జాబితాను అధికారులు ప్రధానకార్యాలయానికి పంపించనున్నారు.తమ సర్వీసులో అవినీతికి పాల్పడినట్లు లేదా చెడు ప్రవర్తన ఉన్నట్లు తేలితే అతనిని రిటైర్ చేయనున్నారు. పోలీసుల స్క్రీనింగ్‌లో వారి వార్షిక కాన్ఫిడెన్షియల్ రిపోర్టును పరిశీలించనున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను మెరుగుపరిచే లక్ష్యంతో యోగి ప్రభుత్వం పని చేస్తోంది. కొన్నిరోజుల క్రితం పోలీసుశాఖ నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం లేని అధికారులు, ఉద్యోగులను తొలగించి, వారి స్థానంలో సమర్థవంతులైన వారికి బాధ్యతలు అప్పగించాలని సీఎం యోగి ఆదేశించారు.

## మాఫియా నేత ముక్తార్‌కు పదేళ్ల జైలు, రూ. 5 లక్షల జరిమానా

**ఘాజీపూర్ /లక్నో, అక్టోబరు 28:** మాఫియా నాయకుడి రాజకీయ నేతగా మారిన ముక్తార్ అన్సారీకి ఘాజీపూర్‌లోని ఎంపి-ఎమ్మెల్యే కోర్టు శుక్రవారం పదేళ్ల కారాగార శిక్ష విధించింది. దీంతోపాటు రూ. 5 లక్షల జరిమానాను అదనపు జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి అరవింద్‌కుమార్ విధించారు. అలాగే అన్సారీ ముఠా సభ్యుడైన సోనుయాదవ్‌కు అయిదేళ్ల జైలుశిక్షతోపాటు రూ. 2 లక్షల జరిమానా వేశారు. ఈ మేరకు ఘాజీపూర్ జిల్లా అదనపు ప్రభుత్వ న్యాయవాది నీరజ్ శ్రీవాస్తవ వెల్లడించారు. ఉపాధ్యాయుడైన కపిల్‌దేవ్‌సింగ్ హత్య, వ్యాపారి మీర్ హసన్‌పై హత్యాయత్నం ఘటనల్లో అన్సారీపై 2010లో కరండ పోలీసు స్టేషన్‌లో గ్యాంగ్‌స్టర్ల చట్టం కింద కేసు నమోదయింది.

## 18 మంది ప్రాణాలు తీసిన నరహంతకుడి మృతి

### 2రోజుల తర్వాత ఊపిరి పీల్చుకున్న స్థానికులు



**న్యూయార్క్,అక్టోబరు 28:** అమెరికాలో రెండు రోజుల క్రితం కాల్పుల ఘటనలో నిందితుడు రాబర్ట్ మృతి చెందాడు. అతడు ఆత్మహత్యచేసుకుని ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అమెరికాలోని మైన్ రాష్ట్రంలో ఇటీవ చోటుచేసుకున్న భీకర కాల్పుల ఘటన నిందుతుడు రెండు రోజుల తర్వాత శవమై కన్పించాడు. శుక్రవారం రాత్రి అతడి మృతదేహాన్ని పోలీసులు గుర్తించి ధ్రువీకరించారు. దీంతో రెండు రోజుల గాలింపు ఆపరేషన్‌ను పోలీసు ముగించగా.. నిందితుడి మృతితో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం రాత్రి మైన్ రాష్ట్రంలోని లెవిస్టన్ కాల్పుల ఘటన చోటుచేసుకు విషయం తెలిసిందే. స్థానికంగా ఓ రెస్టారెంట్లో, టెన్‌పిన్ బౌలింగ్ వేదిక వద్ద జరిపిన కాల్పుల్లో కనీసం 18 మంది ప్రాణాలు కోల్పోయారు.13 గాయపడ్డారు. నిందితుడిని 40 ఏళ్ల రాబర్ట్‌కార్డ్‌గా గుర్తించారు. ఘటన తర్వాత రాబర్ట్ అక్కడి పరారయ్యాడు.దీంతో పోలీసులు అతడి కోసం గాలింపు చేపట్టారు. నిందితుడి వద్ద ఆయుధం ఉండటంతో మళ్లీ కాల్పులకు తెగబడే అవకాశం ఉందని పోలీసులు అనుమానించారు. లివిస్టన్ నుంచి లిస్బన్ వరకు ప్రజలు, వ్యాపారులు ఇళ్ల నుంచి బటయకు రావొద్దని అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. కాల్పుల సమయంలో నిందితుడి ఫోటోను విడుదల చేశారు. అతడు తుపాకీతో కన్పించాడు. దీంతో లెవిస్టన్, లిస్బన్ ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. రెండు రోజులు నిద్ర లేని రాత్రులు గడిపారు. ఈ క్రమంలోనే శుక్రవాం రాత్రి లిస్బన్‌లో ఓ రీస్లైకింగ్ సెంటర్ సమీపంలో ఓ వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు అతడు రాబర్ట్ కార్డ్ అని గుర్తిం బుల్లెట్ గాయాలతో మరణించనట్లు పోలీసులు తెలిపారు. అయితే, రాబర్ట్ అతహత్య చేసుకున్నాడా? అని మాత్రం స్పష్టత నివ్వలేదు. గతంలో కార్డ్ ఇదే రీసైక్లింగ్ సెంటర్‌లో కొంతకాలం పని చేసినట్లు పోలీసులు తెలిపారు. తాజా పరిణామాలపై మైన గవర్నర్ జానెత్ మిల్స్ స్పందిస్తూ రాబర్ట్ కార్డ్‌తో ఇక ఎవరికీ ముప్పు ఉండదని తెలిసి ఊపిరి పీల్చుకున్నాం అని అన్నారు. రాబర్ట్ గతంలో ఆర్మీ రిజర్వాయర్లు ఒక శిక్షణ కేంద్రలో ఆయుధ వినియోగ శిక్షకునిగా ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఇంతకు ముందు గృహహింస కేసులో అరెస్టయి విడుదలయ్యాడని, మానసిక సమస్యలతో వేసివిలో రెండు వారాలపాటు చికిత్స పొందాడని తెలిపారు.

## గురుద్వారాలో చోరీ చేశాడని వ్యక్తిని కొట్టిచంపిన స్థానికులు

**చండీగఢ్, అక్టోబర్ 28:** ఒక వ్యక్తి గురుద్వారాలో దొంగతనం చేసినట్లు జనం ఆరోపించారు. ఈ నేపథ్యంలో అతడిని కట్టేసి కొట్టి చంపారు. పంజాబ్‌లోని మోగా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అక్టోబర్ 16న గురుసర్ మడి గ్రామానికి చెందిన కరమ్‌సింగ్‌ను కొందరు గ్రామస్తులు ఆసుపత్రిలో చేర్చారు. స్థానిక గురుద్వారాలో చోరీకి పాల్పడి పారిపోతుండగా తీవ్రంగా గాయపడినట్లు చెప్పారు. ఆ యువకుడు చికిత్స పొందుతూ మరణించాడు. అయితే గ్రామపెద్దలు, స్థానికుల ఒత్తిడితో కుటుంబసభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. కాగా, కరమ్‌సింగ్ మరణించిన పది రోజుల తర్వాత అతడిని కట్టేసి దారుణంగా కొట్టిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. స్థానికంగా ఇది కలకలం రేపింది. ఈ నేపథ్యంలో ఆ యువకుడి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

దీంతో ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. మరో 16 మంది పేర్లను కూడా చేర్చి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

## రాజస్థాన్‌లో రూ.200కోట్లకు పైగా ఎన్నికల ఉచితాలు స్వాధీనం




**జైపూర్, అక్టోబరు 28:** రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 25న జరగనున్నాయి. ఈ నేపథ్యంలో పోలీసులు తనిఖీలను ముమ్మురం చేశారు. మూడు వారాల్లో సుమారు రూ.200 కోట్లకుపైగా ఎనణఇకల ఉచితాలకు సంబంధించిన డబ్బు, మద్యం, బంగారు ఆభరణాలు వంటి వాటి స్వాధీనం చేసుకున్నారు.

మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చిన అక్టోబర్ 9నుంచి రాజస్థాన్ పోలీ సులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఐటీ వికాస్ కుమార్ నేతృత్వంలో 12 మంది అధికారుల బృందాలతో స్టోర్మ్ క్లబ్‌ను' ఏర్పాటు చేశారు.



# కామెంట్ ప్లీజ్

ఎన్నికలకు ఇంకా చాలా నెలలు గడువుంది. మీకు నో బీపీ సార్.
ప్రభాతవార్త
నరసాపురం

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## నూకాలమ్మ ఆలయంలో చండీ హోమం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణంలోని శ్రీనూకాలమ్మ వారి ఆలయంలో శనివారం 56వ చండీ హోమం, మహాపూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటి చైర్మన్ రాజాన సత్యనారాయణ – రామలక్ష్మి దంపతులు, ఆలయ కమిటి సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా బాలాత్రిపుర సుందరీ పీఠం ప్రతినిధి ఈమని శశికుమార్ మాట్లాడుతూ ఆలయ నిర్మాణం పూర్తయిన తర్వాత 56 నెలలుగా ప్రతీ పౌర్ణమికి నిర్విఘ్నంగా చండీ హోమం నిర్వహించడం అమ్మ అపార శక్తికి నిదర్శనమన్నారు. శనివారంచంద్రగ్రహణం అయినప్పటికీ ప్రతీసారి సాయంత్రం వేళలో నిర్వహించే హోమాన్ని ఉదయం పూట పూర్తి చేశామన్నారు. నూకాంబిక సేవా బృందం సభ్యులు, గ్రామ భక్త మహాజనులు పాల్గొన్నారు.

## ప్రజల రక్షణకు భద్రతకు ఎందరో పోలీసులు అమరులయ్యారు

### రక్తదాన శిబిరంలో పశ్చిమ ఎస్పీ రవి ప్రకాష్



భీమవరం అక్టోబర్ 28 ప్రభాతవార్త : సమాజంలో ప్రజలకు రక్షణ, భద్రత కలిగించడానికి ఎందరో పోలీసులు అమరులయ్యారని పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ రవి ప్రకాష్ వారికి నివాళులర్పించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు సందర్భంగా శనివారం టౌన్ హాల్ లో పోలీసులు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రకాష్ రావు మాట్లాడుతూ అమరులయిన పోలీసులను స్మరించికోవడం అందరి బాధ్యత అన్నారు. ఇటీవల ఏలూరు జిల్లాలో వినాయక చవితి సందర్భంగా రాత్రిపూట జరుగుతున్న కార్యక్రమంలో కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలని తెలియజేసిన కానిస్టేబుల్ ను వెనుక వైపు నుంచి ఒక వ్యక్తి కర్రతో దాడి చేయడంతో ఆ కానిస్టేబుల్ మృతి చెందారని ఇటీవల జరిగిన సంఘటనను ఆయన గుర్తు చేశారు. ప్రమాదంలో ఉన్న వారికి రక్తదానం ద్వారా మరో కొత్త జీవితాన్ని ప్రసాదించ వచ్చునన్నారు. ప్రమాదాలకు గురైన వారికి ,రక్తహీనత కలిగిన వారికి, ఆపరేషన్ల సమయం లో , వ్యాధులు వచ్చిన వారికి రక్తం ఎంతో అవసరం అవుతుందన్నారు భీమవరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు రక్తం అందించడానికి భీమవరం ఆస్పత్రి ప్రతినిధులను ఆహ్వానించడం జరిగిందన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే వారిని వారికి చికిత్స అందించినట్లయితే వారి ప్రాణాలను కాపాడవచ్చునన్నారు. ఈ సందర్భంగా పోలీసులతో పాటు భీమవరం డివిజన్ లోని వివిధ కళాశాల విద్యార్థులు, ఆటో డ్రైవర్లు తదితరులు రక్తదానం చేశారు ఈ కార్యక్రమంలో భీమవరం డిఎస్పి శ్రీనాథ్, ప్రభుత్వ ఆసుపత్రి సూపర్ టెండెంట్ యం. వీరాస్వామి, సంఘ సేవకుడు చెరుకువాడ రంగ సాయి,పట్టణ సిఐలు అడబాల శ్రీనివాస్ ,గుత్తుల శ్రీనివాస్ లతో పాటు ఇతర సీఐలు, ఎస్సైలు పోలీసులు పాల్గొన్నారు .

## దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ చేతులు

### అందజేతకు రిజిస్ట్రేషన్ ప్రారంభం

ప్రభాతవార్త–ఏలూరు : అవసరత కలిగిన శారీరక వైకల్యము గల దివ్యాంగులకు కృత్రిమ చేతులు అమరిక అయితే ఎల్లెస్ మెడోస్ ప్రోస్థటిక్ హ్యాండ్ ఫౌండేషన్ వారి సహకారంతో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో దివ్యాంగులకు కృత్రిమ చేతులు తయారుచేసి ఉచితముగా ఇవ్వబడతాయని విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, సహాయ సంచాలకులు జిసిహెచ్. ప్రభాకర్ తెలిపారు. సదరు కృత్రిమ చేతులు తయారు చేయించుకోవడానికి సుమారు రు.36,000/–లు దాకా ఖర్చు అవుతుందని, అయితే వాటిని అధునాతన పద్ధతిలో తయారు చేయబడి, ఉచితముగా పంపిణీ చేయబడే ఈ శిభిరానికి, అవసరత కలిగిన దివ్యాంగులు అనగా మోచేయి క్రింద కనీసం నాలుగు అంగుళాలు చేయి గల దివ్యాంగులు మొబైల్ నెంబరు 72074 03150 నకు ఫోను చేసి రిజిస్ట్రేషన్ చేయించుకుని ఉచితముగా పొందాలని ఆయన కోరారు. అందువల్ల ఈ అవకాశాన్ని జిల్లాలోని అవసరత కలిగిన దివ్యాంగులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ప్రభాకర రావు కోరారు.

## చీఫ్ విప్పును కలిసిన అంబరీష్



నరసాపురం ప్రభాతవార్త :అక్టోబరు 25,వ తేదీ బుధవారం నరసాపురం రెవిన్యూ డివిజనల్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ఎం అచ్యుత అంబారీష్... మండలంలోని లిఖితపూడి గ్రామములో శనివారం జరిగిన పలు ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనటానికి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజును, మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచమును అందజేశారు. అనంతరం లిఖితపూడి గ్రామంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఇరువురు పాల్గొన్నారు.

## ఆర్డీవో అంబరీష్ కు అభినందన



ప్రభాతవార్త నరసాపురం : నరసాపురం నూతన ఆర్డీవోగా పదవీ బాధ్యతలు చేపట్టిన డాక్టర్ ఎం అచ్యుత్ అంబరీష్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి సభ్యులు మరియు రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ ఛైర్మెన్ మరియు రాష్ట్ర జనసేన – టీడీపీ సమన్వయ కమిటీ సభ్యులు బొమ్మిడి నాయకర్. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

## కొల్లేరు ప్రజలకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటా- మాజీ మంత్రి కామినేని



కైకలూరు అక్టోబర్ 28 (ప్రభాతవార్త) కొల్లేరు ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తాను అండగా ఉంటానని మాజీ మంత్రి, బిజెపి నాయకుడు డా. కామినేని శ్రీనివాస్ భరోసా ఇచ్చారు. మండలంలోని శృంగవరపాడు గ్రామంలో శనివారం డా. కామినేని బిజెపి, టిడిపి, జనసేన నాయకులతో కలిసి పర్యటించి,కమ్యూనిటీ హాల్ నందు సమావేశంలో ప్రజల యోగక్షేమాలతోపాటు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రథమంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ వడ్డి సాధికారిక కమిటీ కన్వీనర్ బలే ఏసురాజు ఆధ్వర్యంలో గ్రామస్తులు కామినేని శ్రీనివాస్ కి ఘన స్వాగతం పలుకుతూ టపాసులు పేల్చి, పుష్పాలతో ముంచెత్తారు. కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లి వరప్రసాద్ (బాబి), మాజీ సర్పంచ్,టిడిపి నాయకులు జయమంగళ సుబ్బరాజు, కొల్లి రాంబాబు, గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆహా...... వర్షం



# వర్షాభావంతో డెల్టా అతలాకుతలం

- రెండు నెలలుగా కానరాని చినుకు
- శనివారం పడిన భారీ వర్షం
- ఆక్వాకు వరికి కొబ్బరి అరటికీ మేలు
- కుక్కునూరు చాట్రాయి ప్రాంతాల్లో వర్షాభావం





ప్రభాతవార్త.... నరసాపురం : నరసాపురంలో శనివారం భారీ వర్షం కురిసింది. దాదాపు రెండు నెలల తర్వాత పడిన భారీ వర్షం ఇదే. వరదలు భారీ వర్షాలు తుఫానులు వచ్చే రోజుల్లో వడగాల్పులు వేయడం డెల్టా ప్రాంత ప్రజలను ఎంతో కలవర పెట్టింది. చవితి నుండి దసరా వరకు వర్షానికి ముఖం వాచిపోయి ఉన్నారు .ఎంతటి దారుణ వర్షాభావ పరిస్థితి గతంలో ఈ సీజన్లో ఎప్పుడూ లేదు .నవంబర్ నాటికైనా పరిస్థితి మెరుగుపడుతుందని రైతులు అంత ఆశతో ఉన్నారు .పగటిపూట ఉష్ణోగ్రత వర్షాలు లేకపోవడం పంటలకు గడ్డు కాలం దాపరించినట్లుగా అయింది కొబ్బరి వరికి చాపల చెరువులకు ఎంతో నష్టం వాటిల్లింది. శనివారం కురిసిన వర్షంతో చాలామంది ఆనందంతో నిండిపోయారు. వర్ష భావానికి గ్రహణంతో గండం వీడిందని రైతులు ఆనందం వెలిబుచ్చారు .కాలువ నీరు అధికారులు శ్రద్ధ తీసుకున్న తర్వాత మెరుగుపడిన శివారు ప్రాంత భూములకు నీటి ఎదురుగా చేలకు జరగాల్సిన నష్టం ప్పటికీ జరిగిపోయింది దీపావళి ముసురైన పడుతుందేమోనని అంతా ఆశగా ఉన్నారు వర్షాలు లేకపోవడం వల్ల చేపల చెరువుల్లో కూడా అనేక సమస్య ఎదురవుతున్నాయి ఆక్సిజన్ లెవెల్స్ పడిపోవడం డి ఓ రావడంతో చేపల చెరువుల రైతులు నష్టపోయారు చేతికి వచ్చిన దిగుబడి కాస్త ఆక్సిజన్ లోపంతో తేలిపోయాయి ఆకివీడు ఉండి లో సరి గణపవరం తదితర ప్రాంతాల్లో ఆక్వాకు భార్య నష్టం వాటింది.

## లిఖితపూడి లో 40 లక్షలతో సచివాలయం ప్రారంభం




నరసాపురం రూరల్. ప్రభాత వార్త :రాష్ట్రంలో అభివృద్ధి ,సంక్షేమంతో పాటు ఆరోగ్యానికి ప్రాధాన్యత ...రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ ముదునూరి ప్రసాద్ రాజు మండలంలో లిఖితపూడి గ్రామ సచివాలయం వద్ద శనివారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరు ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా గ్రామంలో రూ:40, లక్షలు ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులతో నిర్మించిన గ్రామ సచివాలయమును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి సంక్షేమం తో పాటు ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యతను కల్పిస్తున్నారని ఆయన అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోని లేనివిధంగా ఒక్క ఆంధ్రప్రదేశ్లో మాత్రమే జగనన్న సురక్ష కార్యక్రమంలో నిర్వహిస్తున్నామని తద్వారా పేద ప్రజలు ఆరోగ్యానికి పూర్తి బాధ్యతను ప్రభుత్వమే నిర్వహిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నరసాపురం ఆర్డీవో డాక్టర్ ఎం అచ్యుత అంబారీష్ మాట్లాడుతూ గ్రామాలో జరుగుచున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలకు ప్రభుత్వం స్పెషలిస్ట్ లైన డాక్టర్లను తీసుకువచ్చి ప్రజలకు ఖరీదైన వైద్య సదుపాయాలను అందిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.. అనంతరం ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, ఆర్డీవో డా: ఎం అచ్యుత అంబారీష్ కలిసి స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన పౌష్టికాహారం స్టాల్ ను పరిశీలించారు వారు తయారు చేసిన పదార్థాలను రుచి చూశారు. శిబిరంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ లో ప్రభుత్వ చీఫ్ విప్ దునూరు ప్రసాదరాజు బిపి టెస్ట్ను చేపించుకున్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్ శివప్రసాద్ యాదవ్, తాసిల్దార్ ఎస్ ఎం పాజిల్, జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ , వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, సర్పంచ్ పోతురాజు వరలక్ష్మి చిట్టిబాబు, ఎంపీటీసీ చిన్నం వెంకట్రావు , మండలపార్టీ అధ్యక్షులు దొంగ మురళీకృష్ణ ప్రజా ప్రతినిధులు జపాన్ జాన్ కెనడి పితాని మురళీకృష్ణ మైలా బత్తుల శ్రీను, పోలిశెట్టి గోపీనాథ్, తిరుమని కృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు.







## కనుల పండుగగా చిన్న వెంకన్న రథోత్సవం



ద్వారకా తిరుమల ప్రభాతవార్త :దేవదేవుని ఆశ్వీజ మాస తిరు కళ్యాణ మహోత్సవాలు లో భాగంగా శుక్రవారం సాయంత్రం ఏడు గంటలకు రథోత్సవ కార్యక్రమాన్ని ఆలయ అధికారులు అంగరంగ వైభవముగా నిర్వహించారు.ముందుగా రథాన్ని విశేష సుగంధ భరిత పుష్ప మాలికలతో, మామిడి తోరణాలు, అరటి బోధలు తో దేదీప్యమానముగా అలంకరించి మిరమిడ్లు గొలిపే విద్యుత్ దీప అలంకరణలతో అలంకరించారు.స్వామి అమ్మవార్లను రజిత వాహనంపై మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ తోడుకొని వచ్చి ముందుగా ఏర్పాటు చేసిన రథం పై ఉంచి పండితులు పూజలు నిర్వహించి వార్తలు ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం బ్యాండ్ మేళాలు, మంగళ వాయిద్యాలు,కోలాటం నృత్యాలు, పురవీధులలో



స్వామివారి రథోత్సవాన్ని అత్యంత వైభవముగా నిర్వహించారు. భక్తులు స్వామివారికి పండ్లు టెంకాయలు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.





## రాబోయే ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించడం తథ్యం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఎన్నికల ప్రణాళికలోని 99 శాతం వరకు హామీలు అమలు చేసిన ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. జంగారెడ్డిగూడెం గంగానమ్మ సెంటర్‌లో శనివారం రాత్రి జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. జంగారెడ్డిగూడెంలో 200వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన 8వ వార్డులో ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కంటే జగన్ ప్రభుత్వంలోనే చింతలపూడి నియోజకవర్గం, జంగారెడ్డిగూడెం పట్టణం గణనీయంగా అభివృద్ధి చెందిందన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలోని 175 అసెంబ్లీ స్థానాల్లో జగన్ చరిత్ర సృష్టిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ సభకు పట్టణ వైసీపీ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య అధ్యక్షత వహించారు.

## బ్రిటిష్ పా లకుల కు వ్యతిరేకంగా గళంబి నా కార్మిక వర్గం.



చింతలపూడి ప్రభాకర్ అక్టోబర్ 28: బ్రీ టీష్ పాలకులకు వ్యతిరేకంగా గళం విప్పిన భారత కార్మిక వర్గం మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి 104 వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా నిర్వహించాలని ఏఐటియుసి చింతలపూడి ఏరియా అధ్యక్షులు తొర్లపాటి బాబు పిలుపునిచ్చారు ఈరోజు స్థానిక సిపిఐ కార్యాలయం నందు ఏఐటీయూసీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది ఈ సమావేశానికి పి మల్లేశ్వరి అధ్యక్షత వంచగా తొర్లపాటి బాబు మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రానికి పూర్వమే ఏర్పడిన ఏఐటియుసి ఆనాడు కార్మిక హక్కుల తో పాటు భారతదేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని కోరిన ఏకైక కార్మిక సంఘం ఏఐటియుసి అని ఆనాడు కార్మిక వర్గాన్ని స్వతంత్ర పోరాటంలో భాగస్వాములు చేయడంలో ఏఐటియుసి కృషి ఎంతైనా ఉందని ఆనాడు సాధించుకున్న 44 కార్మిక చట్టాలను ఈనాటి మతోన్మాద బిజెపి ప్రభుత్వం వాటిని రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని ఈ లేబర్ కోడ్లను రద్దు అయ్యేంతవరకు కార్మిక వర్గం పోరాడాలని ఈనెల 31వ తేదీన ఏఐటీయూసీ104 ఆవిర్భావ దినోత్సవం దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు ఈనెల 31వ తేదీ స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద ఎఐటియుసి ఆవిర్భావ దినోత్సవం నిర్వహిస్తున్నామని దీనిని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు గంధం అంజమ్మ విజయలక్ష్మి అప్పారావు వెలగాడి అనురాధ ఎస్ కే యాకు హెూలీ సిపిఐ మండల కమిటీ సభ్యులు దంతా కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## నార్కెడిమిల్లి శేషవతారంను పరామర్శించిన పితాని



పెనుమంట్ర, అక్టోబర్-28, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరులో నార్కెడిమిల్లి శేషావతారం కుటుంబ సభ్యులను మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ శనివారం కలసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇటీవల శేషావతారం భార్య రాధిక మరణించిన సందర్భంగా శేషావతారం వారి కుటుంబంను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పంచగ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడపగడపకు 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా జంగారెడ్డిగూడెం ర్యాలీగా తరలి వెళ్ళిన వైసిపి నాయకులు



లింగపాలెం ప్రభాతవార్త సెప్టెంబర్ 28. శ్రీమంతుడు , వైయస్సార్సీపి నాయకుడు బి వి ఎస్ రెడ్డి నాయకత్వంలో గడపగడపకు 200 రోజులు పూర్తి అయిన సందర్భంగా జంగారెడ్డిగూడెం లో జరిగే బహిరంగ సభ కు లింగపాలెం నుండి జంగారెడ్డిగూడెం వరకు భారీ ర్యాలీ గా వైఎస్ఆర్సిపి నాయకులు , కార్యకర్తలు అభిమానులు భారీగా తరలి వెళ్ళటం జరిగింది.

## చెకుముకి, సైన్సు సంబరాలు శాస్త్రీయ దృక్పథాన్ని, పెంపొందిస్తుంది



పెనుమంట్ర, అక్టోబర్-28, ప్రభాతవార్త: చెకుముకి, సైన్సు సంబరాలు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని, పెంపొందిస్తుందని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి పి. పద్మజ అన్నారు. స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం లో జన విజ్ఞాన వేదిక చెకుముకి సైన్సు సంబరాల గోడ పత్రిక లను ఆమె మండల విద్య శాఖ అధికారి ఉంగరాల నాగేశ్వరరావు తో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఆ సందర్భంగా విద్యార్థి చెకుముకి, సైన్సు మాస పత్రిక బడి పిల్లల్లో శాస్త్రీయ దృక్పథాన్ని, చదువుపట్ల ఆసక్తిని పెంచుతున్నది అన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన, నిత్యజీవితంలో సైన్సు ఆచరణ, చదువుపట్ల ఆసక్తి పెంచుటకు జన విజ్ఞాన వేదిక 35 సంవత్సరాలుగా కృషి చేస్తుందని అన్నారు. అలాగే ఈ సం. 8, 9, 10 తరగతుల విద్యార్థులకు నవంబర్-10న పాఠశాల స్థాయి, నవంబర్-30న మండల స్థాయి, డిసెంబర్-17న జిల్లా స్థాయి వచ్చే సం.జనవరి 27, 28 తేదీలలో రాష్ట్రస్థాయి సంబరాలు నిర్వహిస్తామన్నారు. మండలంలో అందరు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కార్యకర్తలు, తల్లిదండ్రులు అన్ని పాఠశాలల, అన్ని మీడియముల విద్యార్థులను పాల్గొనేటట్లు చూడాలని అన్నారు. జె వి వి కృషికి తోడ్పాటు అందివ్వమని కోరారు. ఈ కార్యక్రమంలో జెవివి చెకుముకి మండల కన్వీనర్ డి సుధీర్, ఉపాధి హామీ ఏపీవో బాపూజీ పాల్గొన్నారు.

## పారిజాతగిరి శ్రీవారి ఆలయంలో ప్రత్యేక పూజలు

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తలరివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. గోవింద నామస్మరణతో ఆలయం మార్మోగింది. భక్తలకు ప్రసాద వినియోగం చేశారు. కాగా, చంద్రగ్రహణం సందర్భంగా సాయంత్రం 4 గంటలకు ఆలయాన్ని తాత్కాలికంగా మూసివేశారు. సంప్రోక్షణ అనంతరం ఆదివారం ఉదయం తిరిగి స్వామివారిని దర్శించుకోవచ్చని ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు తెలిపారు.

## ప్రతిభా జూనియర్ కాలేజీలో అమరవీరుల సాస్మరణ దినోత్సవం



లింగంపాలెం ప్రభాతవార్త అక్టోబర్ 28 వార్త : అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు అనగా శనివారం శ్రీ ప్రతిభ జూనియర్ కాలేజ్,ధర్మాజీగూడెం లో కాలేజ్ విద్యార్థినీ విద్యార్థులకు లైంగిక వేధింపుల నుండి మహిళలు మరియు పిల్లల రక్షణ- సామాజిక పాత్ర అనే అంశం పై వ్యాస రచన పోటీలు మరియు చర్చా గోష్ఠి వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రతిభ కాలేజ్ ప్రిన్సిపల్ సుజాత ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## మావుళ్ళమ్మ మండలదీక్షధారణ ప్రారంభం



భీమవరం అక్టోబర్ 28 ప్రభాతవార్త :భీమవరం శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి మండల దీక్షధారణ పౌర్ణమి సందర్భంగా సంప్రదాయబద్ధంగా ప్రారంభమైయింది. శనివారం ఉదయం 5.15 నిమిషాలకు సుమారు 90 మంది భక్తులు అమ్మవారి మాలధారణ ధరించారు. ఆలయ ప్రధానార్చకులు మద్దిరాల మల్లిఖార్జున శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించి భక్తులను మాలధారణ చేశారు. 41 రోజులపాటు మండల ధారణ జరుగుతుందని ఆలయ ఈవోయర్రంశెట్టి భద్రజీ తెలిపారు. నవంబర్ 17న అర్ధమండలి దీక్ష, 27న పాదమండల దీక్ష, డిసెంబర్ 7న దీక్ష విరమణ, మహా పూర్ణాహుతి జరుగుతుందని తెలిపారు. ప్రతి ఏడాది ఆశ్వయుజ పౌర్ణమి నుంచి ఈ మాలధారణ జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మానేపల్లి నాగన్నబాబు, సభ్యులు మావూరి సుందరరావు, ముత్యాలరావు, చెల్లంకి గిరి, రామాయణం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నందమ్మ గొంతెమ్మ ఉత్సవాలు

అత్తిలి - అక్టోబర్ 28( ప్రభాత వార్త ):అత్తిలి మండలం బల్లిపాడు గ్రామంలో హరిజన పేటలో ఇలవెల్పు అయినా నందమ్మ, గొంతమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలు ప్రతి సంవత్సరం చెరువులోని మట్టి తీసి రాత్రి సమయంలో పాలుతో నానబెట్టి నంది, గొంతమ్మ రూపంలో విగ్రహాలు తయారుచేసి మర్నాడు పూజించిన తర్వాత ఊరేగింపు గా తీసుకువెళ్లి కాలువలు నిమజ్జనం చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. తణుకు జనసేన పార్టీ ఇన్చార్జి విడవాడ రామచంద్రరావు, అత్తిలి జనసేన పార్టీ ఇంచార్జ్ దాసం ప్రసాద్ విరాళాలు ఇచ్చిన గ్రామ ప్రజలకు అభినందనలు తెలిపారు.

## జంగారెడ్డిగూడెంలో మెంటల్ హెల్త్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్పందన, ఇదా ఫౌండేషన్ వారి మెంటల్ హెల్త్ ఎంపవర్‌మెంట్ ప్రోగ్రామ్ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు కేఎస్వీ.లోవ కుమారి, స్పందన ఫౌండేషన్ ప్రతినిధులు బీవీవీ.రావులు మాట్లాడుతూ ఆడపిల్లలు మెంటల్‌గా హెల్త్‌ను ఏ విధంగా స్థిరంగా ఉంచుకోవాలనేది వివరించారు. సృజనాత్మక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటూ జీవితంలో ముమ్ముందుకు నడవాలన్నారు. సీఎస్టీఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సన్యాసిరావు, సుందరీ దేవి, కిరణ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## బస్ షెల్టర్‌లోకి దూసుకెళ్ళిన ఆర్టీసీ బస్సు



బుట్టాయగూడెం, అక్టోబరు 28, ప్రభాతవార్త : బుట్టాయగూడెం శివాలయం వద్ద ఉన్న బస్ షెల్టర్‌లోకి శనివారం ఆర్టీసీ బస్సు దూసుకెళ్ళిన సంఘటన చోటు చేసుకుంది. జంగారెడ్డిగూడెం నుంచి దొరమామిడి బయల్దేరిన బస్సు బ్రేక్స్ ఫెయిల్ కావడంతో ఈ ప్రమాదం సంభవించింది. అయితే, ఈ సంఘటనలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం సంభవించలేదు.

## శ్రీ జగదాంబ ఉత్సవాలు, దసరా ఖర్చులు బహిరంగం చేయాలి మాజీ సర్పంచ్ మొడియం




జీలుగుమిల్లి, అక్టోబర్-28, ప్రభాతవార్త : మండల కేంద్రం జీలుగుమిల్లిలో వేంచేసి ఉన్న శ్రీ జగదాంబ అమ్మవారి ఉత్సవాలు, ఇటీవల జరిగిన దసరా మహెూత్సవాల జమా ఖర్చులు ఆలయ కమిటీ బహిరంగం చేయాలని జీలుగుమిల్లి మాజీ సర్పంచ్ మొడియం రామచంద్ర రావు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక జగదాంబ ఆలయం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తాము ఉత్సవాలు నిర్వహించినప్పుడు జమ ఖర్చులు బహిరంగం చేసి ప్రజలకు తెలియపరచామని అన్నారు. ఇప్పుడున్న ఆలయ కమిటీ ఈ సంప్రదాయాన్ని కొనసాగించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని విమర్శించారు. అంతేకాకుండా ఏజెన్సీలో ఆలయ కమిటీ చైర్మన్ పదవి ఎస్సీ ఎస్టీ బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## జంగారెడ్డిగూడెంలో బైక్ ర్యాలీ



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టి 200 రోజులు పూర్తయిన సందర్భంగా శనివారం చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామివారి ఆలయం నుంచి జంగారెడ్డిగూడెం గంగానమ్మ ఆలయం వరకు ఈ ర్యాలీ సాగింది. వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అధిక సంఖ్యలో వరాల వెంకన్న ను దర్శించుకున్న భక్తులు.




అత్తిలి - అక్టోబర్ 28(ప్రభాత వార్త ): అత్తిలి మండలం ఈడూరు గ్రామంలో గల వరాల వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయ అర్చకుడు వాడపల్లి శేఖరాచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికీ సుప్రభాత సేవ , అభిషేకం ,తోమాల సేవాకార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా స్వామివారిని విశేషం గా అలంకరించారు. . ఇతరప్రాంతాలనుండి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ వారు అన్న సమారాదన జరిపారు. అత్తిలి బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆలయ అర్చకులు వాడపల్లి సత్యనారాయణాచార్యులు , వల్లి వెంకటేష్, సూర్య ఆధ్వర్యంలో స్వామి వారికీ సుప్రభాత సేవ , తోమాల సేవ,విష్ణు సహస్ర నామ పారాయణం కార్యక్రమాలు నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు .

## ఈ పంట ముసాయిదా ప్రచురణ.

అత్తిలి - అక్టోబర్ 28( ప్రభాత వార్త ):అత్తిలి మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రంలో ఈ పంట ముసాయిదా జాబిత సమాజిక తనిఖి నిమిత్తం ప్రదర్శించినట్లు మండల వ్యవసాయాధికారి టి.కె.రాజేష్ కోరారు. రైతులు ఈ జాబితా పరిశీలించి చూసుకోని ఏమైన తప్పులు ఉంటె 29 లోపు సంబందిత ఆర్ బి కె ఇంచార్జ్లు ద్వార సరిచేయించుకోవాలని కోరారు. .

## సీఎస్‌టీఎస్ కళాశాలలో వాల్మీకి జయంతి



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం వాల్మీకి మహర్షి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.ప్రసాదబాబు అధ్యక్షత వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాల్మీకి జీవిత చరిత్ర, ఆయన రచించిన రామాయణం గురించి వివరించారు. వైస్ ప్రిన్సిపల్ బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ వాల్మీకి మొదటిలో దొంగా ఉండేవారని, తదుపరి మహర్షిగా మారారన్నారు. అందరికీ అర్థమయ్యే రీతిలో రామాయణాన్ని రచించారన్నారు. తెలుగు శాఖ ప్రతినిధి పి.నాగేశ్వరరావు, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.మధు,రసాయన శాస్త్ర విభాగ అధిపతి యు.వెంకటాచార్యులు, కామర్స్ విభాగాధిపతి డాక్టర్ కే.ఉత్తమసాగర్, చరిత్ర విభాగాధిపతి బి.అశోక్, గణిత శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ సీహెచ్.బదరీ నారాయణ, కంప్యూటర్ విభాగాధిపతి జె.రాజాశ్రీకాంత్, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెగుళ్ళపై రైతులకు అవగాహన కల్పించాలి



పెనుమంట్ర, అక్టోబర్-28, ప్రభాతవార్త: వరిలో ఆశించే తెగుళ్లపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని మండలంలోని మారుటేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం సహ పరిశోధనా సంచాలకులు డా.ఎం.భరతలక్ష్మి తెలిపారు. స్థానిక పరిశోధన స్థానం నందు శిక్షణ మరియు సందర్శన కార్యక్రమం సహ పరిశోధనా సంచాలకులు డా.ఎం.భరతలక్ష్మి అధ్యక్షత శనివారం జరిగింది. జిల్లా వ్యవసాయ అధికారి ప్రతినిధిగా శ్రీ.ఎంవి.రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డా.ఎం.భరతలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో సాగుచేస్తున్న వరి పంట ప్రస్తుతం పూత దశలో ఉన్నదని తెలిపారు. ఈ సమయంలో మంచు ఎక్కువగా కురిసినా, వర్షం పడినా అన్ని రకాలకు మానుకాయ తెగులు ఆశించే అవకాశం ఉందని అన్నారు. కూలీల కొరత అధికమించడానికి నేరుగా వెదజల్లే పద్ధతిని పెద్ద ఎత్తున రైతులు ఆచరించేలా చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లా వ్యవసాయ అధికారి ప్రతినిధి ఎంవి. రమేష్ మాట్లాడుతూ సార్వాలో సుమారు 90% సాధారాణ విస్తీర్ణం పూర్తి అయినదని, తాడేపల్లిగూడెం లో కోతలు కూడా మొదలయ్యాయని, మిగిలిన ప్రాంతాలలో నవంబర్ మూడో వారం నుండి ఎక్కువవుతాయని తెలియజేశారు. జిల్లాలో ఎక్కడా నీటి ఎద్దడి వల్ల పంట ఎండిపోతున్నట్టు సమాచారం లేదని తెలిపారు. వచ్చే దాళ్వా కు నాణ్యమైన విత్తనం అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసు కోవాలని కోరారు. యు.పి.ఎల్ కంపెనీ వారి లీడ్ ఇండియా కార్బన్ సీక్వెస్ట్రేషన్ ప్రతినిధి శ్రీ రాజ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ మారుటేరు చేపడుతున్న పరిశోధనలలో ఆరు తడి పద్ధతిలో వరి సాగుచేయడం వల్ల గ్రీన్ హౌస్ వాయులు తక్కువగా ఉత్పత్తి అవుతున్నాయని, దీని వల్ల గ్లోబల్ వార్మింగ్ సమస్య 25 - 30 % తగ్గుముఖం పడుతుందని గుర్తించామని తెలిపారు. తదుపరి డా.టి.శ్రీనివాస్, ప్రధాన శాస్త్రవేత్త (వరి) మాట్లాడుతూ ఆరు తడి పద్ధతి అవలంబించడం వల్ల నీటిని ఆదాచేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి డా.ఎం. వి. కృష్ణాజీ, ప్రధాన శాస్త్రవేత్త (విస్తరణ విభాగం) వారు సమన్వయకర్తగా వ్యవహరించారు.

## గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేయాలి



బుట్టాయగూడెం, అక్టోబరు 28, ప్రభాతవార్త : రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని టీడీపీ చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు, పరిశీలకులు పోతుల అన్నవరం అన్నారు. శనివారం బుట్టాయగూడెం క్యాంపు కార్యాలయంలో టీడీపీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఇంటికి వెళ్ళి సూపర్ సిక్స్ మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించాలన్నారు. గ్రామ స్థాయి నుంచి అందరూ గెలుపునకు అవసరమైన ప్రతీ ఒక్క అంశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరారావు, మార్కెట్ కమిటి మాజీ అధ్యక్షుడు పారేపల్లి రామారావు, జిల్లా పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి యంట్రప్రగడ శ్రీనివాసరావు, ఏలూరు జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షుడు ఉండవల్లి సోమసుందరం, ఏలూరు జిల్లా అధికార ప్రతినిధి జారం చాందిని, విద్యాసాగరిక, మండల పార్టీ అధ్యక్షుడు మొగపర్తి సోంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రశాంత్ కు ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

ద్వారకా తిరుమల ప్రభాతవార్త : గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి క్యాంపు కార్యాలయంలో శనివారం ఉదయం ద్వారకాతిరుమల మండలం కొమ్మర గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త మానూరి ప్రసాద్ కుమారుడు ప్రశాంత్ పుట్టిన దగ్గర నుండి తలసేమియా వ్యాధితో బాధపడుతున్న విషయం గోపాలపురం నియోజకవర్గం శాసనసభ్యులు తలారి వెంకట్రావు దృష్టికి రాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 14 లక్షల రూపాయలు ల్ఓసి చెక్కును వైద్యం నిమిత్తం ప్రసాద్ తల్లిదండ్రులకు శనివారం ఉదయం తన పార్టీ కార్యాలయంలో అందజేయడం జరిగింది.అలాగే పార్టీలకు అతీతంగా ప్రతి విషయంలో జగనన్న ప్రభుత్వం ఎప్పుడూ ముందే ఉంటుందని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు తెలియజేశారు అలాగే పార్టీను పక్కనపెట్టి తన ఔన్నత్యం చాటుకున్నరు.

## కార్గో డోర్ డెలివరీ పై సమావేశం



అత్తిలి - అక్టోబర్ 28 ( ప్రభాత వార్త ):కార్గో డోర్ డెలివరీ మాసోత్సవాల సందర్భంగా తణుకు డిపో లో జిల్లా ప్రజా రవాణాధికారి ఏ. వీరయ్య చౌదరి తణుకు కార్గో కార్యాలయం లో డిపో సిబ్బంది ని ఉద్దేశించి డోర్ డెలివరీ ప్రాముఖ్యతను వివరించారు. గారేజ్ సిబ్బంది స్వచ్ఛందంగా రవాణాధికారి,డిపో మేనేజర్ సమక్షంలో డోర్ డెలివరీలు బుక్ చేసారు. వీరిని రవాణాధికారి అభినందించారు. సిబ్బంది అందరూ తెలిసిన వారికి, బంధువులకు డోర్ డెలివరీ సదుపాయాన్ని వివరించి సంస్థ అభివృద్ధికి తోడ్పాడాలని పిలుపునిచ్చారు. డోర్ డెలివరీ బుకింగ్స్ చేసుకునేవారికి ప్రోత్సాహకరం గా నరేష్ క్లాత్ షోరూం వారి సౌజన్యం తో ప్రతి సోమవారం లక్కీ డీప్ డ్రా నిర్వహించి ముగ్గురికి ఫాన్సీ చీరలు ,నవంబర్ 27 న బంపర్ డ్రా ద్వారా ముగ్గురికి పట్టుచీరలను అందిస్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో డిపో మేనేజర్ ఎస్. గిరిధర్ కుమార్, డిపి టి వో ఆఫీస్ సూపరిండెంట్ ఆర్. బాలసుబ్రహ్మణ్యం, తణుకు డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ షేక్ లాల్, ఆయిల్ డి. సి.ఆలీ, గారేజ్ ఇంచార్జి లు చంద్ర శేఖర్, ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

## నవంబర్ 1 నుండి బాబు ష్యూరిటి కార్యక్రమం



అత్తిలి - అక్టోబర్ 28( ప్రభాత వార్త ):తెలుగుదేశం పార్టీ తణుకు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం లో పాల్గొన్న ఆరిమిల్లి రాధాకృష్ణ మాజీ మంత్రి వర్యులు జోన్ 2 ఇంచార్జ్ పత్తిపాటి పుల్లారావు ,జోన్ 2 కోఆర్డినేటర్ మందలపు రవి , నరసాపురం పార్లమెంట్ అధ్యక్షురాలు తోట సీత రామలక్ష్మి , తణుకు నియోజకవర్గం పరిశీలకుడు దాసరి శ్యామ్ చంద్ర శేషు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ ఇంటింటి ప్రచార కార్యక్రమం నవంబర్ 1నుండి 45 రోజులు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున చేయాలని అన్నారు,హౌ బూత్ ఇంచార్జిలు ఓటర్ వెరిఫికేషన్, కుటుంబ సాధికార సారథులు, టెలిగ్రాం బాట్ విధిగా ఉపయోగించి బాట్ లో అప్డేట్ చేయాలని అన్నారు. నియోజకవర్గ అబ్జర్వర్‌హౌ శ్యామ్ చంద్ర శేషుహౌ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ని అరెస్ట్ చేసి 47 రోజులుగా అక్రమంగా రిమాండ్ లో పెట్టి ప్రతిపక్షాలను, ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కే విధంగా చేస్తున్న చర్యలను ఖండిస్తూ తణుకు పట్టణంలో నిరాహార దీక్ష చేపట్టడం జరిగిందని అన్నారు.హౌ తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ ఇంటింటి ప్రచార కార్యక్రమం 45 రోజులు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున చేయాలని అన్నారు. 2024లోవైసీపీ ని ఓడించి నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిని చేయాలని అన్నారు.,జోన్ 2 కోఆర్డినేటర్ మందలపు రవి ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు జోన్ 2 ఇంచార్జ్ పత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ రాజకీయ కక్షతో ఎటువంటి ఆధారాలు లేకుండా ఎటువంటి అవినీతి జరగకుండా ఆయనను అరెస్ట్ చేసి జైల్లో పెట్టి హింస పెడుతున్నటువంటి జగన్మోహన్ రెడ్డి పట్ల ప్రజలందరూ తీవ్రంగా ఖండిస్తున్నారని అన్నారు. తణుకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కంచుకోట అని అన్నారు .నియోజకవర్గ ప్రజలు రానున్న రోజుల్లో ఆరిమిల్లి రాధాకృష్ణ మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించి తెలుగుదేశం పార్టీని అధికారులకు తీసుకొస్తారని పార్టీ నాయకులకు తెలియజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




## దువ్వలో 3 వ రోజు కరపత్రాలను పంచిన ఆరిమిల్లి

అత్తిలి - అక్టోబర్ 28( ప్రభాత వార్త ):తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ తణుకు మండలం దువ్వ గ్రామంలో 3వ రోజు ఇంటింటికి వెళ్తూ "బాబుతో నేను" కరపత్రాలను పంచుతూ బాబు పై పెట్టిన కేసుల్లో నిజనిజాలను వివరిస్తూ బాబు కి మద్దతు తెలియచేయాలని కోరారు. ప్రజలందరూ కూడా చంద్రబాబు నాయుడు పట్ల జగన్మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్నటువంటి తీరును పెద్ద ఎత్తున ఖండిస్తున్నారని అన్నారు. 50 రోజులుగా ఒక్క ఆధారం కూడా కోర్టుకు సమర్పించలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని అన్నారు. ఎమ్ పి గోరంట్ల మాధవ్ ప్రతిపక్ష నాయకులను అనకూడని మాటలంటూ దుర్మార్గమైనటువంటి మాటలతో వ్యవహరించడం రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. గోరంట్ల మాట్లాడిన మాటలను తణుకు తెలుగుదేశం పార్టీ తరఫున ఖండించారు. ఈ కార్యక్రమంలో తణుకు మండల పార్టీ అధ్యక్షులు పితాని మోహన్ రావు,కట్టా సూర్యారావు, బలుసు సత్యనారాయణ, వల్లభనేని వీరస్వామి, నియోజకవర్గ ఎస్ సి సెల్ అధ్యక్షులు కొండేటి శివ, ఆలపాటి ఉమా, ఈడుగుబండి జగదీష్, వర్ధినీడి సూర్యచంద్రారావు, వర్ధినీడి వెంకటేశ్వరరావు, సాదేశామ్యూల్ రాజ్, కేదారి రాము, పసుపులేటి సత్యనారాయణ, గంటా గణపతి, కాకరపర్తి రాయుడు పాల్గొన్నారు.

## ముసునూరు తాత్కాలిక ఎంపిపిగా కోటగిరి రాజా నాయన

ముసునూరు, అక్టోబరు28 (ప్రభాతవార్త): ముసునూరు తాత్కాలిక ఎంపిపిగా వైస్ ఎంపిపిగా ఉన్న కోటగిరి రాజానాయనని ఎంపిక చేశారు. ఎంపీపీ రాపర్ల కృష్ణకుమారి తమ పదవికి రాజీనామా చేశారు. 2021 సంవత్సరంలో జరిగిన ఎంపిటీసి ఎన్నికలలో ముసునూరు మండలంలో మొత్తం 16 ఎంపిటీసి స్థానాలకు గాను, వైసీపి 14 స్థానాలు, టీడీపి 2 స్థానాలు దక్కించుకున్నాయి. వైసీపికి 14 స్థానాలు దక్కడంతో ఎంపిపి పదవిని ఏక పక్షంగా వైసీపీ వశ పరుచుకుంది. ఎంపిపి పదవి ఓసి మహిళకి రిజర్వేషన్ అవ్వడంతో కాట్రేనిపాడు ఎంపిటిసి అయిన రాపర్ల కృష్ణకుమారికి, మొదటి రెండేళ్ళు, రమణక్కపేట ఎంపిటీసి కొండా దుర్గాభవానికి ఆఖరి 3 సంవత్సరాలని ఎమ్మెల్యే మెకా వెంకట ప్రతాప్ అప్పారావు, ముసునూరు మండల వైసీపి అధ్యక్షుడు మూల్పూరి నాగ వల్లేశ్వరరావు తదితరుల నాయకుల సమక్షంలో అప్పట్లో ఎంపిపి పదవి చేపట్టే విధంగా లిఖిత పూర్వ ఒప్పందం జరిగింది. ఆ ఒప్పంద ప్రకారం మొదటి రెండేళ్ల కాలానికి ఎంపిపిగా రాపర్ల కృష్ణకుమారి ఏక గ్రీవంగా ఎంపిక కాబడి పదవి బాధ్యతలను చేపట్టారు, అప్పటి ఒప్పందం ప్రకారం ఆఖరి మూడేళ్ల ఎంపిపిగా కొండా దుర్గా భవానిని ఎంపిక చెయ్యాలంటే తప్పనిసరిగా వైస్ ఎంపిపిగా అప్పటి వరకు ఆమె కొనసాగాల్సిన అవసరం ఉంది. అయితే ఆ ప్రకారం కొండా దుర్గా భవానికి వైస్ ఎంపిపి ఇవ్వాల్సి ఉండగా ఆ సంప్రదాయం ప్రకారం జరగలేదు. దుర్గా భవానిని కాదని వ్యూహాత్మకంగా వైస్ ఎంపిపిలుగా లోపూడి ఎంపిటీసి కోటగిరి రాజానాయన, గొపవరం ఎంపిటీసి అయిన పాముల గంగాధర్ ని ఇరువురు రెండు వైస్ ఎంపిపి పదవులకు అప్పట్లో ఎంపికై నేటి వరకు ఆ పదవులలో కొనసాగుతున్నారు. అయితే ఎంపిపిగా కొనసాగుతున్న రాపర్ల కృష్ణ కుమారి ఒప్పంద ప్రకారం రెండేళ్ల పదవి కాలం ముగియడంతో ఆమె పదవికి గత నెలలో రాజీనామా చేశారు. ఇటీవల ఆమె రాజీనామా ఆమోదం పొందింది.



ఎంపిపి పదవికి కృష్ణ కుమారి రాజీనామా చెయ్యడమే ఆలస్యం అన్నట్లు తాత్కాలిక ఎంపిపిగా వైస్ ఎంపిపిలలో ఒకరిగా ఉన్న కోటగిరి రాజానాయనని ఆగమేఘాలపై ఎంపిక చేసి కృష్ణాజిల్లా జెడ్పి సీఈఓ ఈ నెల 25 వ తేదీన ఉత్తర్వులు జారీ చేశారు. దీనిపై మండలంలోని వైసీపి శ్రేణులు కొంతమంది అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అప్పుడే వైస్ ఎంపిపిగా కొండా దుర్గా భవానిని ఎంపిక చేసి ఉంటే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదనే విమర్శలు వైసిపిలోనే వినబడుతున్నాయి. బలమైన సామాజిక వర్గానికి చెందిన రాజనాయనని కావాలనే అప్పట్లో వైస్ ఎంపిపిగా చేసి ఇప్పుడు ఈ విధంగా దొడ్డి దారిలో తాత్కాలిక ఎంపిపి చేశారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఎంపిపి ఎన్నిక ఎప్పుడు నిర్వహిస్తారో తెలియని గందరగోళ పరిస్థితి నెలకొంది. ఓసి మహిళ రిజర్వేషన్ గా ఉన్న ఎంపిపి పదవిలో ఓసీ మెన్ ని తాత్కాలిక ఎంపిపిగా ఎలా నియమిస్తారనే కొంతమంది విమర్శన వ్యక్తం చేస్తున్నారు. కోటగిరి రాజానాయన గత పదేళ్ల నుండి చెక్కపల్లి పి ఏ సి ఎస్ కి అధ్యక్షుడిగా పదవి బాధ్యతలు చేపట్టి నేటికి కొనసాగుతున్నారు. 2021 లో రాజానాయన ఎంపిటిసిగా ఎన్నికయినప్పటికి పి ఏ సి ఎస్ అధ్యక్ష పదవికి రాజీనామా చేయాల్సి ఉండగా చేయలేదని చెక్కపల్లి రైతులు కొంతమంది విమర్శిస్తున్నారు. వైస్ ఎంపిపి అయినప్పటికీ పి ఏ సి ఎస్ అధ్యక్ష పదవికి రాజీనామా చెయ్యలేదు. ఇప్పుడు తాత్కాలిక ఎంపిపిగా నియామకం అయ్యినప్పటికి పి ఏ సి ఎస్ అధ్యక్ష పదవిని వీడలేదనీ సదరు రైతులు ఆరోపణ చేస్తున్నారు.

## తెలుగుదేశం పార్టీ నేతలు పగటి కలలు కంటున్నారు
### నూజివీడు ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు

చాట్రాయి, అక్టోబర్ 28, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ నాయకులు తిరిగి అధికారంలోకి వస్తారని పగటి కలలు కంటున్నారని నూజివీడు శాసనసభ్యులు మేక ప్రతాప్ అప్పారావు అన్నారు. చాట్రాయి మండలం బూరుగుగూడెం గ్రామంలో జగనే మా నమ్మకం శనివారం కార్యక్రమం నిర్వహించగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారం రావడం కల అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరో పాతికేళ్ళు అధికారులు ఉంటుందని జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారని ఆయన స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా మేనిఫెస్టో ద్వారా 600 హామీలు ఇచ్చారని ఏ ఒక్కటే నెరవేర్చలేదని అదే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలన్నీ 99 శాతం



నెరవేర్చారని ఇది ప్రజలందరికీ తెలిసిందేనని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాలను తెలియజెప్పి ప్రజల వద్దకే వెళ్లి మళ్లీ జగన్ ముఖ్యమంత్రిగా ఉండాలననే విషయాన్ని ప్రజల్ని అభిప్రాయం అడిగి తెలుసుకుంటామని చెప్పారు. కరోనా సమయంలో కూడా రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంక్షేమ పథకాలు అమలులో మాత్రం ముఖ్యమంత్రి వెనుకంజ వేయలేదని ప్రతి పేదవాడికి సంక్షేమ పథకం అందాలనే లక్ష్యంతో నాలుగున్నర ఏళ్లుగా పాలన సాగిస్తున్నారని చెప్పారు. గ్రామాల్లో ప్రతి వాలంటీరు బాధ్యతగా ప్రతి కుటుంబానికి దగ్గరికి వెళ్లి సంక్షేమ పథకాల అమల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలుసుకొని వెంటనే పరిష్కారం చేయాలని చెప్పారు.తెలుగుదేశం పార్టీ నాయకులు చేస్తే విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఐదు మాసాల్లో అధికారంలోకి వచ్చి బట్టలూడదీసి తంతామంటూ బెదిరిస్తున్నారని దౌర్జన్యాలు చేసే రౌడీ ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకుంటారా అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ గతంలో తెలంగాణలో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకున్న రోజే ఆ పార్టీ నాశనం అయిందని ఎన్టీఆర్ ఆశయాలకు వ్యతిరేకంగాతెలుగుదేశం పార్టీ కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకున్నారని విమర్శించారు. మహనీయుడు ఎన్టీఆర్ కాంగ్రెస్ పార్టీ ని కూకటివేళ్ళ తో ఆంధ్ర రాష్ట్రంలో



పెగిలించారని అటువంటి పార్టీతో చంద్రబాబు నాయుడు పొత్తు పెట్టుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ దేశి రెడ్డి రాఘవరెడ్డి, చెలికాని సత్య ధర్మారావు, దామెర ప్రసాద్ బాబు, కారంగుల శ్రీనివాసరావు, పుచ్చకాయల సుబ్బారెడ్డి, మాదల నరసింహారావు, మోరంపూడి నాగేశ్వరరావు, పుచ్చకాయల అప్పిరెడ్డి, పామర్తి నాగేశ్వరరావు, ఉప్పాల శోభన్ బాబు, మాజీ ఎంపీపీ దేశి రెడ్డి హైమావతి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిద్దె బాలకృష్ణ, మిద్దె శివాజీ, పర్సా చెన్నారావుతదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ ప్రాథమిక దశలో గుర్తిస్తే వ్యాధి నివారణకు మార్గము సుగమం!

కాళ్ల అక్టోబర్28, (ప్రభాతవార్త) :క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తిస్తే వ్యాధి ముదరకుండా జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఉంటుందని ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ జి. రేవంత్ రెడ్డి తెలిపారు. మండలంలోని కోపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భీమవరం ఎస్ ఆర్ కే ఇంజనీరింగ్ కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఇన్స్టిట్యూషన్ టు కమ్యూనిటీ కాన్సెప్ట్ ఆధ్వర్యంలో క్యాన్సర్ అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి భువనేశ్వరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ వ్యాధి బాగా వృద్ధి చెందుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం క్యాన్సర్ తోకోటిమంది చనిపోతుంటే కేవలం భారతదేశంలో 11 లక్షల మంది చనిపోతున్నారన్నారు. ప్రధానంగా బ్రెస్ట్ క్యాన్సర్ వలన ఎక్కువమంది చనిపోతున్నారన్నారు. క్యాన్సర్ వచ్చిన 10 సంవత్సరాల తర్వాత దానితీవ్రత పెరుగుతుందని అందువలన ముందుగానే గుర్తించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షులు ఎస్వీ రంగరాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజులు మాట్లాడుతూ ఇంజనీరింగ్ కళాశాలలో గ్రామీణ ప్రాంతాలకు టెక్నాలజీని అందించాలని గ్రామీణ ప్రజల్లో



చైతన్యం తీసుకువచ్చేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి భువనేశ్వరి మాట్లాడుతూ కమ్యూనిటీ ఔట్రీచ్ ప్రోగ్రాం క్రింద కోపల్లె పాఠశాలను దత్తత తీసుకొని పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆమె వెల్లడించారు. హెల్త్ క్యాంప్స్ ,విద్య రంగం ప్రాధాన్యత, పర్సనాలిటీ డెవలప్మెంట్ తదితర అంశాలు ఉన్నాయన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మలాదేవి, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

## అసమ్మతి నేతలపై ప్రత్యేక దృష్టి ఒమాజీ ఎమ్మెల్యే చిన్నం రామకోటయ్య
### - నేడే ఆరుగొలనుపేటలో ఆత్మీయ సమావేశం


చాట్రాయి, అక్టోబర్28, ప్రభాతవార్త : నూజివీడు నియోజకవర్గంలో వివిధ పార్టీల్లో ఉన్న అసమ్మతి నేతలను కలుసుకొని తన వ్యూహాన్ని రూపొందిస్తున్నట్లు నూజివీడు మాజీ శాసనసభ్యులు డాక్టర్ చిన్నం రామకోటయ్య అన్నారు. తాను శాసనసభ్యుడిగా పనిచేసిన కాలంలో తనతో సన్నిహితంగా ఉన్న వారందరూ కలిసి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని అందువల్ల రాను స్వతంత్ర అభివృద్ధికి నూజివీడు నియోజకవర్గం నుండి బరిలోకి దిగేందుకు సిద్ధమవుతున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే నూజివీడు నియోజకవర్గంలో పలువురు నేతలు తనను కలిశారని సంపూర్ణ మద్దతు ప్రకటించారని ఇంకా గ్రామాల్లో పర్యటించి మద్దతు కూడగడతానని అందులో భాగంగా చాట్రాయి మండలం ఆరుగొలనుపేట గ్రామంలో ఆదివారం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇప్పటికే తాను పోటీ చేస్తున్నట్లు నియోజకవర్గంలో జరుగుతోందని పోటీ చేసే విషయంలో వెనుకంజ వేసే ప్రసక్తే లేదని ప్రధాన పార్టీల అభ్యర్థులకు దీటుగా ప్రచారం నిర్వహించడంతోపాటు మద్దతు కూడా కడతారని ఆయన స్పష్టం చేశారు. నూజివీడు నియోజకవర్గం ప్రజలకు పనులు చేసే అభ్యర్థిని గెలిపించడం తెలుసని అందువల్ల తాను గతంలో చేసిన పనులను ప్రజలకు తెలియచెప్పి ఓట్లు అభ్యర్థించేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు. పార్టీలకు అనుగుణంగా ఓటు వేయకుండా అభ్యర్థిని చూసి ఓటు వేసే అలవాటు నూజివీడు నియోజకవర్గ ప్రజలకు ఉందని ఆయన తెలిపారు. దీనికి ఉదాహరణగా 2009 ఎన్నికల్లో రాష్ట్రం మొత్తం వైయస్ రాజశేఖర్ రెడ్డి గాలివీస్తే నూజివీడు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఉన్న తాను విజయం సాధించడమేనని చెప్పారు. గతంలో కోటగిరి హనుమంతరావు కూడా రాష్ట్రం మొత్తం తెలుగుదేశం గాలివీస్తే ఆయన నూజివీడు నుండి స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించారని ఆయన గుర్తు చేశారు. ఈ విధంగా తాను ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించాలననే లక్ష్యంతో ఉన్నానని దీనిలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి నియోజకవర్గంలో మౌలిక వసతులు కల్పనకు తన వంతు కృషి చేసేందుకు అహర్నిశలు శ్రమిస్తానని చెప్పారు.



ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ చాట్రాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆపరేషన్ థియేటర్ మరమ్మతులు చేయకపోవడంతో గత మూడేళ్లుగా ఆపరేషన్ నిలిచిపోయాయి అని ఇది సిగ్గుచేటు అయిన విషయమని చెప్పారు. మరమ్మతులు ఖర్చు తాను ఎంతైనా పెట్టుకుంటానని అధికారులకు విన్నవించానని ఎవరూ స్పందించకపోవడం విచారకరమన్నారు. ఈ విధంగా నియోజకవర్గంలో ఎన్నో సమస్యలు తో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కొద్దిపాటి నిధులు కేటాయిస్తే ఎంతో ప్రయోజనం జరిగే పనులు ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియచెప్పి ఓట్లు అడిగేందుకు ప్రజల వద్దకు వెళ్తానని ప్రజలు అర్థం చేసుకుంటారననే నమ్మకం తనకు ఉందని ధీమా వ్యక్తం చేశారు. నూజివీడు నియోజకవర్గం లో అన్ని మండలాల్లో పర్యటించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నామని ముందుగా ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేసి ప్రజలకు తాను పోటీ ఎందుకు చేయాల్సి వస్తుందో తెలియజెప్పి వారి మద్దతు కోరతానని చెప్పారు.

## వైసిపి ప్రభుత్వం అక్రమ పాలనకు స్వస్తి పలకాలి
### ఎమ్మెల్యే మంతెన రామరాజు

కాళ్ల అక్టోబర్ 28, (ప్రభాతవార్త) :ఆంధ్ర రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనకు స్వస్తి పలకాలని ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు అన్నారు. మండలంలోని ఎల్.ఎన్. పురంలో బాబుతో నేను, ఇంటింటికి రాంబాబు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామరాజు మాట్లాడుతూ వైయస్సార్ పార్టీకి మనుగడ ఉండదన్న భయంతోటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం జరిగిందన్నారు. వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. కక్ష సాధింపు చర్యతోనే నారా చంద్రబాబు నాయుడుని అరెస్టు చేయడం జరిగిందన్నారు. నిత్యవసర వస్తువులు ధరలు బాగా పెరిగాయన్నారు. ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం ప్రభుత్వం చేసిన కార్యక్రమాలు వివరించారు. యువగళం



పాదయాత్రకు వచ్చిన స్పందన చూసి ఓర్వలేక అక్రమ కేసులు బనాయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వీరవల్లి శ్రీనివాసరావు, గుండాబత్తుల వెంకట నాగేశ్వరరావు, తోట ఫణిబాబు, పుప్పాల బుజ్జి, మంతెన రామరాజు, గుడాల శివన్నారాయణ, దాసరి రాజు, కోరశిక నాగేశ్వరరావు, సుబ్బరాజు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు అల్లూరు.

## ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రక్షాళన జరగాల్సిందే : కలెక్టర్ వెంకటేష్
### -ప్రభుత్వ ఆసుపత్రి అధికారుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం -గత ఏడాదితో పోలిస్తే రోగుల సంఖ్య తగ్గడంపై ఆశ్చర్యం

**ప్రభాతవార్త-ఏలూరు :** ప్రభుత్వ ఆసుపత్రి పట్ల ప్రజలలో విశ్వాసం పెంచే దిశగా ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రక్షాళన జరగాల్సిందే..రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని నీరుగార్చవద్దు..జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి మెడికల్ కాలేజీగా అప్ గ్రేడ్ చేయడం ప్రధాన ఉద్దేశ్యం రోగులకు మరింత మెరుగైన సేవల కోసమే..సిబ్బందిలో జవాబుదారీతనం పెరగాలి..ఆసుపత్రిలో సిసి టీవీ ల పర్యవేక్షణ ఉండాలి..ప్రతీ వార్డులోనూ 1905 జగనన్నకు చెబుదాం.. టోల్ ఫ్రీ ఫోన్ నెంబర్ 1905 ప్రదర్శించాలి..ప్రతీ వార్డ్ లోనూ కంప్లైంట్ బాక్స్...తీవ్రమైన ఫిర్యాదులు నమోదైన వారిపై కఠిన చర్యలు తప్పవు..తాను ప్రత్యేకంగా డెకాయ్ ఆపరేషన్ చేయిస్తా-అవినీతిలో పట్టుబడిన సిబ్బంది ఇక ఇంటికే..అంటూ జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఏలూరు సర్వజన ఆసుపత్రి అధికారులను హెచ్చరించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో ఏలూరు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సమావేశంలో ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఏలూరు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించే దిశగా ప్రక్షాళన జరగాల్సిందేనని స్పష్టం చేస్తూ వైద్యాధికారులకు కలెక్టర్ వెంకటేష్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని నీరుగార్చవద్దని కలెక్టర్ హితవు పలికారు. ఏలూరు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి మెడికల్ కాలేజీగా అప్ గ్రేడ్ అయిన తరువాత ఇన్ పేషెంట్, అవుట్ పేషెంట్ విభాగాలలో వైద్య సేవల కోసం వచ్చిన రోగుల సంఖ్య గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం తగ్గుదల కనిపించడంపై కలెక్టర్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇటువంటి చర్యలతో ప్రభుత్వంపై చెడ్డపేరు వస్తుందన్నారు. ఇటువంటి వాతావరణాన్ని ఉపేక్షించేది లేదని, ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రజలలో మరింత విశ్వాసం పెరిగేలా ప్రభుత్వ ఆసుపత్రిని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసేందుకు పలు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, వైద్య ఆరోగ్య శాఖను మరింత బలోపేతం చేసేందుకు వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారు. ఆసుపత్రి మెడికల్ కాలేజీగా అప్ గ్రేడ్



చేయడం, పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించడం, ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేయడం వంటి చర్యలతో ఇన్ పేషెంట్, అవుట్ పేషెంట్ నమోదు పెరగాల్సి ఉండగా, తగ్గుదల కనిపించడమేంటని వైద్యులను ప్రశ్నించారు. దీనికి సంబంధిత వైద్య సిబ్బందే బాధ్యత వహించవలసి వస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆసుపత్రిలోని వివిధ వైద్య విభాగాలకు కావలసిన మెడికల్ ఎక్విప్మెంట్ కొనుగోలు చేసేందుకు సమావేశం ఆమోదించింది. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.శర్మిష్ఠ, డిసిహెచ్ఎస్ పాల్ సతీష్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శశిధర్, ఆర్ఎంఓ డా. శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు డా. దిరిశాల వరప్రసాద్, నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ బాపిరాజు, ఆసుపత్రిలోని వివిధ విభాగాల వైద్యాధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.

## ట్రైన్ నుండి దూకి మృతి చెందిన వ్యక్తి



అత్తిలి - అక్టోబర్ 28( ప్రభాత వార్త ): తణుకు ఫ్లై ఓవర్ వద్ద నడుస్తున్న రైల్ నుండి దూకి ఒక వ్యక్తి మృతి చెందాడు .మృతుని వివరాలు తెలియాల్సి ఉంది.

## గ్రామాల్లో రాఫిట్ ఫిల్టర్ బెడ్ పనులకు 6.30 కోట్లు - ఎంపీపీ సమావేశంలో ముదునూరి


నరసాపురం ప్రభాతవార్త :స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో శనివారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగినది ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు హాజరయ్యారు. ఈ సమావేశమునకు మండల అధ్యక్షురాలు శ్రీమతి మైల బత్తుల సోనీ అధ్యక్షత వహించారు. మండలంలోని అందరూ ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు మండలంలోని గ్రామాల్లో చేపట్టే వివిధ అభివృద్ధి పనులపై శాఖల వారీగా పురోగతిపై సమీక్షించారు. మండలంలోని జగనన్న కాలనీలో పేదల కొరకు నిర్మిస్తున్న గృహములు పురోగతి పై గృహ నిర్మాణ శాఖ అధికారులు తో మాట్లాడారు పెండింగ్ లో ఉన్న గృహముల నిర్మాణములను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కాలనీలలో అప్రోచ్ రోడ్లు లెవెలింగ్ పనులు. పెండింగ్ లేకుండా కంప్లీట్ చేయాలని హౌసింగ్ ఏఈ రవీంద్రను ఆదేశించారు. గ్రామాల్లో నిర్మించే పంచాయతీరాజ్ వర్కుల గురించి చర్చించారు. ఈ సంవత్సరంలో మండల పరిషత్ నిధులు నుండి రూ :1. 73, కోట్లు నిధులు మంజూరు కాగా రూ:1.15 కోట్లు ఖర్చు చేసి మండలంలోని గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులను నిర్మించడం జరిగిందన్నారు. ఇంకా రూ:35,లక్షలు పనులు చేయవలసి ఉందని పంచాయతీ రాజ్ డి.ఈ స్వామి, సమావేశంలో తెలిపారు. ప్రయారిటీ ప్రకారం పనులు చేపట్టి పూర్తి చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పంచాయతీరాజ్ డిఇ స్వామిని ఆదేశించారు. గ్రామాల్లో చేపట్టే రక్షిత మంచినీటి పనులు కొరకు రూ: 6.44 కోట్లు నిధులు మంజూరు కాగా రూ :6.9 కోట్లు నిధులు తో మూడు చోట్ల రాఫిట్ ఫిల్టర్స్ బెడ్ పనులను చేపట్టి నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. రూ:49, లక్షలుమండల పరిషత్ నిధులు నుండి 13 పనులు చేపట్టుగా 11 పనులు పైపులైన్లు డ్రైనేజీ పూర్తయిని అన్నారు. రెండు పనులు పూర్తి కావాల్సి ఉన్నాయని ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ.ఈ లోకేష్ సమావేశంలో తెలిపారు. వివిధ దశాల్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి గ్రామాల్లో స్వచ్ఛమైన త్రాగునీరు ప్రజలకు అందించాలని ప్రభుత్వం చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ఏ.ఈ లోకేష్ ఆదేశించారు. ఈ సందర్భంగా పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామాల్లో ఫిల్టర్ బెడ్లు, కరెంట్ పోల్స్ ,ఏర్పాట్లు సిసి రోడ్ల నిర్మాణములు, తదితర అంశాలపై జరగవలసిన అభివృద్ధి కార్యక్రమాలను ఉ





ద్దేశించి సభ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్రప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలోనూ అన్ని మౌలిక సదుపాయాలతో అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు మైలా బత్తుల సోనీ, మండల ఉపాధ్యక్షులు ఉంగరాల రమేష్ నాయుడు, ఎంపీడీవో ఎన్.శివప్రసాద్ యాదవ్ ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రహణంసందర్భంగా ఆలయాలు మూసివేత

ఆగిరిపల్లి అక్టోబర్ 28 ప్రభాతవార్త. : చంద్రగ్రహణం సందర్భంగా శనివారం ఆరు గంటల నుండి మండలంలోని ఆలయాలు మూసివేశారు. స్థానిక శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం, కొండమల్లయ్య స్వామి ఆలయం, విశ్వేశ్వర స్వామి వారి ఆలయం ముక్తేశ్వరి స్వామి ఆలయం శ్రీ దుగ్గిరాలబాలరావమ్మ వారి ఆలయం, అడ్డరోడ్డు ఆంజనేయస్వామి దేవాలయం వెంకటేశ్వర స్వామి వారి మండలంలోని పలు ఆలయాలు మూసివేశారు. ఆదివారం ఉదయం ఆలయ సంప్రోక్షణ అనంతరం భక్తులకుదర్శనం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ






శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అర్చకులు వేదాంతం శేషుబాబు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

గణపవరం ప్రభాతవార్త అక్టోబర్ 28: గణపవరం మండలం సిహెచ్ అగ్రహారం రైతు భరోసా కేంద్రం నందు ఖరీఫ్ 2023 సీజన్ కి సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉంగుటూరు నియోజకవర్గ శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసు బాబు )హాజరైనారు. ఈ కార్యక్రమంలో వాసు బాబు మాట్లాడుతూ గణపవరం మండలంలోని పండించిన ప్రతి ధాన్యం గింజ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే (కామన్ రకం -2183,(గ్రేడ్ ఎ - 2203)కొనుగోలు చేస్తామన్నారు. రైతులు దళారుల చేతిలో నష్టపోకుండా ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు ప్రకారం రైతులు ఆర్ బి కే ల వద్ద ధాన్యం విక్రయించాలని కోరారు. వ్యవసాయ శాఖ వారు ఇప్పటికే పంట నమోదు ప్రక్రియ పూర్తి చేసి ఈక్రాప్ లిస్టులను రైతు భరోసా కేంద్రంలో ఉంచడం జరిగింది. ఈ లిస్టులలో ఏమైనా తప్పిదములు ఉన్నచో సంబంధిత రైతు భరోసా సిబ్బందికి తెలియజేయాలన్నారు ఈ క్రాప్ చేయించుకున్న రైతులు వద్ద మాత్రమే ధాన్యం కొనుగోలు చేయడానికి వీలవుతుందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రైతుల కల్లాల నుండే ధాన్యం సేకరించి వారికి ప్రభుత్వం మద్దతు ధర అందించడంలో ఈ ప్రభుత్వం సఫలీకృతం అయిందన్నారు. ప్రభుత్వం వారు రైతుల యొక్క కష్టాలను చూసి గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మద్దతు ధర క్వింటాకు 143 రూపాయిలు చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా పెంచడం జరిగింది. ప్రభుత్వం వారు ఎంతో ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన రైతు భరోసా కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రారంభించడం ద్వారా రైతులకు అత్యంతచేరువయ్యిందన్నారు.గతంలో మండలానికి నాలుగు ఐదు దాన్యం కొనుగోలు కేంద్రాలు మాత్రమే ప్రభుత్వం వారు ఏర్పాటు చేసేవారు కానీ ఇప్పుడు ప్రతి గ్రామంలోనూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. డిఎం సివిల్ సప్లై శివరాం ప్రసాద్ మాట్లాడుతూ ఈ సీజన్లో ధాన్యం కొనుగోలు వాహనాలక జిపిఎస్ ఫిక్స్ చేయవలసి ఉంటుందన్నారు అలాగే ఎఫ్ టి ఓ జనరేషన్ చేసేటప్పుడు రైతులు తమ యొక్క వేలిముద్రలు వేసిన యెడల త్వరితగతిన ధాన్యం సొమ్మును రైతు ఖాతాలో జమ చేస్తామన్నారు. అలాగే మండలంలోని ధాన్యం కొనుగోలు సిబ్బంది అందరూ గతంలో బాగా పని చేశారని అభినందించారు. అదేవిధంగా ఈ సీజన్ కూడా అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, డీఎస్ఓ సరోజిని, ఆర్డిఓ శ్రీనివాసుల రాజు జెడ్పిటిసి సోమలక్ష్మి ,మండల వైయస్సార్సీపి పార్టీ ప్రెసిడెంట్ దండు రాము,మండల వైయస్సార్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ పూసలపాటి వెంకటేశ్వరరావు,తాడేపల్లిగూడెం ఏ డి ఏ మురళీకృష్ణ ,సర్పంచ్ చుక్కా అప్పారావు ,గ్రామ పార్టీ ప్రెసిడెంట్ కొరుపోలు పెద్ద అప్పారావు మండల వ్యవసాయ అధికారి ప్రసాద్, మండల పరిషత్ అధికారి జ్యోతిర్మయి తాసిల్దార్ లక్ష్మీ,సొసైటీ సెక్రటరీ లు,రైస్ మిల్లర్లు, ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు



## రాష్ట్రస్థాయి పోటీలకు గణపవరం విద్యార్థులు ఎంపిక

గణపవరం ప్రభాతవార్త అక్టోబర్ 28: రాష్ట్రస్థాయి సాఫ్ట్ టెన్నిస్ పోటీలకు గణపవరం జిల్లా పరిషత్ బాయ్స్ హై స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ ఎం పద్మావతి తెలిపారు. శనివారం గణపవరం హై స్కూల్ లో నిర్వహించిన పోటీలు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 2023-24 సంవత్సరానికి, యు-14 , యు-17 విభాగాల్లో బాలబాలికులకు సాఫ్ట్ టెన్నిస్ పోటీలు నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. నవంబర్ 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు పిఠాపురంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పాల్గొనటానికి అర్హత సాధించినట్లు తెలిపారు. గణపవరం హైస్కూల్ నుండి పదిమంది బాలురు, ఎనిమిది మంది బాలికలు ఎంపికైనట్లు ఆమె తెలిపారు. వీరికి శిక్షణ ఇచ్చిన పిడి



పద్మావతిని ఎంఈఓలు పుచ్చల శేషు, జి బాలయ్య, హెచ్ఎం ఎంఎస్ విఎన్ మూర్తి, దేవదాసు మాస్టారు, స్కూల్ సిబ్బంది అభినందించారు.



కొంత మంది చిన్నారులు ఇంటికెవరైనా బంధువులు, స్నేహితు లొచ్చినప్పుడు ప్రవర్తన మారుతుంది. అందరి ఎదుట అమ్మని ఎంత మాటైనా వెనుకాడకుండా అనేస్తారు. ఈ మార్పు వారిలో ఎందుకొస్తుందో గుర్తించాలి అంటున్నారు నిపుణులు. ఎదుటివారి ముందు ఎలా ప్రవర్తించాలో, ఎలా మాట్లాడాలో నేర్పించాలి. వీటిని అలవరచాలంటే వారిపట్ల పెద్దవాళ్లు ప్రేమగా, సున్నితంగా ప్రవర్తించాలంటున్నారు.

# ప్రేమతో వారిని మార్చుకోవాలి

**చూసి నేర్చుకుంటే..** తోటి పిల్లలు, ఇంట్లో తోబుట్టువులు లేదా తల్లిదండ్రుల ప్రవర్తన చూసి పిల్లలు చాలా నేర్చుకుంటారు. చూసి నేర్చుకోడం మాత్రమే తెలిసే బాల్యాన్ని మంచి అలవాట్లతో నింపే బాధ్యత తల్లిదండ్రులదే. వారెందుట పెద్దవాళ్లు ఒకరినొకరు మాటలతో నిందించుకోవడం, అవమానించుకోవడం వంటివి చేస్తే వారి మనసులో ఆయా వ్యక్తులపై కొన్ని స్థిరమైన అభిప్రాయాలను ఏర్పరుచుకుంటారు. ఎవరైనా వచ్చినప్పుడు తమ మాటల్లో వాటిని ఉపయోగిస్తారు. ఈ సందర్భాల్లో పిల్లలను దండించకూడదు. ఎదుటివారి ముందు వారిని అవమానించకూడదు. ముందుగా ఇంటి వాతావరణం పిల్లలకు అనువుగా ఉందా లేదా ఆలోచించాలి. వారి శారీరక ఎదుగుదల కోసం ఆహారాన్ని ఎలా తినిపిస్తామో, అలాగే వారి మానసికారోగ్యాన్ని పెంపొందించేలా వాతావరణాన్ని కల్పించాలి.

**భయపెట్టి...** కొందరు చిన్నారులేదైనా పొరపాటు చేస్తే క్రమశిక్షణ లేదంటూ వారిని భయపెట్టడానికి పెద్దవాళ్లు చూస్తారు. మరికొందరైతే మరోసారి ఇలా ప్రవర్తించావంటే ఇంట్లోంచి గెంటేస్తా అని బెదిరిస్తారు. ఇవన్నీ చిన్నారులపై తీవ్ర ప్రభావం చూపుతాయి. క్రమశిక్షణ మాట అటుంచి వారు మానసికంగా కుంగుబాటుకు గురవుతారు. ఇది పెద్దవాళ్లపై కోపంగానూ మారే ప్రమాదం ఉంది. దీంతో చదువులో వెనకబడటం, తోటి పిల్లలతో కలిసి ఆడకపోవడం లేదా ఎవరైనా వచ్చినప్పుడు వారి కోపాన్ని ప్రదర్శించడం వంటివి చేస్తారు. చిన్నచిన్న పొరపాట్లు చేసినప్పుడు పిల్లలను దండించడం, భయపెట్టడం కాకుండా ప్రేమగా దగ్గరకు తీసుకొని అది సరైనది కాదని నెమ్మదిగా చెబితే చాలు. క్రమేపీ వారిలో మార్పు కనిపిస్తుంది. ❑

# మొదటి తెలుగు మహిళా మైనింగ్ ఇంజినీర్‌గా..

**'భూగర్భ గనులు, తవ్వకాలంటే.. మగవాళ్లే గుర్తుకురావాలా? ఈ రంగంలో అమ్మాయి లెందుకు అడుగుపెట్ట కూడదు? పత్రికా ఇంటర్వ్యూలో ఓ మహిళా శాస్త్రవేత్త అన్నమాటలని ఆ అమ్మాయి మర్చిపోలేకపోయింది. ఆ మాటలే ఆమె కెరియర్‌ని మలుపు తిప్పాయి. కోల్ ఇండియాలో అంకం అఖిల సాహితిని మొదటి తెలుగు మహిళా మైనింగ్ ఇంజినీర్‌గా తీర్చిదిద్దాయి. ఆ అనుభవాలని గుర్చి మనం తెలుసుకుందాం.**



అబ్బాయిలకు మాత్రమే.. 2019 వరకూ భూగర్భగనుల్లో ఉద్యోగావకాశాల ప్రకటనలు ఇలానే ఉండేవి. ఇప్పుడిప్పుడే అమ్మాయిలు ఈ రంగంలోకి అడుగుపెడుతూ చరిత్ర సృష్టిస్తున్నారు. మాది జగిత్యాల జిల్లా కొడద కొడిమ్యాల మండలం. నాన్న జనార్దన్ ఆర్టీసీలో కండక్టర్‌గా పనిచేస్తున్నారు. అమ్మ పద్మ.. కొడిమ్యాల మాజీ ఎంపిటిసి సభ్యురాలు. కరీంనగర్‌లో ఇంటర్ అయ్యాక.. కొత్తగూడెం స్కూల్ ఆఫ్ మైన్స్‌లో ఇంజినీరింగ్ చదివా. 2022లో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి మాస్టర్స్ కూడా చేశా. ఇంట్లో వాళ్లని ఒప్పించి ఈ రంగంలోకి రావడానికి కారణం ఓ ఇంటర్వ్యూ.

**ఆమె స్ఫూర్తితో...** చంద్రాని వర్మ ప్రసాద్.. మన దేశంలో మొదటి మహిళా మైనింగ్ ఇంజినీర్‌ఆమె. వాళ్ల నాన్న మైన్ మేనేజర్. దాంతో ఆసక్తి కొద్దీ ఈ రంగంలో డిప్లొమా చేసినా, మహిళ అన్న కారణంతో క్షేత్రస్థాయిలో పనిచేయడానికి అప్పట్లో తనకి అవకాశం ఇవ్వలేదు. దానికోసం ఆమె పెద్ద పోరాటమే చేశారు. ఆ తర్వాత సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మైన్స్ అండ్ ఫ్యూయల్ రిసెర్చ్ సెంటర్‌లో సీనియర్ శాస్త్రవేత్తగా స్థిరపడ్డారు. ఆమె ఇంటర్వ్యూ చూసి, నేనూ మైనింగ్‌పై ప్రేమను పెంచుకున్నా. ఇంట్లో చెబితే ఒప్పుకోలేదు. అమ్మాయిలు అడుగుపెట్టని రంగం ఎలా ఉంటుందోనని కంగారు పడ్డారు. కానీ నా ఉత్సాహం చూసి కాదనలేకపోయారు. వేసవిలో ఒకేషనల్ శిక్షణలో భాగంగా బీటెక్ రెండు, మూడు సంవత్సరాల్లో సింగరేణి ఓపెన్‌కాస్ట్ మైనింగ్‌లో 45 రోజుల చొప్పున శిక్షణ అందుకున్నా. ఆ తర్వాత చేస్తే అక్కడే పని చేయాలన్నంత పట్టుదలగా ఉండేదాన్ని. కానీ అప్పటికి దక్షిణాది నుంచి భూగర్భ గనుల్లో పనిచేసే అమ్మాయిలే లేరు. మా ప్రొఫెసర్ల ప్రోత్సాహమే నన్ను ముందుకు నడిపించింది.

**కోల్ ఇండియాలో ఉద్యోగం....** ఎంటెక్ చివరి ఏడాది చదువుతుండగానే గేన్‌వెల్ కోమోసేల్స్ సంస్థలో ఉద్యోగం వచ్చింది. ఆ వెంటనే టాటా స్టీల్‌లో. దాంతో టాటా సంస్థలో చేరి నాలుగు నెలలు పనిచేశా. ఆ తర్వాత కోల్ ఇండియాలో అవకాశం వచ్చింది. తెలుగు రాష్ట్రాల నుంచి ఈ సంస్థలో ఉద్యోగం సాధించిన మొదటి అమ్మాయిని. ఇందులో ఎనిమిది విభాగాలు ఉంటాయి. అందులో వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ కంపెనీ ఒకటి. ఇందులో చేరిన మొదటి మహిళా ఇంజినీర్‌ని నేను. ప్రస్తుతం మహారాష్ట్రలోని బల్లార్షాలో భూగర్భ గనుల్లో పనిచేస్తున్నా. నిత్యం సవాళ్లు నిండిన పని ఇది. రోజూ భూగర్భ గనుల్లోకి 3కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లాలి. మగవాళ్లతో కలిసి పనిచేయాలి. ఎప్పుడైనా ప్రమాదకర వాయువులు వెలువడే అవకాశం ఉంటుంది. దానిని దృష్టిలో పెట్టుకొనే పనిచేసుకోవాలి. కానీ మేమెంతో మంది అమ్మాయిలకు స్ఫూర్తి. అందుకే సవాళ్లకు వెనుకడుగు వేయను. జనవరిలో నిర్వహించిన కర్మయోగా ప్రారంభ్ కార్యక్రమంలో భాగంగా మాపై చిత్రీకరించిన వీడియోను ప్రధాని నరేంద్రమోడీ ఎదుట ప్రదర్శించారు. అబ్బాయిలకు దీటుగా అమ్మాయిలు కూడా అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారు. మైనింగ్‌లో మన దేశంతోపాటు విదేశాల్లోనూ అమ్మాయిలకు మంచి ఉద్యోగావకాశాలున్నాయి. ❑



# బ్రిస్క్ వాక్ చేస్తున్నారా..



**బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు** ఎలా నడుస్తున్నారన్నది చాలా ముఖ్యం. 'సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్' (సిడిసి) నిబంధన ప్రకారం నిమిషానికి 100 అడుగులు ఉండేలా బ్రిస్క్ వాక్ చేయాలి. దీన్ని కన్నా ఎక్కువ అడుగులతో బ్రిస్క్ వాక్ చేస్తే తప్పుగా బ్రిస్క్ వాకింగ్ చేస్తున్నారని గమనించుకోవాలి.

- నడిచేటప్పుడు చేతులను ఎక్కువగా ఊపుతూ నడుస్తుంటారు. అలా చేస్తే బ్రిస్క్ వాకింగ్ సరిగా చేయడం లేదని అర్థం. చేతులను ఎక్కువగా ఊపడం వల్ల నడక వేగం ఏమీ పెరగదు. అందుకే మీ శరీరం సెంటర్ లైన్‌ని చేతుల కదలికలు దాటకుండా చూసుకోవాలి. బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు మోచేతులను 90 డిగ్రీల పొజిషన్‌లో ఉంచాలి. చేతులను బిగదీసినట్టు ఉంచకుండా రిలాక్సింగ్‌గా ఉంచాలి.
- బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు నడుమును అటు ఇటు తప్పుతుంటారు. ఫాస్ట్ రన్నింగ్ చేసేటప్పుడు అలా సహజంగా జరుగుతుంది. కానీ బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు మాత్రం అలా నడుమును ఇష్టమొచ్చినట్టు అటు ఇటు ట్విస్టు చేయకూడదు.
- బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు తల వంచుకుని నడిస్తే అటు ఇటు ట్విస్టు చేయకూడదు.
- బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు వెన్నుముకను నిటారుగా ఉంచామా లేదా అన్న దానిపై దృష్టిపెట్టాలి. వీపుగూనిగా పెట్టి ముందుకు వంగుతూ నడవొద్దు.
- బ్రిస్క్ వాక్‌లో కాళ్ల కదలికలు కూడా ముఖ్యమే. బొటనవేళ్ల ముందుకుపడేలా అడుగులు వేయాలి. కాలుపైకి ఎత్తి ముందుకు వేస్తూ హిప్ భాగం వద్ద తొడలు ఫ్లెక్సిబుల్‌గా పెట్టుకోవాలి.
- ఏటవాలు ప్రాంతంలో బ్రిస్క్ వాక్ చేసేటప్పుడు పాదాలను బ్యాలెన్స్ చేసుకోవాలి. వీపు భాగం నిటారుగా ఉంచాలి. చిన్న చిన్న అడుగులు వేస్తూ నడక వేగం తగ్గించాలి. మోకాళ్లను కొద్దిగా ముందుకు వంచాలి. ఇలా చేయడం వల్ల కీళ్లపై తక్కువ ప్రభావం పడుతుంది.

బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు ఈ విషయాలను గుర్తు పెట్టుకుంటే మంచి ఫలితాలు పొందవచ్చు. ❑

## చెలి చిట్కా



గోధుమపిండి, ఉప్పు ఒకే మోతాదులో తీసుకొని తగినంత వెనిగర్ చేర్చి మిశ్రమంలా తయారు చేయాలి. దీంతో రాగిపాత్రలు తోమితే కొత్తవాటిలా కనిపిస్తాయి. ❑

# టిక్కా.. టిక్కా.. రుచులు

**రేష్మి, తోపు, కాసుంది ముర్గ్, ముల్తానీ పనీర్.. ఇలా టిక్కాల్లో ఎన్ని వైరైటీలో! దేన్ని చూసినా నోరూరుతుంది. కానీ పెద్ద ప్రహసనంలా ఎక్కువ సమయం పడుతుందంటే.. చేసేందుకు కొంచెం వెనకాడతాం. అందుకే.. సులువుగా పూర్తయ్యే ఈ టిక్కా రకాలు చేసి ఆస్వాదించండి!**


## రాజ్మా గలౌటి



**కావలసినవి :...** రాజ్మా బీన్స్- కప్పు, బంగాళదుంపలు-2, బ్రెడ్ ముక్కలు-3 చెంచాలు, ఉల్లిపాయ-1, అల్లం వెల్లుల్లి ముద్ద -చెంచా, పచ్చిమిర్చి-2, పసుపు-అర చెంచా, కాశ్మీరీ రెడ్ చిల్లీ పౌడర్-రెండు చెంచాలు, ధనియాల పొడి, జీలకర్ర పొడి, గరం మసాలా-చెంచా చొప్పున, మిరియాల పొడి-అరచెంచా, పుదీనా ఆకులు-కొద్దిగా, కొత్తిమీర తరుగు-చారెడు, వెన్న-చెంచా, నూనె, ఉప్పు.

**తయారీ :** ముందు రోజు రాత్రి నానబెట్టిన రాజ్మా గింజలు, బంగాళదుంపలను ఉడికించాలి. రాజ్మాలో నీటిని తీసేసి గ్రైండ్ చేయాలి. బంగాళదుంపల పొట్టు తీసి మెదపాలి. కడాయిలో నూనె కాగాక.. ఉల్లిపాయ ముక్కలు, పుదీనా ఆకులు, అల్లం వెల్లుల్లి ముద్ద, పచ్చిమిర్చి ముక్కలు, ఉప్పు, పసుపు, ధనియాల పొడి, జీలకర్ర పొడి, గరం మసాలా, మిరియాల పొడి, కారం-వరుసగా వేయాలి. అవి కొంచెం వేగాక గ్రైండ్ చేసిన రాజ్మా, బంగాళదుంపల ముద్ద, బ్రెడ్ ముక్కలు వెన్న వేసి రెండు నిమిషాలు సన్న సెగ మీద ఉంచి దించేయాలి. కాస్త చల్లారనిచ్చి.. కొత్తిమీర తరుగు వేసి మెత్తగా అయ్యేలా కలిపి.. ఆ మిశ్రమంతో గలౌటీలు చేసి, ప్యాన్‌లో వేయిస్తే సరిపోతుంది.

## ఇడ్లీతో..



**కావలసినవి :** ఇడ్లీ పిండి-పావు కిలో,కొత్తిమీర తరుగు-చారెడు, క్యారెట్ తురుము, సన్నగా తరిగిన బీన్స్, పచ్చి బఠాణీలు - ఒక్కో కప్పు చొప్పున, జీలకర్ర పొడి, కారం-చెంచా చొప్పున, పసుపు-పావు చెంచా, గరంమసాలా- అరచెంచా, నూనె, ఉప్పు-తగినంత.

**తయారీ :** ఆవిరి మీద ఉడికించి తీసిన ఇడ్లీలు చల్లారాక.. చిన్న ముక్కలుగా చేసుకోవాలి. అందులో కొత్తిమీర, క్యారెట్ తురుము, బీన్స్ ముక్కలు, ఉడికించిన బఠాణీలు, కారం, ఉప్పు, పసుపు, గరంమసాలా, జీలకర్ర పొడి-వేసి బాగా కలపాలి. ఆ మిశ్రమాన్ని నిమ్మకాయ పరిమాణంలో తీసుకుని టిక్కాలుగా చేసకోవాలి. చేతులకు నూనె రాసుకుని చేస్తే.. అతుక్కోకుండా ఉంటాయి. ప్యాన్‌లో కొద్దిగా నూనె వేసి దోరగా వేయించాలి. వాటిని తిరగేసి రెండోవైపు కూడా వేయిస్తే సరి.. ఇడ్లీలు విసుగనిపించినప్పుడు ఇలా చేస్తే అంతా ఇష్టంగా తింటారు.

## మష్రూమ్స్‌తో..



**కావలసినవి :** యోగర్ట్-కప్పు, అల్లం వెల్లుల్లి ముద్ద - చెంచా, కాశ్మీరీ కారప్పొడి-రెండు చెంచాలు, గరం మసాలా-చెంచా, మెంతి ఆకుల పొడి-చెంచా, వెన్న-చెంచా, నిమ్మరసం-అర చెంచా, బటన్ మష్రూమ్స్-16, రెడ్ క్యాప్సికం-3, గ్రీన్ క్యాప్సికం-3, నూనె, ఉప్పు.

**తయారీ :** ముందుగా మష్రూమ్స్‌ను కడిగి సిద్ధం చేసుకోవాలి. రెడ్, గ్రీన్ క్యాప్సికం కొంచెం పెద్ద ముక్కలుగా కోసుకోవాలి. ఒక పాత్రలో యోగర్ట్, అల్లం వెల్లుల్లి ముద్ద, కాశ్మీరీ కారప్పొడి, గరం మసాలా, మెంతి ఆకుల పొడి, ఉప్పు, నిమ్మరసం, మష్రూమ్స్, క్యాప్సికం ముక్కలు వేసి బాగా కలపాలి. అరగంట నానబెట్టి.. మష్రూమ్స్, రెడ్, గ్రీన్ క్యాప్సికంలను పుల్లలకు గుచ్చిర అవెన్‌లో బేక్ చేయాలి. పది నిమిషాల తర్వాత బయటకు తీసి, బ్రష్‌తో కొంచెం వెన్న అద్దితే సరిపోతుంది. ఇవి గ్రీన్ చట్నీతో చాలా బాగుంటాయి.

## పనీర్‌తో...



**కావలసినవి :** బంగాళ దుంపలు-3, పనీర్-కప్పు, పచ్చిమిర్చి-4, అల్లం వెల్లుల్లి ముద్ద-చెంచా, పసుపు-పావు చెంచా, జీలకర్ర పొడి, ఛాట్ మసాలా, ఆమ్‌చూర్, కారం-చెంచా చొప్పున, పుదీనా ఆకులు-చారెడు, కత్తిమీర తరుగు అరకప్పు, మొక్కజొన్న పిండి-అరకప్పు, నిమ్మరసం-చెంచా, నూనె, ఉప్పు.

**తయారీ :** బంగాళ దుంపలను ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదపాలి. అందులో పచ్చిమిర్చి ముక్కలు, అల్లం వెల్లులి ముద్ద, పసుపేఉ, కారం, ఉప్పు, జీలకర్ర పొడి, ఆమ్‌చూర్, ఛాట్ మసాలా, పుదీనా ఆకులు, కొత్తిమీర తరుగు, మొక్కజొన్న పిండి, నిమ్మరసం వేసి బాగా కలపాలి. మిశ్రమం మృదువుగా అయ్యాక చిన్న ఉండలుగా తీసుకుని టిక్కాలు చేసి బంగారు రంగు వచ్చేదాకా రెండు వైపులా వేయిస్తే సరి. ఘుమఘుమలాడే పనీర్ టిక్కా రెడీ!

## కాశ్మీరీ పాలక్ మలై ..

**కావలసినవి :** యోగర్ట్, మలై- పావుకప్పు చొప్పున, కాశ్మీరీ కారప్పొడి-చెంచా, నిమ్మరసం-చెంచా, వెన్న-చెంచా, అల్లం వెల్లుల్లి ముద్ద, మిరియాలపొడి- అర చెంచా, పచ్చిమిర్చి-3, గరం మసాలా-పావు చెంచా, జీలకర్ర పొడి-అరచెంచా, కస్తూరి మెంతి-చెంచా, మొక్కజొన్నపిండి-చెంచా, ఉల్లిపాయ-1, క్యాప్సికం-2, పనీర్-12 క్యూబ్స్, నూనె, ఉప్పు.

**తయారీ :....** మలై, యోగర్ట్, నిమ్మరసం, అల్లం వెల్లుల్లి ముద్ద, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, కాశ్మీరీ కారప్పొడి, ఉప్పు, మిరియాల పొడి, గరం మసాలా, జీలకర్ర పొడి, మెత్తగా నలిపిన కస్తూరి మెంతి, మొక్కజొన్న పిండి, వెన్న, ఉల్లి, క్యాప్సికం ముక్కలు వేసి కలపాలి. అందులో పనీర్ కూడా వేసి చితకకుండా కలిపి అరగంట పాటు నాననివ్వాలి. తర్వాత ఉల్లి, క్యాప్సికం, పనీర్.. ముక్కలను పుల్లలకు గుచ్చి ప్యాన్‌లో కొద్ది నూనెతో వేయించాలి. అంతే వహ్వా అనిపించే కాశ్మీరీ పాలక్ మలై సిద్ధం. ❑



# దేవుడికి తగిన సమయాన్ని ఇస్తున్నామా?

'యెహోవా యొద్ద ఒక్క వరము అడిగితిని, దానిని నేను వెదకుచున్నాను. యెహోవా ప్రసన్నతను చూచుటకును ఆయన ఆలయములో ధ్యానించుటకును నా జీవితకాలమంతయు నేను యెహోవా మందిరములో నివసింపగోరుచున్నాను' (కీర్తన 27:4). దావీదు మహారాజు రాసిన ఈ కీర్తనలో దేవుడి మందిరంపట్ల ఆయనకున్న ఆసక్తిని, ఆరాధన భావాన్ని మనం గ్రహించవచ్చు. దావీదు ఒక రాజు. ఎన్నో బాధ్యతలు కలిగి ఉండేవి. నిత్యం ప్రజల యోగక్షేమాల్ని చూస్తూ ఉండాలి. శత్రువుల నుంచి తన దేశాన్ని, ప్రజల్ని కాపాడుకోవాలి. ఎన్నో పనుల ఒత్తిడిలు ఉంటాయి. అయినా ఇవేవీ దేవుడి ఆలయానికి వెళ్లేందుకు కానీ, ఆయనను ఆరాధించేందుకు కానీ అడ్డుగా మారలేదు. అవును నిజంగా మనం దేవుడి సన్నిధికి వెళ్లాలి, ఆయనను ఆరాధించాలి అనే దృఢమైన మనసు ఎవరికైతే ఉంటుందో వారు ఆయన సన్నిధికి పరుగులుతీస్తూ వెళ్తారు. ఎన్ని పనులున్నా, పరిస్థితులు అనుకూలించకపోయినా సరే దేవుడి సన్నిధికోసం తపిస్తుంటారు. మనం దేవుడిని ఎంతగా ఘనపరుస్తామో దేవుడు మనల్ని అంతగా ఘనపరుస్తాడు. మనం దేవుడిపై ఎంతటి భయభక్తులు కలిగి ఉంటామో ఆయన కూడా మనపై అంతటి ఆసక్తిని చూపిస్తాడు. 'ఎవడు దీనుడై నలిగిన హృదయముగలవాడై నా మాట విని వణకుచుండునో వానినే నేను దృష్టించుచు న్నాను' (యెషయా 66:2). దేవుడి కనుదృష్టి మనపై ఉండాలంటే మనం కూడా ఎప్పుడూ దీనమనసుతో దేవుడిని సేవించడం అలవర్చుకోవాలి. ఆయన వాక్యాన్ని ధ్యానించాలి. 'వీరు అపొస్తలుల బోధయందును సహవాసమందును, రొట్టె విరుచుటయందును ప్రార్థన చేయుటయందును ఎడతెగక యుండిరి' (అపొ 2:42). దేవుడిని విశ్వసించిన మనం నిత్యం ఈ నాలుగు విధానాల్లో ఉన్నప్పుడే మన ఆధ్యాత్మిక జీవితం బాగుంటుంది. తద్వారా దేవుడిని అన్నివిధాలుగా సేవించగలం. ప్రస్తుతం అపవాది మనల్ని దేవుడి సన్నిధిలో ఎక్కువ సమయం గడపకుండా అనేక పనుల భారాన్ని మనపై వేసి, సమయం లేనివిధంగా చేస్తున్నాడు. కాబట్టి దేవుడికి తగిన సమయాన్ని కేటాయించి, ఆయనను సేవిద్దాం. దేవుడు మనకందరికీ అట్టి కృపను దయచేయును గాక..



అంతర్వాణి

-పి.వాణిపుష్ప

# పెట్రోలియం జెల్లీతో..

చర్మ సంరక్షణలో భాగంగా అనేక సౌందర్య సాధనాలు వాడుతాం. అయితే పెట్రోలియం జెల్లీ రెండు మూడు రకాలుగా ఉపయోగపడుతుంది. మేకప్ తొలగించేందుకు, కనుబొమలను అందంగా మలచుకునేందుకు, పర్ఫ్యూమ్ ఎక్కువ సమయం నిలిచి ఉండేందుకు పెట్రోలియం జెల్లీని వాడవచ్చు. అదెలాగంటే..

- పెట్రోలియం జెల్లీ పర్ఫ్యూమ్ ప్రైమర్‌గా పనిచేస్తుంది. ఇది పర్ఫ్యూమ్ అణువులను పట్టి ఉంచి ఎక్కువ సమయం పరిమళం నిలిచి ఉండేలా చూస్తుంది. ఫ్లస్ పాయింట్ల 'చెవుల వెనుక, మెడపై భాగం, ముంజేతి) మీద కొద్ది పెట్రోలియం జెల్లీ రాసుకున్న తరువాత పర్ఫ్యూమ్ స్ప్రే చేసుకోవాలి.
- కళ్ల మీది నల్లటి వలయాలు పోవాలంటే కాటన్ బాల్ లేదా మేకప్ రిమూవర్ ప్యాడ్ మీద కొద్ది పెట్రోలియం జెల్లీ రాసి కళ్ల మీద 10 నిమిషాలు ఉంచాలి. దాంతో ఐషాడో కరిగి తొలగించడం సులభం అవుతుంది. అంతేకాదు కళ్ల కింద గీతలు ఏర్పడకుండా చూస్తుంది.
- కాటుక సరిపడా లేనప్పుడు పెట్రోలియం జెల్లీతో కనురెప్పలను అందంగా మార్చేయవచ్చు. క్యూటిప్ అంత పెట్రోలియం జెల్లీ తీసుకొని కాటుక మాదిరి కనురెప్పల మీద దిద్దుకుంటే సరి. ❑



# నేడు ఇంగ్లాండ్‌తో భారత్ ఢీ

## లక్నో వేదికగా 2గంటలకు మ్యాచ్ ప్రారంభం

**లక్నో:** 2023 వరల్డ్‌కప్‌లో టీంఇండియా దూసుకుపోతుంది. అడిన 5మ్యాచ్‌లల్లో అన్నింటిలోనూ గెలిచి విజయకేతనం ఎగురవేసింది. ఇక తర్వాతి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్స్ ఇంగ్లాడ్‌తో నేడు తలపడనుంది. లక్నోవేదికగా మధ్నాహ్నం 2గంటల నుంచి ఈమ్యాచ్ జరగనుంది. ఓటమి ఎరుగకుండా తన ఫామ్‌ను కొనసాగిస్తున్న చేస్తున్న టీమిండియా ఇంగ్లాండ్‌పై గెలుపుకోసం కన్నేసింది. వరోవైపు భారత్‌పై గెలిచి తమసత్తానిరూపించుకోవాలని ఇంగ్లాండ్ భావిస్తుంది. ఇదిలా ఉంటే ..గాయం కారణంగా ఈమ్యాచ్‌కు కూడా టీమిండియా ఆల్‌రౌండర్ హార్ధిక్ పాండ్యా దూరమయ్యాడు. దీంతో ఆతని స్థానంలో సూర్యకుమార్‌ను ఆడించాలనే ఆలోచనతో టీంమేనెజ్‌మెంట్ ఉన్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉంటే .న్యూజిలాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సూర్య ఏమాత్రం ప్రభావం చూపలేదు. అయితే ఇంగ్లాండ్‌తో మ్యాచ్‌లో టీంఇండియా ఒకేమార్పుతో బరిలోకి దిగనున్నట్లు సమాచారం. మహ్మద్‌సిరాజ్ ఆడే అవకాశాలు లేకపోవడం..లోక్నోలో స్పిన్‌కు ఎక్కువగా అనుకూలం ఉండటం కారణంగా అతని స్థానంలో వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్వన్‌ను ఆడించనున్నట్లు తెలుస్తుంది.

# పోరాడి ఓడిన న్యూజిలాండ్




## ఉత్కంఠ పోరులో 5పరుగుల తేడాతో ఆస్ట్రేలియా గెలుపు

**ధర్మశాల:** వన్డేప్రపంచకప్‌లో భాగంగాన్యూజిలాండ్‌తో జరిగిన ఉత్కంఠ పోరులో ఆస్ట్రేలియా ఐదు పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన అసీస్‌జట్టు 49.2ఓవర్లలో 388పరుగులకు ఆలౌటైంది. ఈలక్ష్యచేధనలో కివీస్ నిర్ణీత 50ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 383 పరుగులు చేసింది. రచిన్ రవీంద్ర (108: 82బంతుల్లో 8ఫోర్లు, 5సిక్స్‌లు ) సెంచరీ వృధా అయ్యింది. డారిల్ మిచెల్ (54: 51బంతుల్లో 6ఫోరున్ల ,1సిక్స్)తో ఆఫ్‌సెంచరీ చేశాడు. చివర్లో జేమ్స్ నీషమ్ (58: 39బంతుల్లో 3ఫోర్లు, 3సిక్స్‌లు ) దూకుడుగా ఆడినా జట్టును విజయతీరాలకు చేర్చలేకపోయారు. దేవాన్ కాన్వే (28), విల్‌యంగ్ (32), టామ్ లేథమ్ (21), గ్లెన్ పిలిప్స్ (12) మిచెల్ శాంట్నర్ (17) భారీ ఇన్నింగ్స్ ఆడలేకపోయారు. ఆస్ట్రేలియా బోలర్లలో ఆడమ్ జంపా 3, హేజిల్‌వుడ్ 2, కమిన్స్ 2, మ్యాక్స్‌వెల్ ఒకవికెట్ తీశారు. అసీజ్‌కు ఇది వరుసగా నాల్గొవ విజయం కాగా .న్యూజిలాండ్‌కు రెండో ఓటమి.

అంతకుముందు బ్యాటింగ్ చేసిన అసీస్‌జట్టులో ఓపెనర్ ట్రావిస్‌హెడ్ (109: 67బంతుల్లో 10ఫోర్లు ,7సిక్సులు) సెంచరీ సాధించాడు. కేవలం 59బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసి వేగవతంమైన సెంచరీ చేసిన ఓపెనర్‌గా రికార్డు సృష్టించాడు. డేవిడ్ వార్నర్ (81: 65బంతుల్లో 5ఫోర్లు, 6సిక్స్‌లు )మరోసారి కీలక ఇన్నింగ్స్ ఆడారు. వీరిద్దరూ కలిసి మొదటివికెట్‌కు 175 పరుగులు జోడించారు.

అయితే కివీస్ బౌలర్లు పుంచుకుని వికెట్లు తీయడంతో అసీస్ ఇన్నింగ్స్ కాస్త నెమ్మదించింది. కానీ చివర్లో గ్లెన్ మ్యాక్స్‌వెల్ (41: 24బంతుల్లో 5ఫోర్లు ,2సిక్స్‌లు), కెప్టెన్ ప్యాట్ కమిన్స్ (37: 14బంతుల్లో 2ఫోర్లు, 4సిక్సులు )దూకుడుగా ఆడారు. ఇంగ్లీష్ (38), మిచెల్ మార్ష్ (36) పర్వాలేదనిపించారు. స్టీవ్ స్మిత్ (18), మార్నస్ లబుషేన్ (18) విఫలమయ్యారు. కివీస్‌బౌలర్లలో బౌల్ట్ 3, గ్లెన్ పిలిప్స్ 3, మిచెల్ శాంట్నర్ 2, మ్యాట్ హెన్రీ, జేమ్స్ నీషమ్ చెరో వికెట్ తీశారు.

# ప్రపంచకప్‌లో మరో సంచలనం

## బంగ్లాదేశ్‌పై నెదర్లాండ్స్ గెలుపు

## 87 పరుగుల తేడాతో ఘనవిజయం



**కలకత్తా:** భారత్ వేదికగా జరుగుతన్న వన్డే ప్రపంచకప్ సంచలనాలకు నెలవుగా మారింది. ఈమెగా టోర్నిలో నెదర్లాండ్స్ మరోజట్టుకు షాకిచ్చింది. మొన్న సౌతాఫ్రికాను ఓడించిన నెదర్లాండ్ నేడు బంగ్లాదేశ్‌ను చిత్తు చేసింది. శనివారం కోల్‌కతాలోని ఈడెన్‌గార్డెన్స్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో 87పరుగుల తేడాతో విజయం సాధించింది. 230 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ జట్టు 42.2 ఓవర్లలో 142పరుగులకు ఆలౌటైంది. బంగ్లా బ్యాటర్లలో మెహిదీ హాసన్ మిరాజ్ (35: 40బంతుల్లో 5ఫోర్లు, 1సిక్స్ )ఫర్వాలేదనిపిచ్చాడు. మమ్మాదుల్లా (20), ముస్తాఫిజుర్ రెహమాన్ (20), మహేదీ హాసన్ (17), తాంజిద్ హాసన్ (15) రెండు అంకెల స్కోరు సాధించారు. లిటన్‌దాస్ (3), నజ్ముల్ హుస్సేన్ శాంటో (9), కెప్టెన్ షకీబ్ అల్ హసన్ (5), ముష్పికర్ రహీమ్ (1)లు విఫలం కావడంతో బంగ్లాదేశ్‌జట్టుకు ఓటమి తప్పలేదు. నెదర్లాండ్స్ బౌలర్లలో పాల్‌వాన్ మీకెరెన్ నాలుగు వికెట్లు తీశాడు. బాస్‌లీడే రెండు వికెట్లు పడగొట్టాడు. లోగాన్ వాన్‌బీక్, అర్యన్ దత్, కోలిన్ అకెర్మాన్ తలా ఒక వికెట్ తీశారు.

**రాణించిన కెప్టెన్ స్కాట్‌ఎడ్వర్డ్స్...**

టాస్‌గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన నెదర్లాండ్స్ నిర్ణీత 50ఓవర్లలో 229 పరుగులలకు అలౌటైంది. కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ (68: 89బంతులోన్ల 6ఫోర్లు)తో హాఫ్ సెంచరీ చేశాడు. వెస్లి బరేసి 41, సిబ్రాండ్ ఎంగెల్‌బ్రెక్ట్ 35, లోగాన్‌వాన్ బీక్ 23పరుగులు చేశారు. అయితే నెదర్లాండ్ బ్యాటింగ్ మొదట్లో స్వల్ప వ్యవధిలోనే రెండు షాకులు తగిలాయి. 4పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈదశలో అకెర్మాన్ (15)తో జట్టుకట్టిన బరేసి నిలకడగా ఆడి ఇన్నింగ్ చక్కదిద్దాడు. ఈక్రమంలో హాఫ్‌సెంచరీ దిశగా సాగుతున్న బరేసిని ముష్తాఫిజుర్ పెవిలియన్‌కు పంపాడు. తరువాతి ఓవర్‌లోనే షకీబ్‌బౌలింగ్‌లో అకెర్మాన్ ఔటయ్యాడు. బంగ్లాదేశ్ బౌలర్లలో ముస్తాఫిజుర్ రెహమాన్, షోరిపుల్ ఇస్లాం, మహేదీ హాసన్, తస్కిన్ అహ్మద్‌లు తలా రెండు వికెట్లు తీశారు. కెప్టెన్ షకీబ్ ఓవికట్ పగగొట్టాడు.

# 'మాకు రూ.20 కోట్లు ఇవ్వకుంటే చంపేస్తాం'..

## ముఖేష్ అంబానీకి మరోసారి బెదిరింపులు

**ముంబై, అక్టోబరు 28:** ప్రముఖ పారిశ్రామికవేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీకి మరోసారి బెదిరింపులు రావడం కలకలం రేపింది. అంబానీ కంపెనీకి చెందిన ఓ ఇ-మెయిల్ ఐడికి గుర్తుతెలియని వ్యక్తి నుంచి బెదిరింపు మెయిల్ వచ్చింది. 'మా దగ్గర మంచి షూటర్లున్నారు. రూ.20కోట్లు ఇవ్వకపోతే చంపేస్తాం' అని ఆ మెయిల్‌లో ఆగంతకులు బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో, ముఖేష్ అంబానీ సెక్యూరిటీ ఇన్‌ఛార్జ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన ముంబై గాయ్‌దేవీ పోలీసులు ఘటనపై దర్యాప్తు చేపట్టారు. షాదాబ్ ఖాన్ అనే వ్యక్తి నుంచి ఆ బెదిరింపు మెయిల్ వచ్చినట్లు గుర్తించారు. అతడి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గతేడాది కూడా అంబానీ కుటుంబానికి ఇలాంటి బెదిరింపులు వచ్చిన విషయం విదితమే. 2022 ఆగస్టు 15వ తేదీన ఓ వ్యక్తి రిలయన్స్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న హార్‌కిసాన్ దాస్ ఆసుపత్రికి బెదిరింపు ఫోన్ వచ్చింది. ఆసుపత్రిని పేల్చేస్తామని, అంబానీ కుటుంబాన్ని చంపేస్తామని నిందితుడు బెదిరించాడు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు ఓ వ్యక్తిని అరెస్టు చేశారు.



2021లో అంబానీ నివాసం ఆంటిలియా సమీపంలో పేలుడు పదార్థాలతో కూడిన ఓ స్కార్పియో కారును నిలిపి ఉంచడం సంచలనం సృష్టించిన విషయం విదితమే. ఈ ఘటన జరిగిన వారం రోజులకే స్కార్పియో యజమాని మన్‌సుఖ్ హీరేన్ అనుమానాస్పద రీతిలో చనిపోయారు. ఈ కేసులను తొలుత ఇన్‌స్పెక్టర్ సచిన్ వాజే దర్యాప్తు చేపట్టగా, తర్వాత ఆయనే ప్రధాన సూత్రధారిగా తేలడం విశేషం. దీంతో ఎన్ఐఏ అధికారులు ఆయనను అరెస్టు చేశారు. ఈ ఘటన తర్వాత నుంచి ముఖేష్ అంబానీ, ఆయన కుటుంబ సభ్యులకు కేంద్ర ప్రభుత్వమే భద్రత కల్పిస్తోంది.

# ఐపిఒకు 'హోనసా కన్జుమర్' లిమిటెడ్

**ముంబై, అక్టోబరు 28:** ఇటీవల వరుస ఐపిఒలకు కొద్దిగా విరామం వచ్చింది. అయితే ఈ గ్యాప్ తర్వాత మార్కెట్లోకి కొత్త కంపెనీ ఐపిఒ ఈ నెలలో ప్రారంభం అవుతోంది. చాలా మంది రిటైల్ ఇన్వెస్టర్ల కన్ను ఇప్పుడు దీనిపై పడింది. వినియోగదారులకు నేరుగా ఉత్పత్తులను విక్రయించే మామాఎర్త్ మాతృ సంస్థ హోనసా కన్జుమర్ లిమిటెడ్ తన ఐపిఒతో ఈ నెల మార్కెట్లోకి వచ్చేస్తోంది. రిటైల్ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం ఈ ఐపిఒ అక్టోబరు 31న తెరవబడుతోంది. నవంబరు 2న ఐపిఒ క్లోజ్ అవుతున్నప్పటికీ అక్టోబరు 30న యాంకర్ ఇన్వెస్టర్ల కోసం తెరవబడనున్నట్లు సెబి ఫైలింగ్స్ ప్రకారం వెల్లడైంది. ఈ ఐపిఒలో రూ.365 కోట్ల విలువైన ఈక్విటీ షేర్ల ప్రైస్ ఇష్యూ ఉంటుందని కంపెనీ వెల్లడించింది. ఇదే క్రమంలో 41.25 మిలియన్ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ రూపంలో విక్రయిస్తున్నట్లు వెల్లడైంది. ఇది గతంలో విక్రయించాలనుకున్న 46.82 మిలియన్ షేర్ల కంటే తక్కువ కావడం విశేషం. ఐపిఒ కోసం కంపెనీ మార్కెట్ రెగ్యులేటరీ సెబీ వద్ద డిసెంబరు 2022లోనే ముసాయిదా సమర్పించినప్పటికీ, ఆగస్టు 2023లో దీనికి సంబంధించిన అనుమతులు వచ్చాయి. కంపెనీ తన షేర్ల




ఎన్ఎస్ఇ, బిఎస్ఇలలో ఏకకాలంలో లిస్టింగ్ చేయాలని నిర్ణయించింది. కంపెనీ షేర్లు స్టాక్ మార్కెట్ లిస్టింగ్ నవంబరు 10నఉంటుందని తెలిసింది. ఈ కంపెనీని 2016లో భార్యాభర్తలు వరుణ్-గజల్ అలఘ్ కలిసి స్థాపించారు. అయితే 2022లో కంపెనీ యూనీకార్న్‌గా గుర్తింపుపొందింది. తాజా ఐపిఒ ద్వారా చాలా మంది పెట్టుబడి దారులు కంపెనీలో తమ వాటాలను విక్రయించాలని చూస్తున్నారు. తాజా ఐపిఒలో కంపెనీతన ఉద్యోగులకు కోటి రూపాయలు విలువైన షేర్లను రిజర్వ్ చేసింది. కంపెనీ వ్యాపారం విషయానికి వస్తే బ్యూటీ, బేబీకేర్, స్కిన్‌కేర్ ఉత్పత్తులను తయారుచేసి నేరుగా వినియోగదారులకు విక్రయిస్తోంది.


# వాణిజ్యం

# ప్రైవేటు బ్యాంకులకు ఆర్‌బిఐ ఆదేశం

**ముంబై, అక్టోబరు 28:** బోర్డులో ఎండీ, సిఇఒతోపాటు ఇద్దరు హోల్‌టైమ్ డైరెక్టర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్ని ప్రైవేటు బ్యాంకులు, విదేశీ బ్యాంకుల సబ్సిడరీలను ఆర్‌బిఐ కోరింది. వారసత్వ బదిలీకి వీలుగా ఈ సూచన చేసింది. బ్యాంకింగ్ రంగంలో పెరుగుతున్న సంక్లిష్టతల నేపథ్యంలో ప్రస్తుత, భవిష్యత్తులో రాబోయే సవాళ్లను ఎదుర్కొనేందుకు వీలుగా సమర్థవంతమైన సీనియర్ మేనేజ్‌మెంట్ బృందం అవసరమని గుర్తు చేసింది. 'ఇలాంటి సమర్థవంతమైన బృందాన్ని ఏర్పాటుచేయడం వల్ల నాయకత్వ బదిలీకి కూడా సాయపడుతుంది. ఎండీ, సిఇఒలకు సంబంధించి గరిష్ట వయసు నిబంధనల అమలుకు వీలు కల్పిస్తుంది' అని ఆర్‌బిఐ తన తాజా ఆదేశాల్లో పేర్కొంది. కార్యకలాపాల స్థాయి, వ్యాపారం, సంక్లిష్టతలు, ఇతర అంశాల ఆధారంగా బోర్డులో గరిష్టంగా ఎంత మంది హోల్‌టైమ్ డైరెక్టర్లు ఉండాలనే అంశాన్ని బ్యాంకుల బోర్డులు నిర్ణయించుకోవచ్చని పేర్కొంది. హోల్‌టైమ్ డైరెక్టర్లకు సంబంధించి ప్రస్తుత బ్యాంకు బోర్డులు కనీస అవసరాలకు అనుగుణంగా లేవంటూ, ఇక్కడినుంచి నాలుగునెలల్లోగా హోల్ టైమ్ డైరెక్టర్ల నియామకం విషయమై ప్రతిపాదనలను సమర్పించాలని కోరింది.

# బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, అక్టోబరు 28:** బంగారం ధరలు భగ్గున మండిపోతున్నాయి. ప్రపంచ పరిస్థితులతో అనూహ్యంగా యూటర్న్ తీసుకున్న గోల్డ్ ధరలు భారతీయ కొనుగోలుదారులను నిరాశకు గురిచేస్తున్నాయి. 22 క్యారెట్ల పసిడి ధరలు శనివారం 10 గ్రాములకు రూ.600 పెరిగాయి. దీంతో దేశంలోని ప్రధాన నగరాల్లో రిటైల్ విక్రయ ధరలను పరిశీలిస్తే, చెన్నైలో రూ.57,550, ముంబైలో రూ.57,400, ఢిల్లీలో రూ.57,550, కోల్‌కతాలో రూ.57,400, కేరళలో రూ.57,00, పుణెలో రూ.57,400, వడోదరలో రూ.57,450, జైపూర్‌లో రూ.57,550, కోయంబత్తూరులో రూ.57,550, నాసిక్‌లో రూ.7,430, మైసూర్‌లో రూ.57,400, గురుగామ్‌లో రూ.57,550, బళ్లారిలో రూ.57,400, నోయిడాలో రూ.57,550 వద్ద కొనసాగాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల బంగారం ధర 10గ్రాములకు రూ.660 మేర పెరిగింది. దీంతో చెన్నైలో రూ.62,780, ముంబైలో రూ.62,620, ఢిల్లీలో రూ.62,770, కోల్‌కతాలో రూ.62,620, కేరళలో రూ.62,620, పుణెలో రూ.62,620, వడోదలో రూ.62,670, జైపూర్‌లో రూ.62,770, కోయంబత్తూరులో రూ.62,780, నాసిక్‌లో రూ.62,650, మైసూరులో రూ.62,620, గురుగామ్‌ల రూ.62,770, బళ్లారిలో రూ.62,620, నోయిడాలో 62,770 రూపాయలుగా ఉన్నాయి. అదేవిధంగా తెలుగు రాష్ట్రాల్లోని నగరాల్లో హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలలో 22 క్యారెట్ల పసిడి ధర 57,400 రూపాయలు, 24 క్యారెట్ల గోల్డ్ రేటు 62,620 రూపాయల వద్ద కొనసాగాయి. ఇక వెండి ధరలు కేజీకి 77,500 రూపాయలుగా ఉంది. ప్రస్తుతం ఉన్న స్థితిలో చాలా మంది బంగారం కొనాలా, వాయిదా వేసుకోవాలా అనే అయోమయంలో ఉన్నారు. యుద్ధ భయాలు కొనసాగుతున్న వేళ మరింత కాలం బంగారంలో పెట్టుబడులకు సరైన సమయం కాదని తెలుస్తోంది.




# '70 పని గంటల' వ్యాఖ్యను స్వాగతించిన జిందాల్

**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్ చేరాలంటే దేశ యువత వారానికి 70 గంటల చొప్పున పనిచేయాల్సిన అవసరం ఉందని ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి వ్యక్తం చేసిన అభిప్రాయంపై పలువురు ప్రముఖులు స్పందిస్తున్నారు. జెఎస్‌డబ్ల్యూ చైర్మన్ సజ్జన్ జిందాల్ నారాయణమూర్తి అభిప్రాయానికి సానుకూలత వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని రోజుకు 14 నుంచి 16 గంటలు పనిచేస్తారని వెల్లడించారు. 'నారాయణ మూర్తి అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను. ఆయన మాట్లాడింది అంకితభావం గురించి. మనమంతా గర్వపడేలా 2047లో భారత్‌ను సూపర్‌పవర్‌గా మార్చాలి. వేగంగా అభివృద్ధి చెందుతున్న మనలాంటి దేశానికి వారానికి ఐదు రోజుల పని విధానం అవసరం లేదు. మన ప్రధాని మోడీ రోజూ 14 నుంచి 16 గంటలు పనిచేస్తున్నారు. నా తండ్రి రోజుకు 12 నుంచి 14 గంటలు సంస్థ ఎదుగుదలకు కేటాయించేవారు. నేను 10 నుంచి 12 గంటలు పనిచేస్తున్నా' అని జిందాల్ అన్నారు. మోడీ గతంలో చెప్పిన విషయాన్ని ఉదహరించారు. 'మన పనిలో ఆనందాన్ని, దేశ అభివృద్ధిని చూడాలి. అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మన పరిస్థితులు, సవాళ్లు భిన్నమైనవి. ఆ దేశాల ప్రజలు వారానికి నాలుగు నుంచి ఐదు రోజులు పనిచేస్తున్నారు. వారి ముందు తరాలు సుదీర్ఘంగా పనిచేయడమే అందుకు కారణం. అందుకే వేరే దగ్గరి వర్క్ వీక్‌ను మనకు ప్రమాణంగా చూడలేం. భారత్‌కున్న అతిపెద్ద సానుకూలత యువతే. అందుకే భారత్‌కు సూపర్ పవర్ హోదా కోసం యువత విశ్రాంతి కంటే పనికే ప్రాధాన్యత ఇవ్వాలి. మనం పురోగతి చెందుతుంటే, వాటంతట అవే సౌకర్యాలు కూడా వస్తాయి. 2047 నాటికి దేశ యువత మన త్యాగాల ప్రయోజనాలను పొందుతారు' అంటూ అధిక పనిగంటల ప్రాముఖ్యతను జిందాల్ వివరించారు.



# వన్‌ప్లస్, రెడ్‌మీ స్మార్ట్‌టివిల విక్రయాలు బంద్!

**ముంబై, అక్టోబరు 28:** చైనీస్ స్మార్ట్‌ఫోన్ తయారీ సంస్థలు వన్ ప్లస్, రెడ్‌మీలు భారత్‌లో తమ స్మార్ట్‌టివిల ఉత్పత్తి, అమ్మకాలను నిలిపివేయనున్నట్లు ఒక నివేదిక పేర్కొంది. దీనికి గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియలేదు. అయితే కంపెనీల అధికారులు ఈ విషయంపై ఇంకా ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు. పరిశ్రమ వర్గాలు పేర్కొన్న దాని ప్రకారం, ఇండియాలో స్మార్ట్ టెలివిజన్ విభాగంలో ఈరెండు కంపెనీలు కూడా మంచి మార్కెట్‌ను కలిగి ఉన్నాయి. అయి నా కూడా తమ ఉత్పత్తి, అమ్మకాలను నిలిపివేయాడానికి నిర్ణయించుకున్నాయని తెలిపాయి. మొదటగా భారత్‌లో స్మార్ట్ ఫోన్ విభాగంలో అడుగుపెట్టిన వన్‌ప్లస్, రెడ్‌మీ కంపెనీలు స్మార్ట్‌టివి విభాగంలోకూడా బాగారాణిస్తున్నాయి. 2022లో కౌంటర్ పాయింట్ రీసెర్చ్ అధ్యయనం ప్రకారం, వన్‌ప్లస్ గత సంవత్సరం వేగంగా అభివృద్ధి చెందుతున్న స్మార్ట్‌టివి బ్రాండ్‌లలో ఒకటి. మరోవైపు షావోమీ కూడా 2022లో దేశంలో స్మార్ట్‌టివిల మార్కెట్లో మెరుగైన స్థానంలో ఉంది. ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్, డిస్నీ ప్లస్‌హాట్‌స్టార్ వంటి స్ట్రీమింగ్ సేవలకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో స్మార్ట్ టివిలకు కూడా ఎక్కువగా గిరాకీ ఉంది. ఈ సమయంలో రెండు కంపెనీలు కూడా భారత్‌నుంచి నిష్క్రమించడం అతి పెద్ద విషయం. స్మార్ట్‌టివిల విభాగంలో భారత్ నుంచి వైదొలగినప్పటికీ స్మార్ట్‌ఫోన్ల విభాగంలో మాత్రం ఉత్పత్తి, అమ్మకాలను కొనసాగించనున్నాయని నివేదిక పేర్కొంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.